ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక



ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

గురువారం 6 మార్చి 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 328 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## నిరుద్యోగ యువతకు లక్ష వరకు ఖాళీలు!



# ఎస్సీ వర్గీకరణ.. బీసీ రిజర్వేషన్ల పెంపు!

**నేడు క్యాబినెట్ భేటీలో చర్చ**
**అసెంబ్లీలో బిల్లులు.. ఢిల్లీకి అఖిలపక్షం**
**42 శాతం కోటా కోసం**
**రాజ్యాంగ సవరణ అవకాశాలపై చర్చ**
**రేషన్‌కార్డులు, ఫ్యూచర్ సిటీ అథారిటీ,**
**అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలపై కూడా..**
**కొత్త మద్యం బ్రాండ్ల ధరల పెంపుపైనా!**
**యాదగిరిగుట్టకు ప్రత్యేక పాలక మండలి**
**ఏర్పాటు అంశంపైనా నిర్ణయం**



**హైదరాబాద్, మార్చి 5 (అక్షరం న్యూస్):**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్లపై గురువారం మధ్యాహ్నం సచివాలయంలో జరగనున్న క్యాబినెట్ సమావేశంలో చర్చించనున్నారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలు, విద్య, ఉద్యోగాల్లో 42% రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో ఇందుకు సంబంధించిన రెండు బిల్లులను అసెంబ్లీలో ప్రవేశపెట్టి చట్టంగా చేయాలని భావిస్తోంది. అదే విధంగా ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ఈ రెండు అంశాలపైనా చర్చించి, వాటిని ఆమోదించనున్నారు. అదే విధంగా బీసీ రిజర్వేషన్ల అమలు కోసం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లడం, 42% రిజర్వేషన్ అమలు అంశాన్ని రాజ్యాంగంలోని షెడ్యూల్ 9లో చేర్చేందుకు ఉన్న అవకాశాలు, కేంద్రంతో చర్చలు మొదలైన వాటిని క్యాబినెట్ భేటీలో చర్చకు తీసుకోనున్నట్లు తెలిసింది. వీటితో పాటు కొత్త రేషన్‌కార్డులు, హెచ్ఎండీఏ తరహాలో ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటు, భూభారతి విధివిధానాలు, అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నిర్వహణ తదితర అంశాలపైనా చర్చించనున్నారు. రాష్ట్రంలో కొత్త మద్యం బ్రాండ్ల విక్రయానికి ప్రభుత్వం అనుమతినిచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో దేశీ, విదేశీ కంపెనీల నుంచి వచ్చే కొత్త బ్రాండ్లు, ఇప్పటికే ఉన్న బ్రాండ్ల ధరల పెంపు అంశంపైనా క్యాబినెట్‌లో చర్చించే అవకాశాలున్నట్లు సమాచారం.

## సీఎం రేవంత్‌తో చర్చకు సై..
# మల్లన్న ఛాలెంజ్



**హైదరాబాద్, మార్చి 5 (అక్షరం న్యూస్):**
పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారంటూ తీన్మార్ మల్లన్నను కాంగ్రెస్ సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. దీనిపై మల్లన్న ఈరోజు (బుధవారం) మీడియాతో మాట్లాడుతూ... తనను కాంగ్రెస్ నుంచి సస్పెండ్ చేయించి రేవంత్ రెడ్డి చాలా పెద్ద పొరపాటు చేశారని అన్నారు. బీసీలకు రాజ్యాధికారం ఎందుకు రాదో.. చూస్తామన్నారు. "నన్ను సస్పెండ్ చేస్తే.. బీసీ ఉద్యమం ఆగిపోతుందన్న భ్రమలోంచి రేవంత్ బయటకు రావాలి. నాలాంటి వాళ్ళు పక్కన ఉండొద్దని సీఎం రేవంత్ రెడ్డి కోరుకుంటున్నారు. ఈడబ్ల్యూఎస్ కోటాకు ఇబ్బంది ఉండకూడదన్న ఉద్దేశంతోనే కుల గణనను తప్పుగా చూపారు. 90 ఏళ్ళ తర్వాత కుల గణన చేస్తే.. చపట్లు కొట్టేటోడు కూడా లేడు. కుల గణనపై సీఎం రేవంత్ రెడ్డితో చర్చకు రెడీ. పీసీసీ అధ్యక్షుడిపై ఒత్తిడి చేసి రేవంత్ రెడ్డికి నన్ను సస్పెండ్ చేయించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తానన్న రాహుల్ గాంధీ హామీతోనే కాంగ్రెస్‌లో చేరాను. తన పక్కన వారు బానిస మాదిరి బతకాలని రేవంత్ కోరుకుంటారు. రేవంత్ చేసిన కులగణన చిత్తు కాగితంతో సమానం. సొంత మంత్రులకే ముఖ్యమంత్రి పేరు గుర్తుకు రావటం లేదు" ఘాటుగా వ్యాఖ్యలు చేశారు.

**బీసీలను తొక్కి పెట్టారు..**
2011లో రాహుల్ గాంధీ చేసిన పనినే తాను చేసినట్లు తెలిపారు. మన్మోహన్ తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌ను రాహుల్ గాంధీ చించలేదా?.. కోమటిరెడ్డి బ్రదర్స్‌కు ఒక న్యాయం.. మల్లన్నకు ఒక న్యాయమా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం అగ్రవర్ణాలకు మాత్రమే అని వెల్లడించారు. ముఖ్యమంత్రి, మంత్రులు.. కులగణనలో నిర్లక్ష్యంగా పాల్గొన్నారని తెలిపారు. అగ్రవర్ణాలను ఎక్కువ చూపి.. బీసీలను తొక్కి పెట్టారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి.. పదే పదే తప్పులు మాట్లాడుతూ దొరికిపోతున్నారని అన్నారు.

**నన్ను గెలిపించారా..**
ప్లాన్ ప్రకారం కాంగ్రెస్‌ను ఖతం చేసే పనిలో సీఎం రేవంత్ ఉన్నారంటూ సంచలన కామెంట్స్ చేశారు. సీఎం రేవంత్ .. ప్రధాని మోదీ ఒకరికి ఒకరు సహకరించుకుంటున్నారన్నారు. మల్కాజిగిరి, చేవెళ్ళ,

# పట్టభద్రుల్లోనూ కమలం జోరు..

## బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి విజయం

### కాంగ్రెస్ కు తప్పని ఓటమి
### రెండో ప్రాధాన్యత ఓట్లతో ఫలితం



**కరీంనగర్, మార్చి 5 (అక్షరం న్యూస్):**
పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో సైతం కమలం జోరు కొనసాగింది. ఎంతో ఉత్కంఠ రేపిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో బీజేపీ అభ్యర్థి అంజి రెడ్డి విజయం సాధించారు. చివరి వరకు పోరాడిన కాంగ్రెస్ పార్టీకి నిరాశ తప్పలేదు. మొదటి ప్రాధాన్యత ఓట్ల లో ఎవరు కోటా ఓటు కు చేరకపోవడంతో రెండవ ప్రాధాన్యత ఓట్లు ఫలితాన్ని తేల్చాయి.
53 మంది ఎలిమినేషన్ తర్వాత కూడా ఫలితం తేలకపోవడంతో మొదటమూడవ స్థానంలో నిలిచిన ప్రసన్న హరికృష్ణ కు సంబంధించిన రెండో ప్రాధాన్యత ఓట్లతో ఫలితం వచ్చింది.
పట్టబద్రులు 2,52,007 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా, 27,671 ఓట్లు చెల్లకుండా పోయాయి. 2,24,336 ఓట్లు చెల్లడంతో అధికారులు 1,12,169 ఓట్లను కోటాగా ప్రకటించారు. మొదటి ప్రాధాన్యత ఓట్ల తో పాటు 53 మంది ఎలిమినేషన్ అనంతరం బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి 78,635 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి 73,644,

# రిజిస్ట్రేషన్ల ఆదాయంలో భారీ లోటు!

**గత ఏడాది ఫిబ్రవరితో పోలిస్తే 3.04% తక్కువ**
**ఏకంగా 5.98 శాతం మేర తగ్గిన రిజిస్ట్రేషన్లు**
**2023-24 నాటి ఆదాయాన్ని చేరుకోవాలన్నా**
**నెలాఖరులోగా 1,720 కోట్లు సమకూరాలి**
**గత ఏడాది వచ్చిన రాబడి రూ.14,588 కోట్లు**
**ఈ ఏడాది ఫిబ్రవరి దాకా వచ్చింది 12,867 కోట్లే**
**ఎల్ఆర్ఎస'పైనే అధికారుల ఆశలు**

**హైదరాబాద్, మార్చి 5 (అక్షరం న్యూస్):**
రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం తగ్గడం రిజిస్ట్రేషన్ల శాఖపై తీవ్ర ప్రభావం చూపిందా? గత ఏడాది వచ్చిన ఆదాయమూ ఈ ఏడాది వచ్చే పరిస్థితీ కనిపించడం లేదా? అంటే అవుననే చెబుతున్నాయి గణాంకాలు. ఆదాయ లక్ష్యం సంగతి పక్కన పెడితే.. గత ఏడాది వచ్చినంత ఆదాయమూ ఈసారి వచ్చే పరిస్థితి లేకపోవడంపై స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు. ప్రభుత్వం ప్రకటించిన ఎల్ఆర్ఎస్ ద్వారా కొంత ఆదాయాన్ని రాబట్టుకోవడం ద్వారా గత ఏడాది నమోదైన ఆదాయాన్నైనా చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రిజిస్ట్రేషన్ల శాఖకు రూ.14,588.06 కోట్ల ఆదాయం వచ్చింది. ఆ ఏడాది ఫిబ్రవరి



# ఏకంగా ఎమ్మెల్యేకే న్యూడ్ కాల్..
## బరితెగించిన సైబర్ నేరగాళ్లు



## ఉమెన్స్ డే వేడుకల ఏర్పాట్లపై
# సీఎస్ సమీక్ష !



# జూలై 3 నుంచి అమర్నాథ్ యాత్ర !



# ఏకంగా ఎమ్మెల్యేకే న్యూడ్ కాల్..

**నల్గొండ, మార్చి 5(అక్షరం న్యూస్):**
సైబర్ నేరాగాళ్ల ఆగడాలకు అంతేలేకుండా పోతోంది. సామాన్య ప్రజలను టార్గెట్ చేస్తూ వారిని మోసం చేస్తూ డబ్బులు వసూళ్లకు పాల్పడుతున్నారు. లేకపోతే వారిని బెదిరిస్తూ అందిన కాడికి సొమ్మును మూటగట్టుకుంటున్నారు. అయితే ఇప్పుడు ఆ కేటుగాళ్ల కన్ను ప్రజాప్రతినిధులపైన పడింది. ఏకంగా ఒక ఎమ్మెల్యేనే బెదిరించారంటే వారు ఎంతకు బరితెగించారో అర్థం చేసుకోవచ్చు. కానీ సైబర్ నేరగాళ్ల బెదిరింపులకు బెదరలేదు ఆ ఎమ్మెల్యే. దీంతో ఆ సైబర్ కేటుగాళ్లు చేసిన పని ఇప్పుడు వైరల్‌గా మారింది. ఇంతకీ సైబర్ నేరగాళ్లు బెదిరించిన ఎమ్మెల్యే ఎవరు.. ఏమని బెదిరింపులకు పాల్పడ్డారో ఇప్పుడు తెలుసుకుందాం.

తెలంగాణలో సైబర్ నేరగాళ్లు బరితెగింపులకు పాల్పడ్డారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశాన్ని బెదిరించారు సైబర్ నేరగాళ్లు. ఆయనకు న్యూడ్ కాల్స్ చేసిన సైబర్ నేరగాళ్లు.. డబ్బులు పంపాలంటూ డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే వేముల వీరేశం సోషల్ మీడియా అకౌంట్లో నుంచి ఫోటోలను సేకరించి, స్క్రీన్ రికార్డును పర్సనల్ నెంబర్ వాట్సాప్‌కు పంపించి బెదిరింపులకు పాల్పడ్డారు. కాగా.. అనుచరులతో మాట్లాడుతున్న సమయంలో ఎమ్మెల్యేలకు ఓ ఫోన్ కాల్ రాగా.. దాన్ని లిఫ్ట్ చేశారు. అది న్యూడ్ కాల్ కావడంతో వెంటనే కట్ చేశారు. అయితే అప్పటికే స్క్రీన్‌ను రికార్డు చేసిన ఆ కేటుగాళ్లు... ఆ వీడియోను ఎమ్మెల్యేకు పంపి బెదిరింపులకు దిగారు. వాట్సప్ చాటింగ్ ద్వారా ఎమ్మెల్యేకు బెదిరింపు మెసేజ్ పంపారు. డబ్బుల కోసం బ్లాక్ మెయిలింగ్ చేశారు. ఆ కేటుగాళ్ల బెదిరింపులకు లొంగలేదు ఎమ్మెల్యే.

దీంతో మరింత రెచ్చిపోయిన సైబర్ నేరగాళ్లు.. వీడియో బయటపెడతామని, కాంగ్రెస్ లీడర్లందరికీ పంపుతామని హెచ్చరించారు. వారి బెదిరింపులకు ఏ మాత్రం లొంగలేదు ఎమ్మెల్యే. ఎంత సేపటికీ ఎమ్మెల్యే నుంచి సమాధానం రాకపోవడంతో వాళ్లు అనుకన్నంత పని చేశారు. రికార్డు చేసిన వీడియోను అభిమానులు, అనుచరులకు పంపించారు సైబర్ నేరాగాళ్లు. తమకు వచ్చిన వీడియోను చూసి ఆశ్చర్యపోయిన అనుచరులు.. ఈ విషయాన్ని వెంటనే ఎమ్మెల్యేకు తెలియజేశారు. దాంతో ఖంగుతున్న ఎమ్మెల్యే వెంటనే సైబర్ క్రైం పోలీసులను ఆశ్రయించారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే అయినే తనకే ఇలాంటి పరిస్థితి ఎదురైతే.. ఇక సామాన్యుల పరిస్థితి ఏంటి అని ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. ఎమ్మెల్యే ఫిర్యాదుపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# పట్టభద్రుల్లోనూ కమలం జోరు..

బిఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ 63,404 ఓట్లు సాధించారు.


56 మంది పోటీలో ఉండగా 53 మందికి కలిపి కేవలం 17,244 ఓట్లు మాత్రమే రావడం గమనార్హం. 53 మంది ఎలిమినేషన్ అనంతరం ప్రసన్న హరికృష్ణకు సంబంధించిన రెండో ప్రాధాన్యత ఓట్లు లెక్కించే సమయంలో బిజెపి, కాంగ్రెస్ అభ్యర్థులు తీవ్ర ఉత్కంఠకు గురయ్యారు. చివరకు ప్రసన్న హరికృష్ణకు సంబంధించిన రెండో ప్రాధాన్యత ఓట్లలో సైతం బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి 500 ఓట్లకు పైగా మెజార్టీ సాధించారు. దీంతో ఎన్నికల అధికారి కాసేపట్లో అధికారికంగా అంజిరెడ్డి గెలుపొందారని ప్రకటించనున్నారు.

కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై ఎట్టకేలకు ఉత్కంఠ వీడింది. బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించారు. రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపుతో అంజిరెడ్డి విజయం ఖరారైంది. అంజిరెడ్డికి 78,635 ఓట్లు రాగా.. కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డికి 73,644 ఓట్లు వచ్చాయి. బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు 63,404 ఓట్లు పడ్డాయి. అంజిరెడ్డి విజయం ఖరారు కావడంతో కౌంటింగ్ హాలు నుంచి నరేందర్ రెడ్డి వెళ్లిపోయారు. కాగా, కరీంనగర్ టీచర్స్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలు బీజేపీ వశం అయ్యాయి. మరోవైపు అంజిరెడ్డి విజయంపై ఎన్నికల అధికారులు మరికాసేపట్లో ప్రకటన చేయనున్నారు.

కాగా, కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థుల మధ్య పోరు నువ్వా, నేనా? అన్నట్లు సాగింది. రెండ్రోజులుగా సాగుతున్న కౌంటింగ్‌తో నేడు విజేత ఎవరనేది తేలిపోయింది. కరీంనగర్–మెదక్–నిజామాబాద్–ఆదిలాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాన్ని కైవసం చేసుకున్న బీజేపీ.. ఇదే జిల్లాలకు చెందిన పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాన్నీ సొంతం చేసుకుంది. అయితే ఓట్ల లెక్కింపు రెండ్రోజులుగా ఎంతో ఉత్కంఠను రేకెత్తించింది. మ్నొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపుతో ఫలితం తేలకపోవడంతో రెండో రౌండ్ ప్రాధాన్యత ఓట్లు లెక్కించారు. నిన్న(మంగళవారం) రాత్రి 12 గంటల వరకూ ఆరు రౌండ్లు లెక్కించగా.. బీజేపీ అభ్యర్థి సి.అంజిరెడ్డి ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి వి.నరేందర్‌రెడ్డి కన్నా 6,931 ఓట్ల ఆధిక్యంలో ఉన్నారు. వరసగా ఐదు రౌండ్లు ఆధిక్యం కనబరిచిన బీజేపీ.. 6, 7వ రౌండ్లలో మాత్రం వెనకబడింది. ఆరో రౌండ్‌లో నరేందర్‌రెడ్డి 211 ఓట్ల స్వల్ప ఆధిక్యం సాధించారు. ఏడో రౌండ్‌లో నరేందర్‌రెడ్డికి 600 పైచిలుకు ఓట్ల ఆధిక్యం లభించింది.

అయితే నేడు సాగిన ఓట్ల లెక్కింపులో అదృష్టం బీజేపీ అభ్యర్థిని వరించింది. దీంతో మ్నొదట్నుంచీ గెలుపుపై ధీమాగా ఉన్న కాంగ్రెస్ నేతలపై ఒక్కసారిగా పిడుగుపడినట్లు అయ్యింది. కాగా, కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియం వద్ద బీజేపీ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నారు.

# 5 వేల కోట్ల పెట్టుబడులు 3 లక్షల ఉద్యోగాలు



**రాష్ట్ర నూతన పర్యాటకవిధానం 2025–30 సిద్ధం**
**ఆధ్యాత్మికం, ప్రకృతి, ఆరోగ్య పర్యాటకానికి ప్రాధాన్యం**
**ప్రత్యేకంగా బుద్ధిస్టు సర్క్యూట్**
**'ప్రభుత్వ– ప్రైవేటు'లో ప్రాజెక్టులు**
**ఇన్వెస్టర్లకు 10–25న రాయితీ**
**ముఖ్యమంత్రి నేతృత్వంలో ప్రోత్సాహక మండలి!**

హైదరాబాద్, మార్చి 5: తెలంగాణ పర్యాటక విధానం సిద్ధమైంది. దేశంలోనే టూరిజానికి రాష్ట్రాన్ని గమ్యస్థానంగా మార్చే లక్ష్యంతో పర్యాటక శాఖ ఈ విధానాన్ని రూపొందించింది. దీంట్లో భాగంగా ప్రకృతి, అధ్యాత్మికం, వైద్య పర్యాటకానికి పెద్ద పీట వేయనున్నారు. ప్రత్యేకంగా ఒక బుద్ధిస్ట్ సర్క్యూట్‌ను ఏర్పాటు చేయనున్నారు. నూతన పర్యాటక విధానంతో రాబోయే ఐదేళ్లలో రూ.15 వేల కోట్ల పెట్టుబడులను రాబట్టాలని, 3 లక్షల అదనపు ఉద్యోగాలను కల్పించాలనే లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్దేశించుకుంది. ఈ మేరకు 'రాష్ట్ర టూరిజం పాలసీ 2025 –2030'పై గురువారం క్యాబినెట్‌లో చర్చించి ఆమోదించనున్నట్టు అత్యంత విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది.

ఇప్పటి వరకూ పర్యాటక విధానమే లేదు
రాష్ట్రం ఏర్పాటైన తర్వాత పర్యాటకానికి సంబం?ధించి ప్రత్యేకంగా ఒక పాలసీ లేదు. ఈ నేపథ్యంలోనే, ప్రత్యేక విధానం తీసుకురావాలని ప్రభుత్వం సంకల్పించింది. నూతన పర్యాటక విధానంలో భాగంగా, ఆయా ప్రాంతాలకు అనుగుణంగా టూరిజంను అభివృద్ధి చేయనున్నారు. ప్రధానంగా ఔటర్ రింగు రోడ్డు (ఓఆర్ఆర్)– రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) మధ్య ప్రాంతాలను ఎంచుకోనున్నట్లు సమాచారం. పర్యాటక పాలసీ అమలు, అంతర్గత సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర పర్యాటక ప్రోత్సాహక మండలిని ఏర్పాటుచేస్తారు. దీనికి సీఎం అధ్యక్షులుగా, మంత్రులు సభ్యులుగా, టూరిజం శాఖ ముఖ్య కార్యదర్శి కన్వీనరుగా ఉంటారు. చట్టపరమైన సమస్యలు తలెత్తితే పరిష్కరించడం కోసం లీగల్ సెల్‌ను ఏర్పాటుచేస్తారు. ప్రధానమైన పర్యాటక ప్రాంతాల్లో ప్రత్యేక టూరిస్టు పోలీస్ యూనిట్లను ఏర్పాటు చేయనున్నారు.

ప్రత్యేక టూరిజం ప్రాంతాల అభివృద్ధి

పాలసీ కింద రాష్ట్ర వ్యాప్తంగా పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేస్తారు. ఇప్పటికే 27 స్పెషల్ టూరిజం ఏరియాలను గుర్తించారు. వీటిలో తొలుత కొన్ని రంగాలపై దృష్టిపెట్టి వాటిని అభివృద్ధి చేస్తారు.
ప్రకృతి, ఆరోగ్యం (ఎకో, వెల్‌నెస్): వికారాబాద్‌లోని అనంతగిరి, కోట్‌పల్లి, పరిగి, దామగూడెం ప్రాంతాలను ప్రకృతి సందర్శన, సాహస క్రీడలు, ఆరోగ్యం పర్యాటక స్థలాలుగా అభివృద్ధి చేస్తారు.

అభయారణ్యాలు, జలపాతాలు: నల్లమల దగ్గర్లో కృష్టానది బ్యాక్ వాటర్ ఉన్న ప్రాంతం, అలంపూర్ శక్తిపీఠం, సోమశిల, కొల్లాపూర్, బీచుపల్లితో పాటు దేవాలయాలు, అమ్రాబాద్ టైగర్ రిజర్వ్, జలపాతాలను టూరిజం కేంద్రాలుగా అభివృద్ధి చేస్తారు.

రామప్ప: యునెస్కో గుర్తించిన ప్రఖ్యాత రామప్ప ఆలయంతోపాటు లక్నవరం, మేడారం, బొగత జలపాతం ప్రాంతాల అభివృద్ధి.

కాళేశ్వరం: ప్రకృతి, వారాంతపు పర్యాటక స్థలంగా అభివృద్ధి.

నాగార్జున సాగర్: బౌద్ధ వారసత్వం, ప్రకృతి, సాహస క్రీడల టూరిజంగా అభివృద్ధి.
భద్రాచలం: భద్రాచలం, పర్ణశాల, కిన్నెరసాని వన్యప్రాణుల అభయారణ్యం, కిన్నెరసాని రిజర్వాయర్‌లను ఆధ్యాత్మిక, ఎకో, ట్రైబల్ టూరిజంగా అభివృద్ధి చేస్తారు.

ట్రైబల్ టూరిజం: జోడేఘాట్, ఉట్నూర్, ఉషేగావ్, కేస్లాగూడ, వన్యప్రాణుల అభయారణ్యం, జలపాతాలను గిరిజన పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేస్తారు.

చార్మినార్: లాడ్‌బజార్, చార్మినార్, మక్కా మసీద్, చౌమహల్లా ప్యాలెస్, సాలార్‌జంగ్ మ్యూజియం, నిజాం మ్యూజియంల అభివృద్ధి.

కంపెనీలకు 10–25% వరకూ రాయితీలు

పర్యాటక ప్రాజెక్టుల అభివృద్ధికి పబ్లిక్ ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ) విధానాన్ని అవలంబించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. టూరిజం ప్రాజెక్టులతో ముందుకు వచ్చే కంపెనీలకు పన్నులు, తక్కువ రేట్లకు భూములు తదితర రూపాల్లో 10 నుంచి 25న వరకు రాయితీ ఇవ్వనున్నారు. రూ.500 కోట్లకు మించిన పెట్టుబడి లేదా 2000మందికి ఉపాధి కల్పించే ప్రాజెక్టును ఐకానిక్ ప్రాజెక్టుగా, రూ.100 కోట్లకు మించి పెట్టుబడి, లేదా 500 మందికి ఉపాధి కల్పించే దానిని మెగా ప్రాజెక్టుగా పేర్కొంటూ వర్గీకరణ చేపట్టనున్నారు. పర్యాటకానికి సంబంధించి దేశంలోని టాప్–5 రాష్ట్రాల్లో ఒకటిగా తెలంగాణను తీసుకెళ్లాలని, రాష్ట్ర జీడీపీలో 10న కంటే ఎక్కువగా ఆదాయం వచ్చేలా టూరిజంను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు.

## నిరుద్యోగ యువతకు లక్ష వరకు ఖాళీలు!

**హైదరాబాద్, మార్చి 5 (అక్షరం న్యూస్):**

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ పథకం (%ూవీ×ూ%) 2025 ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయి. ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా తీసుకొచ్చిన ఈ ఇంటర్న్‌షిప్ కింద ఐదేళ్లలో 10 లక్షల మంది యువతకు ఇంటర్న్‌షిప్‌లను అందించనుంది. ఈ ఏడాదికి పీఎం ఇంటర్న్‌షిప్ స్కీమ్ 2025 నోటిఫికేషన్ ఇప్పటికే విడుదలవగా.. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు తాజాగా ప్రారంభమయ్యాయి. ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువత అధికారిక వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. దాదాపు 300కు పైగా కంపెనీల్లో లక్షకు పైగా ఇంటర్న్‌షిప్‌లను అందిస్తుంది. మార్చి 12, 2025వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంటుందని కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ తెలిపింది. ఈ ఇంటర్న్‌షిప్‌కు ఎంపికైన అభ్యర్థులకు ఏడాదిపాటు శిక్షణ ఇస్తారు. శిక్షణ కాలంలో ప్రతి నెలా రూ.5 వేల చొప్పున స్టైఫండ్ ఇస్తారు. దీనితోపాటు కంపెనీలో చేరే ముందు రూ.6,000 (వన్‌టైం గ్రాంట్) కూడా చెల్లిస్తారు. ఏడాదిలో ఆరు నెలలు క్లాస్ రూంలో.. మిగిలిన 6 నెలలు ఫీల్డ్‌లో శిక్షణ ఉంటుంది.

దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు తొలుత తమ పేర్లను వెబ్‌సైట్‌లో నమోదు చేసుకొని, ఆ తర్వాత దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. రిజిస్ట్రేషన్‌కు ఎలాంటి రుసుము చెల్లించనవసరం లేదు. 21 నుంచి 24 ఏళ్ల మధ్య వయసు ఉన్న యువతీ యువకులు ఈ ఇంటర్న్‌షిప్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆన్‌లైన్ దూరవిద్యతో పాటు పదో తరగతి పాసైన అభ్యర్థులు కూడా అర్హులే. టెన్త్‌తోపాటు ఐటీఐ, పాలిటెక్నిక్, బీఏ, బీఎస్సీ, బీసీఏ, బీబీఏ, బీఫార్మసీ వంటి డిగ్రీలు కలిగివారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే ప్రభుత్వ ఉద్యోగాలు చేసే కుటుంబాలకు చెందినవారు, ఏడాదికి రూ. 8 లక్షల ఆదాయం కలిగిన కుటుంబాలకు చెందినవారు ఈ ఇంటర్న్‌షిప్‌కు అనర్హులు. అలాగే ఐఐటీ, ఐఐఎం వంటి ఉన్నత విద్యాసంస్థల్లో చదివిన వారు కూడా అనర్హులే.

## ఎస్సీ వర్గీకరణ.. బీసీ రిజర్వేషన్ల పెంపు!

ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి ప్రధానమంత్రి మోదీతోపాటు పలువురు కేంద్ర మంత్రులతో వరుసగా భేటీ అయ్యారు. ఆ విషయాలను కూడా మంత్రివర్గ సమావేశంలో మంత్రులతో సీఎం మాట్లాడే అవకాశం ఉంది. ఇసుక సరఫరాకు సంబంధించి ఇప్పటికే సీఎం రేవంత్.. అ?ధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఇసుక సరఫరా, ఇసుక ధరలపై ఒక నిర్ణయం తీసుకోనున్నట్టు సమాచారం. కృష్ణా, గోదావరి జలాల పంపిణీ, ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం తదితర 35 అంశాలపై క్యాబినెట్ చర్చించనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.

యాదగిరిగుట్టకు పాలక మండలి

యాదగిరిగుట్ట లక్ష్మీనర్సింహస్వామి ఆలయానికి.. తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు తరహాలో ప్రత్యేక పాలక మండలి ఏర్పాటు కానున్నట్లు సమాచారం. బోర్డులో చైర్మన్, 13 మంది సభ్యులు ఉండనున్నట్లు తెలుస్తోంది. ఈ అంశంపై క్యాబినెట్‌లో చర్చించి, ఆమోదించనున్నట్టు తెలిసింది.

## సీఎం రేవంత్‌తో చర్చకు సై..
# మల్లన్న ఛాలెంజ్

మహబూబ్‌నగర్ ఎంపీలను బీజేపీ గెలవటానికి రేవంత్ సహకరించారని ఆరోపించారు. బలమైన కేసీఆర్‌తో తాను కొట్లాడినప్పుడు రేవంత్ ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. మహబూబ్‌నగర్ ఎంపీగా వంశీచంద్ రెడ్డిని.. రేవంత్ రెడ్డే ఓడించారన్నారు. మహబూబ్‌నగర్, మల్కాజిగిరి ఎంపీలను గెలిపించుకోలేని రేవంత్ .. తనను గెలిపించారా అంటూ మండిపడ్డారు. రేవంత్ కూర్చున్న సీఎం కుర్చీకి పునాది పడటానికి తాను కారణమని స్పష్టం చేశారు.

బీసీ ముఖ్యమంత్రి ఖాయం..

"నా రెక్కల కష్టంతోని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి రావటానికి నా పాత్ర కూడా ఉంది. కేసీఆర్ నియంత పాలనలో కాంగ్రెస్‌కు.. నా న్యూస్ ఆఫీస్ గాంధీ భవన్‌గా మారింది. నేను ప్రచారం చేసిన 45 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ 42 సీట్లు గెలిచింది. రేవంత్‌కు నచ్చకున్నా.. 2028లో బీసీ ముఖ్యమంత్రి ఖాయం. హనుమంతరావు, అంజన్ కుమార్ యాదవ్ లాంటి వాళ్ళకు కాంగ్రెస్‌లో స్వేచ్ఛ లేదు. అధికారంలోకి వచ్చి 15 నెలలు అయినా.. కాంగ్రెస్ కార్యకర్తలు సంతోషంగా లేరు. గౌడ్ కోటాలో జగ్గారెడ్డి సతీమణికి కార్పోరేషన్ పదవి వచ్చింది. రెడ్డిలు పప్పు, బెల్లం లెక్క కార్పొరేషన్ పదవులు పంచుకున్నారు" అంటూ తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలు చేశారు. అలాగే సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మల్లన్న ప్రెస్‌మీట్‌కు బీసీ జేఏసీ నేతలు మద్దతు తెలిపారు.

# రిజిస్ట్రేషన్ల ఆదాయంలో భారీ లోటు!

ఆఖరు నాటికి రూ.13,270.24 కోట్లు రాగా.. 2024–25లో ఇదే సమయానికి రూ.12867.13 కోట్ల ఆదాయమే వచ్చింది. అంటే.. ఆదాయంలో వ్యత్యాసం రూ.403.11 కోట్లుగా నమోదైంది. 2023–24 ఫిబ్రవరితో పోలిస్తే.. ఏడాది వచ్చిన ఆదాయం 3.04 శాతం తక్కువ కావడం గమనార్హం.

గత ఏడాది ఫిబ్రవరి వరకు 11 నెలల వ్యవధిలో 16.88 లక్షల దస్తావేజులు రిజిస్టర్ అయితే, ఈ ఏడాది ఫిబ్రవరి వరకు 15.87 లక్షల దస్తావేజులు మాత్రమే రిజిస్టర్ అయ్యాయి. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది 5.98 శాతం తక్కువ రిజిస్ట్రేషన్లు జరిగాయి. ఈ లెక్కన గత ఏడాది నమోదైన ఆదాయాన్ని చేరుకోవాలన్నా..ఈ ఒక్క నెల(మార్చి)లో 1720.93 కోట్ల ఆదాయం రాబట్టుకోవావాల్సి ఉంది. ఈ నెల ఆదాయాన్ని పెంచుకునేందుకు ఎల్ఆర్ఎస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని రిజిస్ట్రేషన్‌శాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. దీని ద్వారా రూ.500 కోట్ల ఆదాయాన్ని ఆర్జించాలన్న లక్ష్యంతో చర్యలు తీసుకుంటున్నారు. వాస్తవానికి ఈ ఏడాది బడ్జెట్ అంచనాల ప్రకారం రిజిస్ట్రేషన్ల శాఖ ఆదాయం 18,000 కోట్లపైనే రావాలి. క్షేత్రస్థాయిలో ఆ అంచనాల మేరకు ఆదాయం ఎప్పుడూ సమకూరదు. కానీ, గత ఐదేళ్లుగా ఏటా రిజిస్ట్రేషన్ల శాఖ ఆదాయం పెరుగుతూనే ఉంది. కానీ, ఈ ఏడాది అందుకు భిన్నమైన పరిస్థితులు ఉండడంతో అధికారులు తర్జనభర్జన పడుతున్నారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ జోరు తగ్గడమే రిజిస్ట్రేషన్ల శాఖ ఆదాయంపై తీవ్ర ప్రభావం చూపిందన్న చర్చ జరుగుతోంది.

## ఉమెన్స్ డే వేడుకల ఏర్పాట్లపై
# సీఎస్ సమీక్ష !

**హైదరాబాద్, మార్చి 5 (అక్షరం న్యూస్):**

మహిళా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమానికి పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సీఎస్ శాంతికుమారి అధికారులను ఆదేశించారు. మహిళలు భారీ సంఖ్యలో హాజరవుతున్నందున, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని కోరారు.

8న పరేడ్ గ్రౌండ్‌లో జరుగనున్న మహిళా సదస్సు ఏర్పాట్లపై బుధవారం సచివాలయంలో సీఎం సమీక్షించారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మహిళా శక్తి పాలసీని విడుదల చేస్తారని, మహిళా సమాఖ్యలకు అందజేయనున్న బస్సులను జెండా ఊపి ప్రారంభిస్తారని ఆమె తెలిపారు.

అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేసి ట్రాఫిక్‌కు అంతరాయం కల్గకుండా ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లాల నుంచి వచ్చే బస్సులకు బైసన్‌పోలో మైదానంలో పార్కింగ్ ఏర్పాటు చేయాలని, పార్కింగ్ ఏరియాల్లో లైటింగ్ ఏర్పాట్లు పక్కాగా ఉండాలని ఆదేశించారు.

సభకు హాజరయ్యేవారికి సరిపడా తాగునీరు, మజ్జిగ ఏర్పాటు చేయాలన్నారు. తగినన్ని మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని నిరంతరం పారిశుద్ధ్య ఏర్పట్లను పర్యవేక్షించాలని మున్సిపల్ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## జూలై 3 నుంచి అమర్నాథ్ యాత్ర !

అమర్‌నాథ్ పుణ్యక్షేత్ర బోర్డు.. అమర్నాథ్ యాత్ర తేదీలను ఖరారు చేసింది. జమ్మూ కాశ్మీర్‌లోని పవిత్ర అమర్‌నాథ్ గుహకు వార్షిక యాత్ర జూలై 3న ప్రారంభం కానుంది. 39 రోజుల పాటు కొనసాగునున్న ఈ యాత్ర ఆగస్టు 9న ముగుస్తుంది.
అమర్‌నాథ్ పుణ్యక్షేత్ర బోర్డు ఛైర్మన్ జమ్ముకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా అధ్యక్షత వహించిన పుణ్యక్షేత్ర బోర్డు సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. తేదీలు నిర్ణయించడంతో తీర్థయాత్రకు సజావుగా ఏర్పాట్లు జరిగేలా చూసుకోవడంపై అధికారులు దృష్టి సారించారు.

అమర్‌నాథ్యాత్రకు సంబంధించిన రిజిస్ట్రేషన్ ప్రక్రియ త్వరలోనే ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ రిజిస్ట్రేషన్ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి.

పవిత్ర మందిరం సందర్శనకు పెద్ద సంఖ్యలో భక్తులకు తరలి వస్తారు. వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రయాణం సులభంగా అయ్యేలా అధికారులు ఏర్పాట్లు చేస్తారు. అలాగే భక్తులకు భద్రత, వైద్య సదుపాయాలు కల్పిస్తారు.

# కలెక్టరేట్ లో ఉచిత మధ్యాహ్న భోజనాన్ని దివ్యాంగులు ఉపయోగించుకోవాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**కలెక్టరేట్ లో దివ్యాంగ అర్జీదారులకు ఉచిత మధ్యాహ్న భోజనం..**
**సమీకృత జిల్లా కలెక్టరేట్ లో దివ్యాంగ అర్జీదారులకు ఉచిత మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్**







ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 5 (అక్షరంన్యూస్)

కలెక్టరేట్ కు వివిధ పనుల నిమిత్తం వచ్చే దివ్యాంగులకు కల్పించిన ఉచిత మధ్యాహ్న భోజన సౌకర్యాన్ని ఉపయోగించు కోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి కలెక్టరేట్ లో దివ్యాంగ అర్జీదారులకు కోసం ఏర్పాటు చేసిన ఉచిత మధ్యాహ్న భోజనం కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి 40 రోజుల క్రితం ప్రజావాణి లో వచ్చిన అభ్యర్థన మేరకు జిల్లా అధికారులతో చర్చించి దివ్యాంగ అర్జీదారులకు ఉచిత మధ్యాహ్న భోజనం కల్పించాలని నిర్ణయానికి వచ్చామని అన్నారు. జిల్లా కలెక్టరేట్ కు వచ్చే దివ్యాంగులకు ఇది వారి కలెక్టరేట్ అనే భావన కల్పించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ప్రజలందరికి సేవ చేసేందుకే అధికారులు ఉన్నారని, ముఖ్యంగా సమాజంలో వెనుక బడిన వారికి, దివ్యాంగులకి, బలహీన వర్గాల వారికి సహాయం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజావాణి కార్యక్రమం, వివిధ పనులపై ఎప్పుడు కలెక్టరేట్ కు దివ్యాంగులు వచ్చిన క్యాంటీన్ లో ఏర్పాటు చేసిన ఉచిత మధ్యాహ్న భోజనాన్ని ఉపయోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు.రాబోయే 3 నెలల కాలంలో ప్రతి దివ్యాంగుడికి తప్పనిసరిగా యూ.డి.ఐ.డి. కార్డు అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లా కలెక్టరేట్ లోని క్యాంటీన్ లో సదరం సర్టిఫికెట్, యూ.డి.ఐ.డి. కార్డుతో టోకెన్ పొందిన వారికి ఉచితంగా మధ్యాహ్న భోజనం కల్పిస్తామని అన్నారు. జిల్లా కలెక్టరేట్ ఖమ్మం నగరానికి కొంత దూరంలో ఉన్న నేపథ్యంలో దివ్యాంగులకు ఇబ్బందులు కలగవద్దని ఈ ఏర్పాటు చేశామని, నాణ్యమైన భోజనాన్ని క్యాంటీన్ ద్వారా అందిస్తున్నామని, ఒక భోజనంపై 80 రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

దివ్యాంగులను అతిథులుగా భావించి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కలెక్టరేట్ కు వచ్చిన దివ్యాంగులందరికి ఉచిత భోజనం అందుతుందని, ఎవరిని తిరస్కరించడం ఉండదని అన్నారు.

ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు గౌరవప్రదమైన జీవితం గడిపేలా కృషి.




**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**దివ్యాంగులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలి..**
**ప్రతి మండల కార్యాలయంలో దివ్యాంగులకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు..**
**దివ్యాంగులకు ప్రభుత్వ పథకాల నుంచి సంపూర్ణ లబ్ధి చేకూర్చాలి..**
**యు.డి.ఐ.డి. పొందే విధానంపై దివ్యాంగులకు నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మార్చి 5 (అక్షరంన్యూస్)

జిల్లాలో దివ్యాంగులు గౌరవప్రదమైన జీవనం గడిపేలా కృషి చేస్తున్నామని, వారికి ప్రభుత్వం తరపు నుంచి పూర్తి స్థాయిలో సహాయ, సహకారాలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో యూనిక్ డిజెబిలిటీ ఐడెంటిటీ కార్డు (%ఖణ×ణ%) పొందే విధానంపై దివ్యాంగులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి దివ్యాంగులందరికి హక్కులు కల్పించే చట్టాలపై అవగాహన కల్పించాలని అన్నారు. దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ను పూర్తి స్థాయిలో తెలుసుకొని చర్చ పెట్టుకోవాలని అన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో దివ్యాంగుల కోసం ర్యాంప్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

ప్రభుత్వం అమలు చేసే ప్రతి సంక్షేమ కార్యక్రమంలో దివ్యాంగులకు రిజర్వేషన్ లబ్ది చేకూర్చడం జరుగుతుందని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఉపాధి శాఖ సమన్వయంతో దివ్యాంగుల కోసం ప్రత్యేక ఎంప్లాయి మెంట్ ఎక్స్ చెంజ్ ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎంప్లాయిమెంట్ ఎక్స్ చెంజ్ ద్వారా ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉన్న వివిధ ఉపాధి అవకాశాలలో దివ్యాంగులకు అనువైన ఉపాధి లభించే విధంగా చర్యలు చేపడతామని అన్నారు. జిల్లాలో కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ ప్రాతిపదికన నూతనంగా నియమించబడే డేటాఎంట్రీ ఆపరేటర్ లలో దివ్యాంగులకు అవకాశం కల్పిస్తున్నామని అన్నారు.

దివ్యాంగులు సమాజంలో గౌరవ ప్రదమైన జీవనం గడిపే విధంగా చర్యలు తీసుకుంటు న్నామని అన్నారు. దివ్యాంగులను ఎగతాళి చేసిన, చిన్న చూపు చూసిన, దాడులు చేసినా చట్ట ప్రకారం శిక్షకు అర్హులు అవుతారని, వెంటనే సంబంధిత మండల తహసిల్దార్ కు ఫిర్యాదు చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లాలోని ప్రతి మండల తహసిల్దార్ కార్యాలయంలో దివ్యాంగుల కోసం ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.

దివ్యాంగుల ఫిర్యాదుల పరిష్కారం కోసం జిల్లా స్థాయిలో దివ్యాంగుల సమన్వయ కమిటీని పునరుద్ధరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మండలాల వారీగా దివ్యాంగులకు ఉన్న వాట్సాప్ గ్రూపు లలో ప్రభుత్వ పథకాల సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించాలని అన్నారు.

ప్రతి నెలా దివ్యాంగులతో సమావేశాలు నిర్వహించి ఫిర్యాదుల పరిష్కార పురోగతి, సంక్షేమ పథకాల అమలు తీరును సమీక్షించుకోవాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఏర్పాటు చేసే స్త్రీ టీ షాపు లలో దివ్యాంగ మహిళలకు 50 శాతం కేటాయించాలని నిర్ణయించామని అన్నారు.

అక్టోబర్ 31, 2023 వరకు జారీ చేసిన సదరం సర్టిఫికెట్ల వివరాలను కేంద్ర ప్రభుత్వానికి పంపి యూ.డి.ఐ.డి కార్డులను సిద్దం చేశామని, వీటిని త్వరలోనే లబ్ధిదారులకు పంపిణీ చేస్తామని అన్నారు.

1 నవంబర్, 2023 నుంచి ఫిబ్రవరి 28, 2025 వరకు నూతనంగా జారీ చేసిన సదరం సర్టిఫికెట్ల వివరాలను పంపి వారికి కూడా యూ.డి.ఐ.డీ కార్డులు అందేలా చర్యలు చేపట్టామని అన్నారు.

నూతనంగా యూ.డి.ఐ.డి. కార్డుల కోసం ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. దరఖాస్తు చేసుకునే సమయంలో ఫోన్ నెంబర్, అడ్రస్ సరిగా నమోదు చేయాలని, యూ.డి.ఐ.డి. కార్డులు నేరుగా స్పీడ్ పోస్ట్ ద్వారా ఇంటికి చేరుతాయని అన్నారు. నూతనంగా యూ.డి.ఐ.డి. కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఆసుపత్రి లో స్లాట్ బుకింగ్ చేసి సమాచారం అందించాలని, నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన తర్వాత యూ.డి.ఐ.డి. కార్డు జనరెట్ చేస్తామని అన్నారు.

యూ.డి.ఐ.డి. పోర్టల్ లో కొత్త వ్యాధులను కూడా చేర్చడం జరిగిందని అన్నారు. ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకున్న తర్వాత మన ఫోన్ కు మెడికల్ క్యాంపు సమాచారం మెసెజ్ ద్వారా అందుతుందని, ఖమ్మం జిల్లాలోని దివ్యాంగులకు నేరుగా ఫోన్ చేసి ఏ ఏ పత్రాలు తీసుకొని రావాలోసమాచారం అందించేలా వ్యవస్థ ఏర్పాటు చేస్తామని అన్నారు.

మెడికల్ క్యాంపులో వైకల్యం నిర్ధారించిన తర్వాత సదరు వివరాలను వైద్యులచే ధృవీకరించి వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేసి యూ.డి.ఐ.డి. కార్డు అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.

ఖమ్మం జిల్లాలో జారీ చేసిన సదరం సర్టిఫికెట్ లలో కొన్నింటిలో వైద్యుల సంతకాలు మిస్ కావడం వల్ల దివ్యాంగులు ఇబ్బందులు గురవుతున్నారని తెలుపగా, వాటికి కూడా యూ.డి.ఐ.డి. కార్డు జారీ చేసేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అన్నారు. ఖమ్మం జిల్లాలోని షాపింగ్ మాల్స్, ఫంక్షన్ హాల్స్, ప్రభుత్వ కార్యాలయాల్లో దివ్యాంగుల కోసం తప్పనిసరిగా ర్యాంప్ ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడతామని అన్నారు. సదరం సర్టిఫికెట్లలో ఉన్న తప్పుల సవరణకు అవకాశం మేరకు చర్యలు తీసుకుంటామని అన్నారు. వైకల్య నిర్ధారణ అంశంలో పరికరాలను ఉపయోగించి సరైన సర్టిఫికెట్లు జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు.

కార్యక్రమంలో లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,లి దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్లకు బదులుగా యూనిక్ డిజేబిలిటీ ఐడి కార్డులు జారీ చేయడం జరుగుతుందని, ఇవి ఇతర రాష్ట్రాలలో కూడా ఉపయోగపడతాయని అన్నారు. నూతనంగా యూ.డి.ఐ.డి. కార్డుల కోసం ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చని, సదరం సర్టిఫికెట్ ఉన్నవారికి జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి ద్వారా యూ.డి.ఐ.డి. జనరేట్ చేయడం జరుగుతుందని తెలిపారు.

ఈ అవగాహన సదస్సులో డిఆర్వో ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, డిఇఓ సోమశేఖర శర్మ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# నీతి, నిజాయితీకి నిలువెత్తు రూపం ఆయనది...

**కష్టకాలంలో కూడా కాంగ్రెస్ కార్యకర్తలని కాపాడింది ఆయనే...**
**వీరన్న విధేయతకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎమ్మెల్సీ ఇచ్చి పట్టం కట్టాలి...**

**అమెరికా నుంచి మీడియా మిత్రులతో ఫోన్ లో మాట్లాడి ప్రకటన విడుదల చేసిన పరిమి శ్రీనివాస్...**



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /మార్చి 5/ అక్షరం న్యూస్ :**
కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పరిమి శ్రీనివాసరావు భద్రాచలం మీడియా మిత్రులతో అమెరికా నుంచి ఫోన్ లో మాట్లాడి ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. నీతి నిజాయితీకి నిలువెత్తు రూపం భద్రాచలం మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య ని ఆయన సీనియర్ కాంగ్రెస్ నాయకులని 30 సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీకి సేవలు అందిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఒక్క మాటతో తన సొంత నియోజకవర్గమైన ములుగు వదిలిపెట్టి భద్రాచలం వచ్చి పోటీచేసి పది రోజులలో ఎమ్మెల్యేగా గెలిచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ సారథిగా కొనసాగి అప్పుడున్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్ని ప్రలోభాలు పెట్టిన ఎన్ని ఇబ్బందులు పెట్టిన ఆయన గట్టిగా నిలబడి కాంగ్రెస్ పార్టీ వాదాన్ని కాపాడడమే కాకుండా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు ఏ కష్టమొచ్చినా నేనున్నానని భరోసా ఇస్తూ వారి తరఫున బిఆర్ఎస్ ప్రభుత్వం పై పోరాటం చేస్తూ నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలు అందరిని కాపాడిన గొప్ప గుణం ఆయనది. అటువంటి వ్యక్తి నమ్ముకున్నవారు మోసం చేయడం వల్ల కొన్ని అనివార్య కారణాలవల్ల భద్రాచలంలో ఓడిపోవడం జరిగింది. ఇప్పుడు ఎమ్మెల్యే కోటాల ఎమ్మెల్సీలు వచ్చాయి కాబట్టి నిజమైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సీనియర్ నాయకులు నీతి నిజాయితీపరుడు పొదెం వీరయ్య నీ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గుర్తించి ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రివర్గంలోకి తీసుకోవాలని ఈ సందర్భంగా భద్రాచలం కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ నుంచి తెలియజేయడం జరిగింది...

# గురుకుల బాలికల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీ పోరిక బలరాం నాయక్.



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ మార్చ్ 05/ అక్షరం న్యూస్ :**
భద్రాచలంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల /కళాశాల ను ఆకస్మిక తనిఖీ చేసిన మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్. అనంతరం నేరుగా విద్యార్థులతో ముచ్చటించి, వారికి ఉన్న సమస్యలను అడిగి తెలుసుకొని రాష్ట్ర గురుకులం కమిషనర్ తో మాట్లాడి సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. నాణ్యమైన ఫుడ్ అందించాలని సిబ్బందికి సూచించారు. 40 శాతం డైట్ చార్జీలు, 250 శాతం కాస్మోటిక్ చార్జీలను పెంచింది ఇందిరమ్మ ప్రభుత్వం అని తెలిపారు. పేదోడి పిల్లలు, ధనవంతుల పిల్లల్లా చదవాలి పిలుపునిచ్చారు.

# భద్రాద్రి ఫ్లెక్స్ ప్రింటర్స్ అసోషియేషన్ ఎన్నిక

**అధ్యక్ష కార్యదర్శులుగా.... విజ్జిగిరి రాజా కిరణ్, కొలిపాక నరసింహ స్వామి**


**భద్రాచలంలో ఈ నెల 8, 9 తేదీలలో ఫ్లెక్స్ ప్రింటింగ్ బంద్**



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ మార్చి 5/ అక్షరం న్యూస్ :**
భద్రాచలం డివిజన్ ఫ్లెక్స్ ప్రింటర్స్ అసోసియేషన్ ఎన్నిక పట్టణంలోని భూపతిరావు కాలనీలో జరిగిన సమావేశంలో రాష్ట్ర కమిటీ అనుబంధ అసోసియేషన్ను బుధవారం ఏకగ్రీవంగా జరిగింది. అసోసియేష అధ్యక్షుడిగా విజ్జిగిరి రాజా కిరణ్ (కిరణ్ ఫ్లెక్స్), కార్యదర్శిగా కొలిపాక నరసింహ స్వామి (సన్ ఫ్లెక్స్) తో పాటు కార్య వర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, క్యార్యదర్శు లు మాట్లాడుతూ. ఇటీవలే కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఫ్లెక్స్ ప్రింటింగుకి సంబంధించిన ముడిసకుల ధరలతో పాటు రవాణా ఖర్చులు విపరీతంగా పెరిగాయన్నారు. దీంతో రాష్ట్ర అసోసియేషన్ పిలుపు మేరకు ధరలను స్వల్పంగా పెంచడంతో పాటు ఈ విషయం ప్రజకు తెలవడం కొరకు ఈ నెల 8, 9 తేదీలలో భద్రాద్రిలో ఫ్లెక్స్ షాపులను బంద్ చేస్తున్నట్లు ప్రకటించారు. కావున ప్రతి ఒక్కరు సహకరించాలని వారు కోరారు. ఈ సమావేశంలో సభ్యులు రాధాకృష్ణ, సతీష్, నజీర్, విజయ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను ప్రమర్శించిన బిజెపి రాష్ట్ర నాయకుడు. డా. కాళీ ప్రసాద్

**హన్మకొండ జిల్లా /ఆత్మకూరు మండలం /అక్షరం న్యూస్ :**
పరకాల నియోజకవర్గం ఆత్మకూరు మండల్ అక్కంపేట గ్రామానికి చెందిన కుడుదుల విజయేందర్ ( దేవుడు) మరియు బొల్లంపల్లి సారమ్మ ఇటీవల వివిధ అనారోగ్య కారణాలతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను ప్రమర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం చేసిన బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే డా. పగడాల కాళీ ప్రసాదరావు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి మండల కార్యదర్శి రవ్వ శివప్రసాద్ బీజేవైఎం అధికార ప్రతినిధి ఉగసాయి కృష్ణ మాజీ అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం పెండ్లి సుమన్ వేముల సురేష్ అల్లె మహేందర్ బత్తిని వీరస్వామి బోరిగం వీరన్న కడుదుల జైపాల్ రెడ్డి కడుదుల ప్రతాప్ వాసరి భరత్ కందికొండ ప్రవీణ్ బొల్లంపల్లి నరేష్,రాజు మరియు మృతుల కుటుంబ సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# నేటి నుండి వెదురుగట్ట శ్రీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**చొప్పదండి/ కరీంనగర్, మార్చి 05 (అక్షరం న్యూస్ )**

చొప్పదండి మండల పరిధిలోని వెదురుగట్ట గ్రామంలో ప్రతి యేడు లాగా ఈయేడు కూడా శ్రీ వెంకటేశ్వర బ్రహ్మోత్సవాలు నేటి నుండి ప్రారంభం అయి ఈనెల 15 వరకు అంగ రంగ వైభవంగా జరుగనున్నాయి . ఈ బ్రహ్మోత్సవాలకు సంబంధించి ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దారు . శ్రీ క్రోధి నామ సంవత్సర పాల్గుణ శు: సప్తమి 6 వ తేది గురువారం నుండి అధ్యయన ఉత్సవముతో ప్రారంభించి పాల్గుణ బ: పాడ్యమి ఈ నెల 15 వ తేదీ శనివారం వరుకు శ్రీ స్వామివారి బ్రహ్మోత్సవములు జరుగనున్నాయి. 6 వ తేదీ గురువారం సాయంత్రం 7 గంటలకుఅధ్యాయనోత్సవము (తోళ్లక్కం) తో ప్రారంభ%శీ% ద్రావిడ వేద ప్రబంధ పారాయణము,తీర్థప్రసాద వితరణ 7 వ తేదీ శుక్రవారం రోజున ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు,సాయంత్రం 7 గంటల నుండి ద్రావిడ వేద ప్రబంధ పారాయణము,తీర్థప్రసాద వితరణ. 8 వ తేదీ శనివారం రోజున ఉదయం 7 గంటల నుండి 9గంటల వరకు మరియు సాయంత్రం 7 గంటల నుండి ద్రావిడ వేద ప్రబంధ పారాయణము, (శాత్తుమర) పరమపదోత్సవము తీర్థ ప్రసాద వితరణ. 9 వ తేదీ ఆదివారం రోజున ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు సేవా కాలము తీర్థప్రసాద వితరణ సాయంత్రం 7 గంటల లకు శ్రీ స్వామి వారి ఎదురుకోలు. తదనంతరము తీర్థప్రసాద వితరణ.10 వ తేదీ సోమవారం రోజున ఉదయం విష్వక్సేనారాధన,11-35లకు ధ్వజారొహణ,అంకురారోపణ,సాయంత్రం 4 గంటలకు శ్రీ వేంకటేశ్వరస్వామి వారి కళ్యాణం మరియు సాయంత్రం 7 గంటలకు అగ్నిప్రతిష్ట, స్థాలిపాకం హెూమము,బలిహారణ, తీర్థప్రసాద వితరణ.11 వ తేదీ మంగళవారం రోజున ఉదయం 8గంటల నుండి సేవాకాలము, నిత్యహెూమము, బలిహారణ, తీర్థప్రసాద వితరణ, సాయంత్రం 7 గంటలకు నిత్యహెూమము, బలిహారణ, తీర్థప్రసాద వితరణ.12 వ తేదీ బుధవారం రోజున ఉదయం 8 గంటలకు నుండి సేవాకాలము, నిత్యహెూమము, బలిహారణ, తీర్థప్రసాద వితరణ, సాయంత్రం 7 గంటలకు నిత్యహెూమము, బలిహారణ, తీర్థప్రసాద వితరణ.13 వ తేదీ గురువారం రోజున ఉదయం 7 గంటలకు సేవాకాలం నిత్యహెూమం,బలిహారణ తీర్థప్రసాద వితరణ సాయంత్రం 4 గంటల నుండి పులిగుట్ట రామస్వామి వద్దకు "శకటోత్సవము" (బండ్ల తిరుగుట) రాత్రి బలిహరణ, తీర్థప్రసాద వితరణ.14 వ తేదీ శుక్రవారం రోజున ఉదయం 7 గంటలకు సేవాకాలం నిత్యహెూమం,బలిహారణ తీర్థప్రసాద వితరణ. సాయంత్రం 7-00గ0??లకు దీపాలంకరణ,నిత్యహెూమం,బలిహారణ తీర్థప్రసాద వితరణ.15 వ తేదీ శనివారం రోజున ఉదయం 6 గంటల నుండిసేవాకాలము,పారాయణము,రథహెూమము,రథబలి,రథోత్సవము,మధ్యాహ్నం 2



గంటల నుండి శేషహెూమము ,మహాపూర్ణాహుతి, బలిహరణం, తీర్థప్రసాద వితరణ. సాయంత్రం 7 గంటల నుండి ద్వాదశారాధన,పుష్పయాగం,(నాకబలి),సప్తహవరణము,గ్రామబలి,ఏకాంతసేవా,తీర్దప్రసాద వితరణ.పండిత సన్మానం తదితర కార్యకమం తో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.

# డిగ్రీ కళాశాలలో ఘనంగా అహల్యాబాయి హెూల్కర్ త్రిశతాబ్ది జయంతి వేడుకలు





**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చ్5/అక్షరం న్యూస్:**

ఎల్లారెడ్డిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశా లలో తెలుగుశాఖ మహిళా సాధికారత వి భాగంఆధ్వర్యంలో బుధవారం ఇండోర్ మ హారాణి దేవీ అహల్యాబాయి హెూల్కర్ 300 సంజయంతివేడుకలనుఘనంగానిర్వహిం చారుఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం తె లుగు ప్రొఫెసర్ ఆచార్య వంగరి త్రివేణి హా జరయ్యారుఈ సందర్భంగా మాట్లాడుతూ భారత దేశచరిత్రలో సుపరిపాలనకు ప్రతి రూపంగా నిలిచిన మరాఠారాణి అహల్యా బాయి హెూల్కర్ అని అన్నారుఆమెతన అ ద్భుతమైన కృషిద్వారా వివిధ విభాగాలలో శాశ్వత ముద్ర వేసిందని అన్నారుఆమె17 25 మే 31న మహారాష్ట్రలోని అహల్యా న గర్ జిల్లాలోని చౌండి గ్రామంలోనిఒక పాస్టో రల్ కమ్యూనిటీలో జన్మించిందని ఆమెకు విద్యమహిళా సాధికారత రాచరికం వంటి అంశాలతో సంబంధంలేదనిఅన్నారు ఇండో ర్ సంస్థానాధీశుడు మల్హారావు హెూల్కర్ ఆ మె ధీరలక్షణాలను గమనించి అహల్యాబా యినితన కుమారుడు ఖండేరావుతో వివా హం జరిపించారని అన్నారుఆమె12 సంవ త్సరాలచిన్నవయస్సులోనేఒకరాజ కుటుం బంలోకి ప్రవేశించిందని తెలిపారుమామ మల్హారావు అత్త గౌతమబాయి నుండి రాజ కీయాలుసురిపాలన నేర్చుకునీ కొద్ది కాలం లోనే తన ప్రజల అవసరాలనుఅర్థంచేసు కో గలిగిందని అన్నారు ఆమెకుటుంబ విష యాలతో పాటు రాజకీయ పరిపాలనపై శ్ర ద్ధ చూపిందని తెలిపారుమల్హారావు మర ణంతర్వాత1764 నుంచి1795 వరకు ఇండోర్ ను దాదాపు మూడు దశాబ్దాలు నిరాఘటంగా పరిపాలించి ఇండోర్ ను ఒక సంపన్న రాజ్యంగాప్రసిద్ధి చేసి అసంఖ్యాక మైన మహిళా సైనిక శక్తిని ఏర్పాటు చేసు కున్నారని పేర్కొన్నారు ఆమె పాలనలో రో డ్లుతోటలుసామాజిక సంస్కరణలు మహి ళల పట్ల గౌరవం సంతృప్తి చెందిన రైతులు పారిశ్రామిక వృద్ధితో పాటుశత్రువుల హృద యాలలో భయాన్ని పుట్టించారని అన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా క్టర్ ఈలక్ష్మీనారాయణ తెలుగు శాఖ అధ్య క్షులు డాక్టర్ వి శంకరయ్య వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంచంద్ర కాంత్ కళాశాల మహిళా సాధికారత విభాగం ఇంచార్జి డాక్టర్ నాగా నిక రాణి సిద్దురాజుచంద్రకాంత్ కిరణ్ సం తోష్ సంగీత మోయిన్ మహమూద్ తది తరులు కళాశాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు

# మిథిలా స్టేడియంలో జరుగుతున్న పనులు పరిశీలించిన మహబూబాద్ పార్లమెంటు మెంబర్ పోరిక బలరాం నాయక్

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ మార్చి 5 /అక్షరం న్యూస్ :**

సీతారామచంద్ర స్వామి వారి దర్శనం చేసుకున్న అనంతరం ప్రసాదం నిధులు తో చేపట్టిన మిథిలా స్టేడియం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని వచ్చేనెల దక్షిణ భారతదేశంలోనే శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం రాష్ట్రంలో ఘనమైన ఉత్సవం జరుగు సందర్భంగా ఈ యొక్క పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు ఈ పన్నుల యొక్క అలసత్వ వైఖరిని అధికారులకు ఫోన్ చేసి ఎందుకు నత్త నడక నడుస్తున్నాయి అనే విషయాన్ని తెలుసుకున్నారు, శ్రీరామనవమిని కి పనులు త్వరితగతిన పూర్తి చేసి భక్తులకు సౌకర్యంగా ఉండే విధంగా చూడాలని కోరారు, శ్రీ సీతారామచంద్ర స్వామి కార్య నిర్వహణ అధికారి ఈవో ని దేవస్థానం అభివృద్ధి కార్యక్రమాలపై విషయాలు అడిగి తెలుసుకున్నారు అలాగే మల్కనగిరి నుండి పాండురంగాపురం వరకు వస్తున్న రైల్వే లైను,

గోదావరి ఇవతల బాగాన భద్రాచలానికి అనుసంధానంగా ఉన్న ప్రాంతంలో రైల్వే జంక్షన్ ఏర్పాటు చేయాలని భారతదేశ ప్రధానమంత్రి శ్రీ మోదీ ని కోరడం జరిగింది అని తెలియజేశారు అలాగే శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కల్యాణానికి ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు అధి సంఖ్యలో వచ్చే విధంగా ఉండేందుకు సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి ,

అలాగే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అలాగే తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి అలాగే పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం అభివృద్ధికి ఎక్కువ నిధులు మంజూరు ఇవ్వాలని ఈ ప్రాంత ఎంపీగా వారి దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు

ఈరోజు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తాంధ్ర నరసింహారావు చింతిరేల రవికుమార్ కురిచేటి శ్రీనివాసు అన్నం రామ్ రెడ్డి రాచమల్ల రాము మైనారిటీ నాయకులు అనీఫ్ ఎస్కే సాబీర్



సాబీర్ప ట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంతాల రాజేశ్వరి బండారు సుధాకర్ రూప తుమ్మల రాణి కట్టా కళ్యాణి దుమ్ముగూడెం మండలం నుండి లంకా శ్రీనివాసరావు శివ పిలక శ్రీనివాస్ రెడ్డి దర్శి సాంబశివరావు తదితరులు ఎంపీ గారి పర్యటనలో పాల్గొన్నారు,

# నాగా సీతారాములుకు ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వాలి

**మైనారిటీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి కరీం పాషా..**



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మార్చ్ 5 / అక్షరం న్యూస్ –

సామాన్య కార్యకర్తలకు, పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పనిచేసే వారికి సముచిత స్థానం ఇవ్వాల్సిన భాద్యత కాంగ్రెస్ పార్టీపై ఉందని, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములుకు ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం ద్వారా తమ నిబద్ధతత నిరూపించుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు ఎండి కరీం పాషా అన్నారు. గత 35 సంవత్సరాలనుండి కాంగ్రెస్ పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేస్తున్న నాగా సీతారాములు కర్తవ్య దీక్షను పరిగణలోకి తీసుకుని ఆయనకు ఎమ్మెల్సీ అవకాశం ఇవ్వాలని ఆయన అధిష్టానాన్ని కోరారు. విద్యావేత్తగా, సీనియర్ రాజకీయ నాయకుడిగా జిల్లాలో మంచి పేరున్న సీతారాములు 2018 కొత్తగూడెం నియోజకవర్గ అసెంబ్లీ టికెట్ అవకాశం వచ్చినప్పటికి రాజకీయ సమీకరణల వల్ల టికెట్ దక్కలేదని, కాంగ్రెస్ టికెట్ పై గెలిచిన ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పార్టీ మారినప్పుడు కాంగ్రెస్ కార్యకర్తలకు, నియోజకవర్గ ప్రజలకు అండగా నిలబడి పెద్దన్నగా నిలబడి కరోనా కష్ట కాలంలో తన ట్రస్ట్ తరపున అనేక సేవా కార్యక్రమాలు చేపట్టిన నాగా సీతారాములుకు 2023 అసెంబ్లీ టికెట్ దక్కినట్టే దక్కి అప్పటి పొత్తుల్లో భాగంగా కొత్తగూడెం సీటును సిపిఐ కు కేటాయించిన అధిష్టానం రాబోయే రోజుల్లో సముచిత గౌరవం ఇస్తామన్న విషయాన్ని పరిగణలోకి తీసుకుని ఆయనకు ఎమ్మెల్యే కోటా లో ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని కరీం పాషా డిమాండ్ చేశారు.

# నిర్మాణ కార్మిక సంఘం సీనియర్ నాయకులు మొండయ్య మృతి

నివాళులర్పించిన సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా...

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మార్చ్ 5 / అక్షరం న్యూస్ – : సిపిఐ, ఏఐటీయూసీ అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం సీనియర్ నాయకులు మొండయ్య (55) అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు వున్నారు. సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య, భవన నిర్మాణ కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తదితరులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు, కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల హక్కులు, సంక్షేమంకోసం మొండయ్య యెనలేని కృషి చేశారని, అయన మృతి కార్మికోద్యమానికి తీరని లోటన్నారు. నివాళులర్పించిన వారిలో పాలుగోన్నా నాయకులు గుంటీ రాజయ్య, లాల్ మియా, చాతిరి రమణయ్య, పితాని జయ ప్రకాష్, బైరి శ్యామ్ నారాయణ, ఎరుకొండ రమేష్,అనుమాల రాజు, అనుమాల రవి,సంకినేని నర్సింహా,అల్లిక వీరయ్య, దాసారపు శివ, రావూరి వెంకట్రావు, సూరం రాము, చెక్క కోటేశ్వరరావు, గుంటీ మల్లయ్య, పాలకుర్తి సుబ్బారావు, తాటిపర్తి ఆనందరావు, బొద్దుల ఉమా శంకర్, కొరదాల వెంకట్రావు, మాదాసు చంటి, రహీమ్ (రామ్ )మీడిదొడ్డి చిరంజీవి, బియ్యాని లక్ష్మి నారాయణ, ముత్యాల చందర్, దాసరి శ్రీను, దాసరి సత్యం, గోపాల్, బాబురావు, కొప్పర్తి దాసు తదితరులు వున్నారు.



# ఎల్లారెడ్డి పట్టణంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు





**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చ్5/అక్షరం న్యూస్:**

జిల్లాఎస్పీ సింధు శర్మ ఆదేశాల మే రకు జిల్లా వ్యాప్తంగా చేపట్టే రాపిడ్ యాక్ష న్ ఫోర్స్ కవాతులో భాగంగా బుధవారం ఎ ల్లారెడ్డి పట్టణంలో పోలీసులురాపిడ్ యాక్ష న్ ఫోర్స్ ఆధ్వర్యంలో కవాతు నిర్వహించా రు స్థానిక పోలీస్ స్టేషన్ నుండి ప్రారంభమై న కవాతు వైశ్య భవన్ డైలీ మార్కెట్ గాం ధీ చౌక్ బస్టాండ్ మీదుగా అంబేద్కర్ చౌర స్తా వరకు కవాతు నిర్వహించారుఈ సంద ర్భంగాసిఐరవీందర్ నాయక్ మాట్లాడుతూ అల్లరి మూకలు పట్టణంలో ఎటువంటి అ రాచకం సృష్టించడానికి ప్రయత్నించినా ని బంధనలు ఉల్లంఘించినా చట్టపరమైన చ ర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ప ట్టణములో శాంతి భద్రతల సమస్యలు సృ ష్టించడానికి ప్రయత్నించిన మత ఘర్షణలు చోటు చేసుకున్న రాపిడ్ యాక్షన్ ఫోర్స్ వెం టనే ఘటన స్థలానికి చేరుకుంటాయని వీరి సహాయంతో పోలీసులు వెంటనేపరిస్థితుల ను అదుపు చేస్తారని తెలిపారు కవాతులో ఎస్సై బొజ్జ మహేష్ రాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలు పోలీసులు పాల్గొన్నారు

# నూతనదుకాణ ప్రారంభోత్సవానికి హాజరై న మాజీ మున్సిపల్ చైర్మన్: సత్యం



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చ్5/అక్షరం న్యూస్:ఎల్లారెడ్డిమండలకేంద్రంలోనితిమ్మా పూర్ గ్రామానికి చెందిన గంగారం నూతన లక్ష్మీ హార్వెస్టర్ – జెసిబి స్పేర్ పార్ట్స్ దుకా ణాన్ని ఎల్లారెడ్డిపట్టణ కేంద్రంలోబుధవారం ప్రారంభించారుఈ ప్రారంభోత్సవ కార్యక్ర మానికి మాజీమున్సిపల్ చైర్మన్ కుడుము ల సత్యనారాయణ హాజరయ్యారుఈ సం దర్భంగాఆయనదుకాణ నిర్వాహకుడు గం గారంను శాలువాతో సన్మానించి శుభాకాం క్షలు తెలిపారుఈకార్యక్రమంలో తిమ్మాపూ ర్ గ్రామమాజీ సర్పంచ్ మామిడి రవీందర్ సాయిబాబుమాజీజెడ్పిటిసి ఉషగౌడ్ చిరం జీవులు వినోద్ కృష్ణ లక్ష్మీనారాయణ తది తరులున్నారు

# కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ విజయం పట్ల గంగధారలో బీజేపీ సంబరాలు



**చొప్పదండి /కరీంనగర్,మార్చి 05 (అక్షరం న్యూస్ )**

కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో సి. అంజిరెడ్డి బిజెపి పార్టీ అభ్యర్థిగా ఘనవిజయం సాధించిన సందర్భంగా ఈరోజు సాయంత్రం చొప్పదండి నియోజకవర్గం లోని గంగాధర మండలం లోని మధురానగర్ చౌరస్తాలలో డిస్టిక్ కౌన్సిల్ మెంబర్ సదాల భాస్కర్ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు తూమ్ నారాయణ, దళిత మోర్చ జిల్లా అధికార ప్రతినిధి మల్యాల వినయ్ సాగర్,శ్రీపతి రాజేంద్రప్రసాద్, జిల్లా చేనేత సెల్ కో కన్వీనర్, మండల ప్రధాన కార్యదర్శి రేండ్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు వొడ్నాల రాజు,

జిల్లా నాయకులు శ్రీహరి రెడ్డి, విజయేందర్ రెడ్డి, దళిత మోర్చా మండల అధ్యక్షులు తాళ్ల రాజశేఖర్, బీజేవైఎం మండల అధ్యక్షులు దయ్యాల ప్రణయ్, అతికం పరశురాములు,

వైద భరత్ ,ముధం అనిల్, గుండా అఖిల్, వేముల గంగయ్య, నరుకుల మల్లేశం, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# అద్భుతమైనగెలుపునుఅందించిన ఓటర్ల కు అభినందనలు

**బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు: కుచలకంటి శంకర్**

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చ్ 5/అక్షరం న్యూస్ న్యూస్:కరీంనగర్ ఆదిలా బాద్ నిజామాబాద్ మెదక్ ఉపాధ్యాయ బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కకొముర య్య పట్టభద్రుల బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి అద్భుత విజయానికి సహకరించిన ఓటర్లకు బీజేవైఎం పట్టణ అ ధ్యక్షుడు కుచలకంటి శంకర్ హృదయ పూ ర్వక శుభాకాంక్షలు తెలిపారు బిజెపి అభ్య ర్థుల గెలుపు కోసం రాత్రనక పగలనకా అ హర్నిశలు కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్త కు నాయకులకు అభిమానులకు ఓటర్లకు ఆయన పాదాభివందనాలు తెలిపారు



# ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సులభతరం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కొన్ని నూతన నిర్ణయాలు

**ఎల్ఆర్ఎస్ ఫ్లాట్ రిజిస్ట్రేషన్ సమయంలో రుసుము చెల్లించి, క్రమబద్ధీకరణ చేసుకోవచ్చు**

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ :**

**వికారాబాద్, మార్చి 04,అక్షరం న్యూస**

వికారాబాద్ సమీకృతకలెక్టర్ కార్యాలయ సమావేశము హాలు నందు ఏం పి ఓ లు ,పంచాయతి సెక్రటరి ల తోమంగళవారం సమావేశం ఏర్పాటు చేసి కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను ఆమోదించే వాటికి మార్చి 31 వరకు క్రమబద్ధీకరణ చేసుకుంటే చెల్లించాల్సిన రుసుములో 25% మినహాయింపు ఉంటుందని , అర్బన్, రూరల్, గ్రామా పంచాయతి లలో లే అవుట్ రేగులరైజేషన్ 25 % స్కీం పై అవగాహనా కలిపించుకొని , ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమబద్ధీకరణ చేసుకోవాలని, మార్చి 31 వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25% రాయితీ పొందాలని అన్నారు. ఆగస్టు 26, 2020 వరకు 10% ప్లాట్లు విక్రయించిన లేఔట్ లను క్రమబద్ధికరి ంచేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, సబ్ రిజిస్టర్ ద్వారా నిర్ణయిత నమూనాలో సేకరించిన దరఖాస్తులు ఎల్ఆర్ఎస్ కోసం మున్సిపల్ శాఖకు వివరాలు పంపించి, క్రమబద్ధీకరణ చేస్తామన్నారు. మున్సిపల్ , కలెక్టరేట్ కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేస్తామన్నారు. క్రమబద్ధీకరించని భూములలో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు, నిర్మాణాలకు అనుమతించడం





ఉండదని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమబద్ధీకరణ చేసుకోవాలని, మార్చి 31 వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25% రాయితీ పొందాలని తెలిపారు.

# ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చ్ 05 అక్షరం న్యూస్:**

కమాన్ పూర్ ( గుండారం) ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మీడియట్ పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. మొదటి రోజు తెలుగు మరియు హిందీ, పరీక్షలు జరగగా మొత్తం 73 మందికి గాను 72 మంది విద్యార్థులు హాజరుకాగా ఒక విద్యార్థి గైర్హాజరయ్యారు. ఈ పరీక్షలకు గాను చీఫ్ సూపరిడెంట్ గా కాశీ మల్ల సుధాకర్ డిపార్ట్మెంటల్ అధికారిగా నరహరి వ్యవహరించారు. మొదటిరోజు పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి.

# ఆకట్టుకున్న గర్రెపల్లి ఆధ్యాత్మిక ప్రవచనము

**ఆమ్నాయవర్ధిని మిత్రబృందం వారిచే నిర్వహణ**

**మూడో తేదీ నుండి 9వ తేదీ వరకు ఆధ్యాత్మిక కార్యక్రమాలు**

**లోక కళ్యాణార్థం నిర్వహించే మహా కార్యక్రమం**

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) మార్చ్ 05 అక్షరం న్యూస్**

మంత్రపురిలోని శ్రీ శీలేశ్వర - సిద్దేశ్వర స్వామి దేవాలయంలో ఈ నెల 3 నుండి 9 వ తేది వరకు సంపూర్ణ ఋగ్వేద స్వాహాకార యజ్ఞము నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 3వ తేదీ పాల్గున శుద్ధ చతుర్థి నుండి 9వ తేదీ పాల్గొన శుద్ధ దశమి వరకు ఏడు రోజులపాటు ఈ కార్యక్రమం జరగనుందని శ్రీ ఆమ్నాయవర్ధిని సేవా ట్రస్ట్ సభ్యులు తెలిపారు. బుధవారం ఉదయం 8:30 గంటల నుండి 1:00 వరకు గురు వందనము నిత్య పూజ గాయత్రి జప సహిత ఋగ్వేద పారాయణ స్వాహాకారము అలాగే సాయంత్రం 5 గంటలకు సుహాసినిలచే స్తోత్ర పారాయణము, ప్రదోష పూజ రుద్రక్ర మార్చన, బ్రహ్మశ్రీ వేదమూర్తులు గర్రెపల్లి మహేశ్వర శర్మచే ఆధ్యాత్మిక ప్రవచనము, ప్రసాదన వితరణ అనంతరం మంథని గ్రామ భక్తులచే భజన కార్యక్రమం నిర్వహించినట్లు బ్రహ్మశ్రీ వేదమూర్తులు చింతలపల్లి ఉమా శంకర్ గణాపాఠి వారి బృందము, బ్రహ్మశ్రీ వేదమూర్తులు ఒజ్జల గణేష్ అవధాని, ఆమ్నాయవర్ధిని మిత్రబృందము వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తజనులు అధిక సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పునీతులు కావాలని వారు కోరారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు కొలువుదీరిన మంథనిలో ఇలాంటి కార్యక్రమము నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని ఆలయ నిర్వాహకులు లోకే మనోహర్, లోకే శరత్ లు తెలిపారు. ఎంతో ప్రతిష్ట కలిగిన ఈ ఆలయాన్ని పునరుద్ధరించే మహాభాగ్యం కలిగినందుకు వారు ఎంతో సంతోషంగా ఉందన్నారు.



# మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చ్ 05 అక్షరం న్యూస్**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగుండం-3 అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలోని సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో ఏరియాలోని వివిధ గనులు, విభాగాలలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకు బుధవారం నాడు జి.యం. కార్యాలయ ప్రాంగణంలో ఆటల పోటీలు నిర్వహించారు. మహిళా ఉద్యోగులందరూ ఈ పోటీలలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీల విజేతలకు ఈ నెల 8 వ తేదీన స్థానిక కమ్యూనిటీ హాలు నందు నిర్వహించనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో బహుమతులు అందజేయబడునని నిర్వాహకులు తెలియజేశారు. ఈ వేడుకల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ పర్సనల్ మేనేజర్ గుర్రం శ్రీహరి, నిర్వాహకులు నాగరాజు, సదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులను పరిశీలించిన డి ఎల్ పి ఓ కె సతీష్ కుమార్



**రామగిరి( పెద్దపెల్లి జిల్లా) మార్చ్ 05 అక్షరం న్యూస్:**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీలో బుధవారం పారిశుద్ధ పనులను ఆకస్మికి తంగా తనిఖీ చేసిన డిఎల్పిఓ కే సతీష్ కుమార్.పారిశుద్ధ్య పనులను పరిశీలించి పంచాయతీ కార్యదర్శికి తగు సూచనలు జారీ చేయడం జరిగినది. నిరంతరం ఇంటింటా చెత్త సేకరణ జరగాలని ఎస్ డబ్ల్యుఎం షెడ్ లో సెగ్రిగేష ను ప్రక్రియ జరిగి వర్మీ కంపోస్ట్ తయారు చేయాలని ప్లాస్టిక్ లేదా డ్రై వేస్ట్ ను అమ్మి అట్టి రొక్కమును గ్రామపంచాయతీ ఖాతా యందు జమ చేయవలనని మరియు ఇంటి పన్ను వసూలు 3 నెల వరకు 100 శాతం పూర్తి చేయవలెనని, పంచాయతీ కార్యదర్శి మొదటి ప్రాధాన్యతగా ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తు దారులను ఇంటికి వెళ్లి సంప్రదించి రెగ్యులర్ చేసుకునేటట్లు అవగాహనా కలిపించేటాట్లు చేయాలనీ, ఆదేశించానారు. మరియు గ్రామ పంచాయతీ లో నిరంతర పరిశుద్ధ కార్యక్రమల నిర్వహణ, గ్రామ ప్రజలకు నీటి ఎద్దడి రాకుండా మంచి నీటి సరఫరా పై ప్రత్యేక శ్రద్ధతో నిర్వహించలని ఆదేశించినారులి. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి పారిశుధ్య కార్యక్రమాలు అయిన ఫాగింగ్ చేయించడం, బ్లీచింగ్ చల్లించడం, క్లోరినేషన్ చేయించడం తదితర పనులను నిరంతరం జరగాలని ఆదేశించినారు.ఇట్టి ఆదేశాల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించిన చో తగు చర్యలు గైకొనబడునని ఆదేశించారు.

## రామగుండం స్టార్ మహిళ 2025 పోటీల పోస్టర్ ఆవిష్కరణ



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

గోదావరిఖని బిజెపి పార్టీ కార్యాలయంలో రామగుండం స్టార్ మహిళ 2025 పోస్టర్ ని రామగుండం బిజెపి ఇంచార్జీ కందుల సంధ్యారాణి బుధవారం ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ....నిరతంతరం కుటుంబం కోసం శ్రమించే మహిళలకు కాసేపు ఆటవిడుపు కోసం రామగుండం ప్రాంతంలో, ఈ గ్రాండ్ ఈవెంట్ నిర్వహించడం జరుగుతుందన్నారు..ఈనెల 8 వ తేదీన బృందావన్ గార్డెన్స్ లో నిర్వహించే ఈ కార్యక్రమంలో మహిళలందరూ పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలతో పాటుగా ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.గెలుపొందిన ఫైనల్ విన్నర్స్ కి బహుమతులు అందజేయడం జరుగుతుంది అన్నారు. ప్రథమ బహుమతి గా 10,000 రూపాయలు ,ద్వితీయ బహుమతి కి 5000 రూపాయలు ,తృతీయ బహుమతి కి 3000రూపాయలు మరియు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సల్టేషన్ బహుమతులు అందజేయడం జరుగుతుంది అన్నారు..ఈ కార్యక్రమంలో మహిళలందరూ ఆహ్వానితులేనని తెలిపారు..ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకున్న మహిళలకు మాత్రమే పోటీలో పాల్గొనే అవకాశం ఉంటుంది అని,సాంప్రదాయ కట్టు బొట్టుతో మహిళలు కార్యక్రమంలో మహిళలు పాల్గొనాలని కోరారు...

రిజిస్ట్రేషన్ చేసుకోవలసిన నంబర్లు:-

1) 7396009291
2) 9963097871
3) 9502436368

వేదిక: బృందావన్ గార్డెన్, దుర్గానగర్, గోదావరిఖని. తేది: మార్చి 08.03.2025, సమయం : ఉ? 10.00 గం?ల నుండి కార్యక్రమం ప్రారంభం..ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జక్కుల పద్మ,ఊరగొండ అపర్ణ,జక్కన రాజ్యలక్ష్మి,సంపూర్ణ,సునీత,స్రవంతి,శ్వేత పాల్గొన్నారు.

## నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించాలి డైరెక్టర్(ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్)



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చి 05 అక్షరం న్యూస్:**

నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించాలని డైరెక్టర్(ప్లానింగ్ అండ్ (ప్రాజెక్ట్స్) కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు.బుధవారం జి.యం. కార్యాలయం నందు రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, ఏరియాలోని వివిధ గనులు విభాగాధిపతులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) కొప్పుల వెంకటేశ్వర్లు దిశానిర్దేశం చేసి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్దేశించిన ఓ.బి (మట్టి వెలికితీత), బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించే దిశగా ఎప్పటికప్పుడు కార్యాచరణ సిద్ధం చేసుకుంటూ ముందుకెళ్లాలన్నారు,. ప్రస్తుతం మార్కెట్ లో ఉన్న పరిస్థితుల పట్ల ఉద్యోగులకు అవగాహన కల్పిస్తూ లక్ష్యాలను సాధించే దిశగా కృషి చేయాలన్నారు. బొగ్గు ఉత్పత్తికి ఎటువంటి ఆటంకం కలగకుండా చూసుకోవాలని, భద్రతతో కూడిన ఉత్పత్తి, రవాణా సాధించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగియడానికి ఇంకా కొద్ది రోజులు మాత్రమే ఉన్నాయని, ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్వోటుజియం జి.రఘుపతి, ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖరబాబు, ఫైనాన్స్ ఎజియం పి.శ్రీనివాసులు, విభాగాధిపతులు రాజారెడ్డి, రాజేంద్ర కుమార్, బి.సుదర్శనం, జనార్ధన రెడ్డి, ఐలయ్య, ఉదయ్ హరిజన్, షబ్బీరుద్దీన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పెన్ను పెన్సిల్ పరీక్ష పాడ్లు వితరణ



**ఓదెల /పెద్దపల్లి మార్చ్ 05 (అక్షరం న్యూస్)**

ఓదెల మండలంలోని కొలనూరు గ్రామంలోని , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు కొలనూరు గ్రామ వాస్తవ్యులు, పాఠశాల పూర్వ విద్యార్థి, నేటి ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ వి. నతానియల్ 4 వేల విలువైన పరీక్ష ప్యాడ్లు, కంపాస్ బాక్సులు, పెన్నులను విరాళంగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు అందరూ మంచి జిపిఏతో ఉత్తీర్ణులు కావాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిట్టూరి యేసుదాసు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు నతానియల్ ప్రొఫెసర్ .కి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎన్టిపిసి తెలంగాణ ప్లాంట్ భద్రతా విభాగం ఆధ్వర్యంలో భద్రతా ర్యాలీ





**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చ్ 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



, ఎన్టిపిసి రామగుండం %డ% తెలంగాణ భద్రతా విభాగం ఆధ్వర్యంలో బుధవారం భద్రతా ర్యాలీ నిర్వహించారు., ఇది తెలంగాణ ప్రధాన ద్వారం వద్ద ప్రారంభమై తెలంగాణ సర్వీస్ భవనంలో ముగిసింది. ఈ కార్యక్రమంలో రామగుండం ఎన్టిపిసి ఈడి సీకే సమంత ఈ ర్యాలీని ప్రారంభించారు. ప్లాంట్ జనరల్ మేనేజర్లు విభాగాధిపతులు సహా కీలక అధికారులు ఉత్సాహంగా పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో. ఈడే చందన్ కుమార్ సమంత మాట్లాడుతూ కార్మికులలో భద్రతా స్పృహ యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. 2025 జాతీయ భద్రతా దినోత్సవం యొక్క ఇతివృత్తం: “విక్షిత్ భారత్‌కు భద్రత మరియు శ్రేయస్సు చాలా కీలకం” అని ఆయన నొక్కి చెప్పారు, పాల్గొనే వారందరూ తమ రోజువారీ కార్యకలాపాలలో భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.తెలంగాణ సర్వీస్ భవనంలో ప్రతిజ్ఞా పరిపాలనతో కార్యక్రమం ముగిసింది, సురక్షితమైన పని వాతావరణాన్ని నిర్వహించడానికి సమిష్టి నిబద్ధతను బలోపేతం చేసింది. ఈ ర్యాలీలో దాదాపు 300 మంది కార్మికులు పాల్గొని, భద్రతా పద్ధతుల పట్ల ఏకీకృత అంకితభావాన్ని ప్రదర్శించారు.

# కాంగ్రెస్ సర్కార్ తో పేద ప్రజల సొంతింటి కళ

**నేరవేరబోతుంది. ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

**.పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం..అర్హులైన అందరికి ఇందిరమ్మ ఇండ్లు...**

**నియోజకవర్గానికి నాలుగు సంవత్సరాలల్లో 14 వేల ఇండ్లు.. లబ్ధిదారులు ఎవరు దళారులకు డబ్బులు ఇచ్చి మోసపోకూడదు..**



**ఓదెల/ పెద్దపల్లి మార్చ్ 05 (అక్షరం న్యూస్)**
కాంగ్రెస్ సర్కార్ లో దళారి వ్యవస్థకు తావు లేదు. ఎమ్మెల్యే. చింతకుంట విజయరమణ రావు అన్నారు
ఓదెల మండలంలోని శానగొండ గ్రామంలో బుధవారం ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి భూమి పూజ చేసి స్థానిక నాయకులతో కలిసి ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి ప్రతి మండలంలోని ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని దాని కింద ఆ గ్రామానికి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుంది అన్నారు. అందులో భాగంగా మొదటి విడుతగా ఓదెల మండలంలోని శానగొండ గ్రామాన్ని ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి పేద ప్రజల సొంతింటి కళ నెరవేర్చడానికి శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు. ఈ గ్రామంతో పాటు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు ఇందిరమ్మ ఇండ్లతో పాటు సంక్షేమ పథకాలు కూడా అందుతున్నాయి అన్నారు. మన పెద్దపల్లి నియోజకవర్గంలో సంవత్సరానికి 3500 ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. నాలుగు సంవత్సరాలకు ఒక్కో సంవత్సరానికి 3500 చొప్పున 14వేల ఇండ్లు ఈ నియోజకవర్గనికి మంజూరు చేసే అవకాశం ఉందని అలాగే ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఐదు లక్షలు ఇచ్చి ఇల్లు కట్టిస్తుందన్నారు. గతంలో వైఎస్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో 2004 నుంచి 2014 వరకు ఇల్లు లేని ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు ఇచ్చింది అన్నారు. బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక పది సంవత్సరాలు పాలన చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ రాష్ట్రంలో ఏ ఒక్కరి కూడా ఇల్లు ఇవ్వలేదు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మళ్లీ ఇందిరమ్మ ఇల్లు ఇల్లు లేని వారికి ఇవ్వడం జరుగుతుంది అన్నారు. గతంలో కట్టిన ఇండ్లకు గాని ఎలాంటి బిల్లులు ప్రభుత్వం ఇవ్వదని, ఎలాంటి ఫైరవీలకు తావు లేకుండా కొత్తగా కట్టిన ఇండ్లను యాప్ ద్వారా ప్రభుత్వం పరిశీలించి ఇంటికి దశల వారీగా మొత్తం ఐదు లక్షలు ప్రభుత్వం ఇస్తుంది అన్నారు. కొత్తగా ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే వారు ఎవరైనా మిమ్ములను ఎవరైనా డబ్బులు అడుగుతే నాకు నేరుగా ఫోన్ చేయాలని ఎవరికి కూడా ఒక్క రూపాయి కూడా లంచం ఇవ్వకూడదని ఎమ్మెల్యే పకడ్బందీగా పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో ఓదెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూలప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి,డైరెక్టర్ బొంగోని శ్రీనివాస్, నీర్ల శ్రీనివాస్, అక్కం రమేష్, రంగు శంకర్, చొక్కారావు, సమ్మి రెడ్డి, అరెల్లి శివాజీ గౌడ్,అశోక్,నంద్రా తిరుపతి, జీల తిరుపతి, ఐలయ్య, కుమార్ మరియు మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు మరియు ప్రజాప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్ధ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ అన్నపూర్ణ సహిత కాశీ విశ్వేశ్వర ఆలయంలో శివపార్వతుల కళ్యాణం.

**విశిష్ట అతిథిగా పాల్గొన్న బ్రహ్మశ్రీ మాధవానంద సరస్వతీ స్వామి**

**ముఖ్యఅతిథిగా పాల్గొని అభిషేకం నిర్వహించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**







**వికారాబాద్, మార్చి 05,అక్షరం న్యూస్ :**
గత మూడు రోజులుగా వికారాబాద్ మున్సిపల్ లోని న్యూ గాంధీ గంజ్ లో శ్రీ అన్నపూర్ణ సహిత కాశీ విశ్వేశ్వర ఆలయంలో వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, ఆలయ ధర్మకర్త శ అర్ధ.సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. చివరిరోజు బుధవారం ఆలయంలోసహస్ర కళశఆ భిషేకం,,, అలంకారం, శివపార్వతుల కళ్యాణం, నిర్వహించారు. పూజ కార్యక్రమనికి విశిష్ట అతిథిగా బ్రహ్మ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి, అదేవిదంగా ముఖ్య అతిథిగా తెలంగాణ శాసనసభ సభాపతి గడ్డం. ప్రసాద్ కుమార్ విచ్చేసి శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఎస్టీ క్రీడా పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు సమర్పించాలి

**... జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి డి.జనార్ధన్**



**పెద్దపల్లి ప్రతినిధి, మార్చి -05 అక్షరం న్యూస్**
ఎస్టీ క్రీడా పాఠశాలలో 5వ తరగతి ప్రవేశాలకు ఆసక్తి కలిగిన గిరిజన విద్యార్థిని విద్యార్థులు దరఖాస్తులు సమర్పించాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి డి.జనార్ధన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వాటర్ స్పోర్ట్స్ అకాడమీ బోయినపల్లి, మోడల్ స్పోర్ట్స్ పాఠశాల జాతర్ల, కిన్నెరసాని బాలుర పాఠశాల, ఉట్నూరు బాలుర పాఠశాల, కొత్తగూడెం బాలుర పాఠశాల, ఆసిఫాబాద్ బాలికల పాఠశాల, కాచినపల్లి బాలికల పాఠశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఐదవ తరగతిలో ప్రవేశాల కొరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు ఆగస్టు 31 2025 నాటికి 90 నుంచి 11 సంవత్సరాల లోపు వయసు ఉండాలని, ఎంపిక జిల్లా స్థాయి కమిటీ ద్వారా దేహ దారుఢ్య పరీక్షల నంతరం చేయబడుతుందని అన్నారు ఆసక్తి , అర్హత గల గిరిజన బాలబాలికలు తమ దరఖాస్తులను జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కరీంనగర్ కార్యాలయంలో పని వేళలో సమర్పించాలని, ఇతర వివరాలకు 8686451313 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మోడల్ అంగన్వాడిలో ముందస్తుగా మహిళా దినోత్సవ వేడుకలు

**హాజరైన అంతర్గాం తాసిల్దార్ తూము రవీందర్ పటేల్ పిడి వేణుగోపాలరావు**



**పెద్దపల్లి టౌన్ మార్చి 05 అక్షరం న్యూస్**
పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మురుమూరు గ్రామంలోని మాడల్ అంగన్వాడి కేంద్రంలో సిడిపిఓ అలేఖ్య పటేల్ ఆదేశానుసారం పిడి వేణుగోపాల్ రావు అధ్యక్షతన టీచర్ పెంద్యాల విమల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ముందస్తుగా మహిళా దినోత్సవం జరుపుకోవడం జరిగిందని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంతర్గాం తాసిల్దార్ తూమ్ రవీందర్ పటేల్ హాజరు కావడం జరిగిందని టీచర్ పెంద్యాల విమల తెలిపారు ఈసందర్భంగా టీచర్ పెంద్యాల విమల మాట్లాడుతూ ప్రతి ఏటా సాంప్రదాయ పద్ధతి గా మహిళా దినోత్సవాన్ని మా అంగన్వాడి కేంద్రంలో నిర్వహించుకోవడం జరుగుతుందని దీనిలో భాగంగానే గర్భిణీ బాలింతలకు పోటీలను నిర్వహించి పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ముఖ్య అతిథిగా వచ్చినటువంటి పిడి వేణుగోపాలరావు అంతర్గం తాసిల్దార్ తూము రవీందర్ పటేల్ సిడిపిఓ అలేఖ్య పటేల్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరిగిందన్నారు అనంతరం గర్భిణీ బాలింతలకు శ్రీమంతాలు శాలువలతో సన్మానం ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించడం నిర్వహించడం జరిగిందని టీచర్ పెంద్యాల విమల తెలిపారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా పిడి వేణుగోపాలరావు సిడిపిఓ అలేఖ్య పటేల్ అంతర్గం తాసిల్దార్ తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు తుమూ రవీందర్ పటేల్ అనిల్ పంచాయతీ కార్యదర్శి కమల ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ లీల ఐసిడిఎస్ సిబ్బంది అంగన్వాడి టీచర్లు ఏఎన్ఎం లు అన్నపూర్ణ శిరీష ఆశ వర్కర్లు కమిటీ సభ్యులు ప్రీ స్కూల్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ హెల్త్ గెజిటెడ్ అసోసియేషన్ డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ



**పెద్దపల్లి టౌన్ మార్చి 05 అక్షరం న్యూస్**
పెద్దపల్లి జిల్లా డిఎంహెచ్ఓ ఆఫీస్ నందు మన మెడికల్ అండ్ హెల్త్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ డైరీ మరియు క్యాలెండర్ 2025 డిఎంహెచ్ఓ డాక్టర్ అన్న ప్రసన్నకుమారితో బుధవారం రోజున ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లాప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ శ్రీరామ్ మరియు డాక్టర్ వాణిశ్రీ డాక్టర్ సుధాకర్ రెడ్డి డాక్టర్ రాజమౌళి మరియు రాష్ట్ర శాఖ నుండి ముఖ్యఅతిథిగా వచ్చినటువంటి శ్రీ బి దేవి సింగ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మరియు నూతనంగా ఎన్నికైనటువంటి జిల్లా అధ్యక్షులు ఉమామహేశ్వర్ మరియు ప్రధాన కార్యదర్శి భరత్ కుమార్ మరియు తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యులు ఎస్ వెంకటేశ్వర్లు కే రమేష్ బి సాలమ్మ దయామణి కలిముద్దీన్ సువార్త సరస్వతి షీలా రాణి మరియు సభ్యులు అందరూ పాల్గొనడం జరిగింది

## గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు కొత్తగడి రెసిడెన్షియల్ హాస్టల్‌ను సందర్శించిన వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్

**ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన విద్యార్థికి అండగా ఉంటాం : వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్ .**





**వికారాబాద్, మార్చి 03,అక్షరం న్యూస్**
వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని కొత్తగడి సాంఘిక సంక్షేమ బాలికల హాస్టల్ లో టీచర్ వేదింపులు భరించలేక పదవ తరగతి విద్యార్థిని ఆత్మహత్య ప్రయత్నం చేసుకుందని లితెలంగాణ రాష్ట్ర గౌరవ శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్‌లి దృష్టికి రావడం జరిగింది. అందుకు వెంటనే స్పందించిన ఆయన విద్యార్థిని పరిస్థితి ఎలా ఉంది, ఆత్మహత్యా ప్రయత్నం చేసుకోవడానికి గల కారణాలు ఏంటి అని వెంటనే తెలుసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే హాస్టల్ దగ్గర విద్యార్థిని తల్లిదండ్రులు ధర్నా చేస్తున్నారని తెలియడంతో స్పీకర్ ఆదేశాల మేరకు సంఘటన స్థలానికి వెళ్ళిన లివికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్ విద్యార్థినితో మాట్లాడి ఏం జరిగిందో అడిగి తెలుసుకున్నారు.

అలాగే పాఠశాల ప్రిన్సిపల్ తో మాట్లాడి జరిగిన సంఘటనపై ఆరా తీయడం జరిగింది. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ స్వయంగా విద్యార్థినితో ఫోన్లో మాట్లాడి మీకు నేను అండగా ఉంటానని, ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకొని బాధ్యులను శిక్షిస్తుందని భరోసా ఇచ్చారు.

## విద్యార్థి జీవితం నుండే నైతిక విలువలు పెంపొందించుకోవాలి

**-మోటివేషనల్ స్పీకర్ మేడికొండ వెంకటేష్**



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/మార్చి05/అక్షరం న్యూస్:-**
మండల పరిధిలోవిద్యార్థి జీవితం నుండే పిల్లలు నైతిక విలువలను పెంపొందించుకోవాలని అన్నారు. బుధవారం అయిజ మండల పరిధిలోని భూంపురం జడ్.పి.హెచ్.ఎస్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆయన ప్రేరణా తరగతులు నిర్వహించారు. పాఠశాల సీనియర్ ఉపాధ్యాయుడు భీమేశ్వర్ రెడ్డి ఆహ్వానం మేరకు పాఠశాలలో చదివే విద్యార్థులకు నైతిక అంశాలతో పాటు, చదువు ప్రాముఖ్యత గురించి వివరించటం జరిగింది

## జిల్లాలో నేషనల్ హైవే పలు ప్రాజెక్టులో భూములు కోల్పోతున్న రైతుల సమ్మతితో భూసేకరణ అవార్డు పాస్ చేయాలి

**వివాదాల్లో ఉన్న భూములకు నష్టపరిహారం కోర్టులో జమచేసి భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి**

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.**





**వికారాబాద్, మార్చి, 05,అక్షరం న్యూస్ :**
వికారాబాద్ జిల్లాలో నేషనల్ హైవె, పలు ప్రాజెక్టుల భూసేకరణకు సంబంధించి సంబంధిత అధికారులతో బుధవారం కలెక్టర్ ప్రతీక్ జైన్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నేషనల్ హైవే తో పాటుగా,పలు ప్రాజెక్టుల కోసం భూములు కోల్పోతున్న రైతుల సమ్మతి తో త్వరితగతిన భూ సేకరణ అవార్డు పాస్ చేయాలనీ ఆదేశించారు వివాదములో గల భూములకు సంబంధించి నష్ట పరిహారం ఆయా కోర్టు లలో డిపాజిట్ చేసి భూ సేకరణ ప్రాసెస్ పూర్తి చేసి ఆయా ప్రాజెక్టుల పనులు చేపట్ట వలసిందిగా సంబంధిత అధికారులను కోరారు.ఈ సమావేశం లో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, ఇంజనీర్లు ,సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు

## నేత్రదానం మహా గొప్ప దానం ఎమ్మెల్యే



**ఓదెల/ పెద్దపల్లి మార్చ్ 05(అక్షరం న్యూస్)**
ఓదెల గ్రామానికి చెందిననేత్రదాత గోపతి లింగయ్యసంస్మరణ సభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఈ సందర్భంగా నేత్రదాత కుటుంబ సభ్యులకు సదా ఆశయ ఫౌండేషన్ జ్ఞాపికను అందించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ నేత్రదానం అనేది ఒక గొప్ప వరం లాంటిదని ఆ నేత్రదానం చేసిన వ్యక్తికి అభినందనలు తెలియజేస్తూ నేత్రదాత కుటుంబ సభ్యులకు ప్రత్యేక శుభాకాంక్షలు అన్నారు నేత్రదాత లింగయ్యకుటుంబ సభ్యులు భార్య మధురమ్మ కొడుకులు కోడండ్లు తిరుపతి-లావణ్య.మహేందర్ భాగ్య.రమేష్ -స్రవంతిలకు జ్ఞాపిక అందజేసి అభినందనలు ధన్యవాదాలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో క్యాతంమల్లేశం, ఆకుల మహేందర్ మండల అధ్యక్షులు ప్రేమ్ సాగర్ రెడ్డి చీకట్ల.మొండయ్య.నాగపురి రవి బోడు కుంటి.చిన్న.స్వామి గొర్ల శ్రీనివాస్ బోడ కుంటి.శంకర్ అల్లం సతీష్. గడిగొప్పుల సంతోష్ పాల్గొన్నారు.సమాజహితం కోరి నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ,ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి ,గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్ ప్రచార కార్యదర్శి వాసు అభినందనలు తెలిపారు.

## పేకాట స్థావరం పై ఉక్కు పాదం మోపుతున్న పోత్కపల్లి పోలీసులు



**ఓదెల/పెద్దపల్లి మార్చ్ 05(అక్షరం న్యూస్)**
పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కనగర్థి గ్రామ శివారు పరిసర ప్రాంతం లో కొంతమంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారని సమాచారం పై పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ మరియు పోలీసు సిబ్బంది కలిసి రైడ్ చేసి 07 వ్యక్తులను అదుపులోకి తీసుకొని పేకాట రాయుళ్ల దగ్గర నుండి 4400/- రూపాయలు, 06 మొబైల్ ఫోన్లు మరియు పేక పత్తలు స్వాధీనం చేసుకోవడం జరిగిందని పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ అన్నారు మీరు ఇరువురిపై కేసు నమోదు చేయడం జరిగిందని అన్నారు పేకాట ఆడుతున్నా వ్యక్తుల వివరాలు రాధండి శంకరయ్య చేరుకుతోట శ్రీనివాస్ ఇట్యాల కనుకయ్య వడ్లకుంట రాజు సంధాని పెండెం వెంకయ్య దున్నపో తుల అనిల్ పై అందరిదీ కనగర్తీ గ్రామం గుర్తించడం జరిగిందని అన్నారు గ్రామాలలో పేకాట, కోడి పందాలు ఆన్లైన్ బెట్టింగులు, క్రికెట్ బెట్టింగ్,బహిరంగ ప్రదేశంలో జూదం,మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే పోత్కపల్లి ఎస్ఐ గారి నెంబర్ 8712656514, కు సమాచారం అందించాలని సూచించారు.చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన ఎంతటి వారినైనా చట్టప్రకారం శిక్షించడం జరుగుతుందని ఎస్ఐ గారు హెచ్చరించినారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. . ఇట్టి రైడ్ లో పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ తో పాటు, రత్నాకర్ ఏ ఎస్ ఐ, కిషన్ హెడ్ కానిస్టేబుల్ , కానిస్టేబుల్స్ అశోక్, రమేష్ లు పాల్గొన్నారు.

## దేవాలయాలలో చోరీకి పాల్పడుతున్నా దొంగ అరెస్ట్

### - రిమాండ్‌కు తరలింపు




**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మార్చి -05(అక్షరం న్యూస్ )ముస్తాబాద్**
మండలం లోని పలు గ్రామాలలో ని దేవాలయల తాళం పగల కొట్టి హుండీ కొల్లాకొట్టి దొంగతనాలకు పాల్పడుతున్న దొంగను ముస్తాబాద్ పోలీసులు అరెస్ట చేసి రిమాండ్‌కు తరలించారు. ముస్తాబాద్ ఎస్ ఐ చిందం గణేష్ఒక ప్రకటనలో వివరాలు వెల్లడించారు ముస్తాబాద్ మండలం తెర్లమద్ది గ్రామానికి చెందిన మామిండ్ల ఆంజనేయులు ఏ అంజి అనే వ్యక్తి ఇటీవల మొర్రాయిపల్లి, గూడూరు గ్రామాలలో ఉన్న ఆలయ తాళాలు పగలగొట్టి నగదుతోపాటు పలు వస్తువులను దొంగతనం చేసి అమ్ముకొని,జల్సాలకు అలవాటు పడి తమ కోరికలను తీర్చుకునేందుకు దొంగతనాలు చేయడం మొదలుపెట్టాడు . బుధవారం ఉదయం మండల శివారులోని ఎం ఎం ఆర్ గార్డెన్ వద్ద అదుపులోకి తీసుకుని విచారించగా నేరం ఒప్పుకోవడం తో అతడిని రిమాండ్ కు తరలించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

## రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలి సీఐ నరేష్



**మద్నూర్ /మార్చ్ 05 (అక్షరం న్యూస్ -కామారెడ్డి )**
మద్నూర్ మండల పలు గ్రామాల రోడ్డులు , జాతీయ రహదారిపై ప్రమాదాలు సంబవిస్తున్న స్థలాలను బిచ్కుంద సీఐ నరేష్, తహసీల్దార్ ముజిబ్, ఆర్టీఓ రజని, మద్నూర్ ఎస్సై విజయ్ కొండా ప్రమాద స్థలాలను పర్శీలించారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా పోలీస్ సిబ్బంది, రవాణా శాఖ సిబ్బంది పలు సూచనలు, సలహాలు, రోడ్డు నిబంధనలు పాటించాలని మండల ప్రజలకు అవగాన కల్పించి వారి సురక్షిత ప్రయాణం కు శ్రీకారం చేపట్టడం జరిగింది. ఎవరి ఒకరి నిర్లక్ష్యం మూలంగా ప్రజల యొక్క ప్రాణాలు కోల్పోతున్న విషయాన్నీ తెలియజేశారు. కొన్ని రోడ్ల వద్ద తరుచుగా ప్రమాదాలు సంబవిస్తున్న విషయాన్నీ పర్శిలించి సూచిక బోర్డులు పెట్టి ప్రమాదాలు సంబవించకుండా ప్రజలకు అవగాన కల్పించడం జరుగుతుందని తెలిపారు. జాతీయ రహదారి సిబ్బందితో కలిసి రోడ్డు ప్రమాదాలు, సంఘటనలు జరుగకుండా దృష్టి పెట్టడం జరుగుతుందని తెలిపారు.

# విషాద యాత్రగా మారిన విహార యాత్ర..

### కేరళ రాష్ట్రం పున్నమడలో హౌస్‌బోట్ నుండి పడి, ముస్తాబాద్ బిటెక్ విద్యార్థి దుర్మరణం..

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మార్చి -05(అక్షరం న్యూస్ )**



విద్యార్థుల బృందం విహార యాత్ర విషాద యాత్రగా మారి ఓ యువకుడి ప్రాణం పోయింది. విహారయాత్ర విషాదయాత్రగా మిగిలింది.వివరల్లోకి వెళ్తే రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రనికి చెందిన , హైదరాబాద్ పట్టణంలో బీటెక్ ఫైనల్ ఇయర్ విద్యార్థి, ముత్యాల దేవేందర్- శారద దంపతుల ఏకైక సంతానం సాయిచరణ్ (21) హైదరాబాద్ లోని ఒక కళాశాలలో బి -టేక్ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. కళాశాల కు చెందిన స్నేహితులతో సోమవారం ఉదయం కేరళ రాష్ట్రం పున్నమడ వెళ్లారు అక్కడ ప్రారంభ స్థానం నుండి పడి మునిగిపోయి, మృతి చెందాడు. విహారయాత్రలో భాగంగా ఎనిమిది మంది సహచర బి-టెక్ విద్యార్థులతో సాయిచరణ్ అలప్పుజ చేరుకున్నాడు. పున్నమడ జెట్టీ తూర్పు వైపున ఆపి ఉంచిన హౌస్‌బోట్ నుండి ఆ యువకుడు గట్టులో పడిపోయాడని . సోమవారం తెల్లవారుజామున 3 గంటలకు సాయిచరణ్ లేడని స్నేహితులు గమనించారు. అలప్పుజ నుండి అగ్నిమాపక దళం స్కూబా బృందం నిర్వహించిన శోధనలో మృతదేహాన్ని వెలికితీశారు. ఈ ఘటనపై అక్కడి పోలీసులు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేపట్టారు. సహచర విద్యార్థులను అదుపులోకి తీసుకొని విచారణ జరిపారు. మృతుని శవం పోస్టుమార్టం అనంతరము బుధవారం స్వగ్రామం ముస్తాబాద్ కు తరలించి, అంత్యక్రి యలు నిర్వహించారు. కుటుంబ సభ్యులు, బంధువుల రోదనలు మిన్న ంటాయి.. ఈ ఘటన ముస్తాబాద్ మండలంలో తీవ్ర విషాదాన్ని నింపింది. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, బాధిత కుటుంబాన్ని పరామర్శించి సంతాపాన్ని వ్యక్తపరిచి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. మృతుని అంతిమ వీడ్కోలులో ప్రభుత్వ విప్



తో పాటు కాంగ్రెస్ పార్లమెంటు కో కన్వీనర్ కనమేని చక్రధర్ రెడ్డి, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి కాంగ్రెస్ , పట్టణ అధ్యక్షుడు గజ్జల రాజు, నాయకులు శ్రీనివాస్ గౌడ్, ప్రశాంత్, భాను, నరేష్, మాజీ ఎంపీపీలు జనగామ శరత్ రావు , అక్కరాజు శ్రీనివాస్, సెస్ మాజీ డైరెక్టర్ ఏనుగు విజయ రామారావు, నాయకులు సర్వర్ పాష, స్నేహితులు, బంధువులు పాల్గొన్నారు..

# భూ సేకరణ ఉపసంహరించుకునే వరకు మా పోరాటం ఆగదు

**- మేడిపల్లి బాధిత రైతులు**

**- నాయబ్ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేత**

**రామగిరి( పెద్దపెల్లి జిల్లా) మార్చ్ 05 అక్షరం న్యూస్:**
రాష్ట్ర ప్రభుత్వం మేడిపల్లి భూముల సేకరణ ఉపసంహరించుకునే వరకు తమ పోరాటం ఆగదని మేడిపల్లి బాధిత రైతులు తేల్చి చెప్పారు. పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ జారీ చేసిన నోటీసులో 60 రోజుల లోపు గ్రామ రైతులు తమ అభ్యంతరాలను తెలుపగలరని పేర్కొన్నారు. కానీ మేడిపల్లి రైతులు భూములు ఇవ్వడానికి సిద్ధంగా లేమని ఈ యొక్క ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు మేము భూములు ఇవ్వబోమని వెంటనే ఈ చర్యను ఉపసంహరించుకోవాలని పలుమార్లు జిల్లా కలెక్టర్ కి, మంథని ఆర్డిఓ కి మరియు రామగిరి ఎమ్మార్వో కి పలుమార్లు వినతి పత్రం ఇచ్చిన వారి నుండి ఇప్పటివరకు ఎలాంటి జవాబు రావడం లేదు. ఇకనైనా అది కారుల నుండి జవాబు రాక పోతే ఈ రెండు రోజుల్లో పెద్ద ఎత్తున నిరాహార దీక్షలు చేపడ తామని రైతులు హెచ్చరించారు. మరి ఒకసారి ముందస్తు కార్యాచరణలో భాగంగా రామగిరి తహసిల్దార్ కార్యాలయంలో నాయబ్ తాసిల్దార్ కి మేడిపల్లి రైతులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రామగిరి మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్, రత్నాపూర్ మాజీ ఎంపీటీసీ ధర్మల సంపత్, రత్నాపూర్ మాజీ వార్డు సభ్యులు చామంతి- కృష్ణ, మరియు గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.



## అటవి(అధికారులు).. ఉన్నట్టా..? లేనట్టా..?

### - పినపాకలో ఏం జరుగుతోంది..??

-అటవి నుంచి కలప పోతున్న పట్టించుకోని అధికారులు.

**- సంవత్సర కాలంగా అవినీతిని మూట కట్టుకుంటున్న ఆ శాఖ...**

**- అటవీ శాఖ అధికారుల పని తీరు పై పలువురు విమర్శలు.**

**-ఉన్నత స్థాయి అధికారులు దృష్టి సారిస్తే అనేక నిజాలు వెలుగులోకి...**

**భద్రాద్రికొత్తగూడెం, పినపాక,మార్చి05(అక్షరం న్యూస్):**
అడవిని కంటికి రెప్పలా కాపాడ వలసిన కొందరు అటవీశాఖ అధికారులు దళారులకు అమ్ముడు పోయి అడవిలోని సంపదను దోచేస్తున్నారు. కంచ చేను ను మేస్తున్న చందంగా పినపాక మండల ంలో కొంతకాలంగా ఈ తతంగం కొనసాగుతున్నప్పటికీ పై అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తూ ఉండడం తో అడవి లోని విలువైన వృక్షాలను నరికి పలు కార్యక్రమాలకు ఉపయోగిస్తున్న ట్లు ప్రముఖులు బహిరంగ ంగానే చర్చించుకుం టున్నారు. నిరంతరం పర్యవేక్షణలో ఉండి అటవీ నుండి సంపద తరలిపోకుండా కాపాడవలసిన వారు కొందరు అక్రమార్కులతో కుమ్మక్కై అటవి సంపదను దోచేస్తున్నారు. పుష్ప2 సినిమా తరహాలో రవాణా జరుగుతున్న ప్పటికీ తమకేమీ పట్టనట్లుగా మొద్దు నిద్రలో సంబంధిత స్థానిక ఫారెస్ట్ అధికారులు ఉన్నారు అనవచ్చు.. అడవిలోని సంపద ఆమాంతంగా తరలిపోతున్నప్పటికీ ఆ శాఖలో పనిచేస్తున్న సంబంధిత అధికారులు లోపాయి కార ఒప్పందాలకు లోబడి అడవిని అమ్మకానికి పెట్టే విధంగా వ్యవహరిస్తున్నారా ..?అనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి.ఆ తర్వాత మేల్కొని హడావుడిగా ఫైన్ వేస్తామంటూ ప్లాన్ బి అమలు చేస్తూ పలువురిని బేరసారాలు ఆడుతూ వేధిస్తున్నారని సమాచారం.






**- అటవీ శాఖలో ఏం జరుగుతుంది.....**

బయ్యారం అటవీశాఖ కార్యాలయం అంటేనే అక్రమార్కుల గుండెల్లో వణుకు పుడుతోంది వేటగాళ్లను తమదైన శైలిలో వేటాడిన ఆఫీసర్స్ పనిచేసిన కార్యాలయం అది కనిసం అడవినుండి కంక పుల్ల తేవాలన్న వొణుకు పుట్టేది.వుడతను పట్టిన సరే కేసు పెట్టి బొక్కలో పెట్టీ పడేసేవారు మరి వేటగాళ్లు కలప రవాణాను నిర్మూలించడంలో 100 శాతం బయ్యారం రేంజ్ అధికారులు అహర్నిశలు శ్రమించారు.నిజాయితీకి నిలువత్తు రూపం మన బయ్యారం అటవి శాఖ అధికారులు అనే పేరు కుడా ఉంది. కానీ అదంతా గతం ఇప్పుడు ఆ శాఖలో కొందరు అక్రమార్కులతో చేతులు కలిపి అందిన కాడికి దోచుకుందామనే లక్ష్యంతో బయ్యారం అటవి శాఖ ఆ రేంజ్ పరిధిలోని ప్రాంతాల నుండి ట్రాక్టర్లు, ఎడ్లబండ్ల ద్వారా పెద్ద ఎత్తున అడవిలోని వృక్షాలను ఆ గొడ్డలి వేటితో నేలకు ఒరిగిన అనంతరం వాటిని ఒక వద్దకు చేర్చి గోదావరి ప్రాంతంలో వ్యాపారాలు చేస్తున్నటువంటి వారికి పలు మార్గాల ద్వారా చేరవేసే వ్యవహారం కొద్ది రోజులుగా కొనసాగుతుంది. ఇదంతా రావిగూడెం, సాంబాయిగూడెం గోదావరి పరిసర ప్రాంతాల్లో జరుగుతుందని ఇదంతా సంబంధిత శాఖ అధికారులకు తెలిసే జరుగుతుందని ప్రముఖులు చర్చించుకుంటున్నారు . మొన్నటికి మొన్న గోదావరిలో భారీ ఎత్తున టేకు కలపను సీజ్ చేశారు. సాయంత్రం సీజ్ చేస్తే పుష్ప సినిమా తరహాలో ఉదయానికి ఆ కలప మొత్తం మాయమైంది. ఈ తతంగమంతా చూస్తుంటే అసలు అటవీశాఖ అధికారులు ఉన్నట్టా ..?లేనట్టా ..?అని ముక్కున వేలేసుకునే పరిస్థితి వచ్చిందని బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనాప్పటికీ పై అధికారులు స్పందించి అటవి సంపదను కాపాడాలని కోరుకుంటున్నారు.

## నిరుపేద యువతి వివాహానికి పుస్తె మట్టెలు అందించిన పెద్దపల్లి లయన్స్ క్లబ్

**-రూ.50 వేల విలువ చేసే పుస్తె మట్టెలు, చీరలు అందచేత**



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చ్ 05 అక్షరం న్యూస్:**
రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద యువతీ కట్టెకోల సాన్వి (రవళి) వివాహం గురువారం జరుగుతుండగా లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి ఆధ్వర్యంలో బుధవారం రూ.50వేలు విలువ చేసే రాత్రి పుస్తె మట్టెలు, పెళ్లి బట్టలు, వంట పాత్రలు అందచేశారు. రత్నపూర్ గ్రామ మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమపీవీరావు రవళి పరిస్థితి ని వివరించి పెళ్ళికి సహాయం చేయాల్సిందిగా పెద్దపల్లి లయన్స్ క్లబ్ దృష్టికి తీసుకువచ్చారు. పేదింటి అమ్మాయి తల్లి కూలీ పనిచేస్తు చదివించి పెళ్లి చేయాలనీ ఇబ్బందులు పడుతు సమాజం లోని దాతల సహాయం కోరడంతో లయన్స్ క్లబ్ పెద్దపల్లి వారు తమ ఉదారతను చాటుకొని ముందుకు వచ్చారు. ఈ విషయంలో వెంటనే స్పందించిన పెద్దపల్లి లయన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో రూ.50 వేలు సేకరించి పుస్తె మట్టలు, కనకదుర్గ షాపింగ్ వారి సహకారంతో పెళ్లి బట్టలు, వంటపాత్రలను అందచేశారు. లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి ఇప్పటివరకు అనేకమంది నిరుపేదల పెళ్లిళ్లకు సహాయం చేసింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి ప్రెసిడెంట్ లయన్ వేల్పుల రమేష్, సెక్రటరీ లయన్ బోడకుంట రామ్ కిషన్, రత్నపూర్ మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు, మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి, క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ లయన్ సాదుల వెంకటేశ్వర్లు, సీనియర్ సభ్యులు లయన్ బెల్లంకొండ జయపాల్ రెడ్డి, లయన్ కావేటి రాజగోపాల్, లయన్ నల్ల రాజేందర్, లయన్ జక్కుల సాయిలు, సెంటినరి కాలనీ క్లబ్ ప్రెసిడెంట్ ముల్మారి శ్రీనివాస్, పూజారి సౌమిత్రి కృష్ణ, మాజీ వార్డు సభ్యులు కొవ్వూరి సురేష్, కొప్పుల రవీందర్ రావు, పానగంటి వీరేశం,సందవేన కుమార్, మేకల మారుతీ, అసం తిరుపతి, జక్కుల ఆశాలు, ధర్ముల సంజీవ్ కుమార్, కొండు వేణు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన - సోలం వెంకన్న



**మహబూబాబాద్ జిల్లా/ కొత్త గూడ/ మార్చి 5(అక్షరం న్యూస్)**
కొత్త గూడ మండలం లోని తాటివారివేంపల్లి ఇదే గ్రామానికి చెందిన వజ్జ ఎల్లయ్య అనే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇటీవల అనారోగ్య కారణాలతో మరణించినాడు తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ల మంత్రివర్యులు డా,,ధనసరి అనసూయ సీతక్క గారి ఆదేశాల మేరకు ఈరోజు వారి దశదినకర్మలో పాల్గొన్న మండల పార్టీ సీనియర్ నాయకులు సోలం వెంకన్న గారు వారి కుటుంబ సభ్యులకు తన వంతు సహాయంగా 3,400 రూపాయలు ఆర్థిక సాయం చేశారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని వారికి ధైర్యం చెప్పారు ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు తాటి వసంత రమణయ్య గ్రామ పార్టీ నాయకులు రాసూరి సుగుణ తాటి కోమ్మయ్య, గుగులోతు బీమా బీరం తిరుమలేష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఫలించిన హరీశ్‌రావు కృషి.. రంగనాయక సాగర్‌కు నీటి ఎత్తిపోతలు ప్రారంభం

ఓ వైపు ఎండిపోతున్న పంటలు%"% మరోవైపు రంగనాయకసాగర్‌లో అడుగంటుతున్న జలాలు" ఈ పరిస్థితిని చూసి దిగాలుగా ఉన్న సిద్దిపేట నియోజకవర్గ రైతుల పక్షాన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు చేసిన ప్రయత్నం ఫలించింది. మిడ్ మానేరు నుంచి అన్నపూర్ణ రిజర్వాయర్ మీదుగా రంగనాయకసాగర్ రిజర్వాయర్‌లోకి తక్షణమే నీటిని ఎత్తిపోయాలని హరీశ్ రావు ఇటీవల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి లేఖ రాశారు. ఆ లేఖకు స్పందన లేకపోవడంతో ఫోన్ చేసి మాట్లాడారు. రైతుల కష్టాల గురించి క్షుణ్ణంగా చర్చించారు. వెంటనే నీరు ఎత్తిపోయకుంటే 50 వేల ఎకరాల్లో పంట ఎండిపోతుందని.. రైతులంతా తీవ్రస్థాయిలో నష్టపోతారని.. క్షేత్రస్థాయిలో ఉన్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. యాసంగి పంట చేతికొచ్చేదాకా సాగునీటిని అందుబాటులో ఉంచాలని.. గడిచిన నాలుగేళ్ల పాటు సాగునీరు అందించిన తీరును వివరించారు. కనీసం 1టీఎంసీ నీటిని ఎత్తిపోయాలని కోరారు. ఈ క్రమంలోనే ఈ రోజు ఉదయం అన్నపూర్ణ రిజర్వాయర్ నుంచి రంగనాయక సాగర్‌లోకి గోదావరి జలాలు ఎత్తిపోయడం ప్రారంభించారు. ఇదిలా ఉంటే కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని.. ఎందుకూ పనికిరాదని విమర్శలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వమే నేడు ఇదే కాళేశ్వరం ప్రాజెక్టులోని అంతర్భాగాలైన అన్నపూర్ణ, రంగనాయకసాగర్ రిజర్వాయర్ల ద్వారా గోదావరి జలాలను ఎత్తిపోస్తూ పంటలకు నీరందిస్తున్నారనే చర్చ జరుగుతున్నది.

ఇప్పటికైనా కేసీఆర్ గొప్పతనం కాంగ్రెస్‌కు అర్థం కావాలి : హరీశ్‌రావు

కేసీఆర్ కృషి ఫలితం.. సీతారామా ప్రాజెక్టు, నెర్రెలు బాసిన సాగర్ ఆయకట్టుకు గోదావరి జలాలు అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తెలిపారు. నాడు సీతారామ ప్రాజెక్టును వ్యతిరేకించిన కాంగ్రెస్.. అప్పట్లో అనుమతులు రాకుండా కోర్టుల్లో కేసులు వేశారని అన్నారు. కానీ నేడు కాంగ్రెస్ మంత్రులు, నాయకులు మాత్రం గోదావరి జలాల వద్ద ఫోటోలకు ఫోజులిస్తున్నారని విమర్శించారు. తిట్టడం తప్ప.. కట్టడం రాని కాంగ్రెస్‌కు, కేసీఆర్ గొప్పతనం ఇప్పటికైనా అర్థం కావాలని అన్నారు. ఈ ప్రాజెక్టుతో ఒక్క ఎకరాకు నీరు రాదు అన్నోళ్ళు, ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు.

కృష్ణా జలాల్లో తెలంగాణ నీటి హక్కులను కాపాడలేని కాంగ్రెస్ చేతగానితనం వల్ల సాగర్ ఆయకట్టుకు కరువు వచ్చిందని హరీశ్‌రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత వల్ల రోజుకు పదివేల క్యూసెక్కుల కృష్ణ జలాలను ఆంధ్ర తరలించుకుపోతున్న పరిస్థితి అని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ తరుణంలో రైతులను ఆదుకునేందుకు ఏకైక మార్గం గోదావరి జలాలను ఒడిసి పట్టి, ఎత్తిపోయడమే అని తెలిపారు. దీన్ని ముందే అంచనా వేసిన నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టుకు రూపకల్పన చేశారని పేర్కొన్నారు.కేంద్రం కొర్రీలను, కాంగ్రెస్ పార్టీ కుట్రలను ఛేదించి వడివడిగా 90 శాతం పనులు పూర్తి చేశారని హరీశ్‌రావు తెలిపారు. ఇదే కాంగ్రెస్ నేతలు నాడు సీతారామ ప్రాజెక్టే వృథా అన్నారని.. అనుమతులు రాకుండా కోర్టుల్లో కేసులు వేయించారని చెప్పారు. కానీ కేసీఆర్ పట్టుబట్టి న్యాయపరమైన చిక్కులు తొలగించి, అత్యంత క్లిష్టమైన అటవీ పర్యావరణ అనుమతులు సాధించి సీతారామ ప్రాజెక్టును పూర్తి చేయించారని పేర్కొన్నారు. ఆ ఫలితమే నేడు కరువు కోరల్లో చిక్కుకున్న ఖమ్మం జిల్లా రైతులకు వరంగా మారిందన్నారు.



బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించి సిద్ధంగా ఉంచిన సీతారామ నుంచి గోదావరి జలాలను ఎత్తిపోస్తూ అక్కడ ఫోటోలకు మంత్రులు, నాయకులు ఫోజులు ఇస్తున్నారంటే అందుకు కేసీఆర్ ఏ కారణమని తెలిపారు.

ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల సాగు, తాగునీటి కష్టాలకు సీతారామ ఒక శాశ్వత పరిష్కార మార్గం అని హరీశ్‌రావు అన్నారు. ప్రత్యక్షంగా ఆరు లక్షల ఎనభై వేల ఎకరాలకు, పరోక్షంగా పది లక్షల ఎకరాలకు సీతారామ ద్వారా గోదావరి జలాలు అందించామని తెలిపారు. సీతారామ ద్వారా ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వలేదని నాడు ప్రతిపక్షంలో ఉండి ఇదే కాంగ్రెస్ నాయకులు విమర్శించారని గుర్తుచేశారు. 2023 డిసెంబర్ 7న రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొలువుదీరిందని.. అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టు మీద విషం చిమ్మారని పేర్కొన్నారు. వృథా ప్రాజెక్టు అన్నారని.. ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వలేదన్నారని.. డీపీఆర్ లేదని చెప్పారు.

ఒకే ఒక్కసారి మంత్రులు బృందం పర్యటించి, 2024 ఆగస్టు15వ తేదీన మూడు పంపు హౌసులను ఏకకాలం స్విచ్ ఆన్ చేసి ప్రాజెక్టును ప్రారంభించారని తెలిపారు. కేసీఆర్ మొక్కవోని దీక్షముందు కాంగ్రెస్ నేతల ఆరోపణలు పటాపంచలు అయిపోయారని హరీశ్‌రావు అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ కష్టం, నేడు సగౌరవంగా రైతుల ముంగిట నిలబడిందని.. 60 ఏండ్ల కాంగ్రెస్, టీడీపీ పాలనకు, పదేళ్ల బీఆర్ఎస్ పాలనకు తేడాను సుస్పష్టం చేసిందని చెప్పారు. అధికారం చేపట్టిన ఆరు నెలల్లోనే పది లక్షల ఎకరాలకు నీళ్లించే ప్రాజెక్టును ప్రారంభించారంటే%"% దాని వెనుక బీఆర్ఎస్ ప్రభుత్వ కృషి ఎంత ఉందో అర్థం చేసుకోవచ్చని తెలిపారు. ఓట్లు, సీట్లు, అధికారం శాశ్వతం కాదని, మనం చేసిన అభివృద్ధే శాశ్వతమని నమ్మే నాయకుడు కేసీఆర్ అని తెలిపారు. అలా నమ్మి నిర్మించినవే కాళేశ్వరం, సీతరామ ఎత్తిపోతల ప్రాజెక్టులు అని స్పష్టం చేశారు. ఈ తెలంగాణ రాష్ట్రం ఉన్నంత వరకు రైతాంగానికి జీవనాడులై బాసిలు ్లతాయని.. కేసీఆర్ కృషి దశదిశలా చాటుతాయని పేర్కొన్నారు.

## పవన్‌కల్యాణ్ కార్పొరేటర్‌కు ఎక్కువ.. ఎమ్మెల్యేకు తక్కువ



అమరావతి : జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడి యా సమావేశంలో మాట్లాడారు .పవన్ జీవితంలో ఒకేసారి ఎమ్మెల్యే అయ్యాడని, ఆయన తీరును చూస్తుంటే కార్పొరేటర్ (కు ఎక్కువ.. ఎమ్మెల్యే కు తక్కువ అంటూ వ్యాఖ్యనించారు. వైసీపీ హయాంలో చంద్రబాబుకు ప్రతిపక్ష హోదా ఇచ్చాం. టీడీపీ సభ్యులు ఐదుగురు పక్కన కూర్చుంటాం అన్నారని, 10 మంది టీడీపీ ఎమ్మెల్యేలను లాగేద్దాం అన్నారని, అయితే తాను వ్యతిరేకించి చంద్రబాబుకు ప్రతిపక్ష హోదా నేనే ఇచ్చానని స్పష్టం చేశారు.ఇంతమంది సభ్యులుంటేనే ప్రతిపక్ష హోదా అనేది ఎక్కడా లేదని పేర్కొన్నారు. ఎక్కడైనా ప్రభుత్వంలో అధికార పక్షం, ప్రతిపక్షం అనేవి రెండూ ఉంటాయని గుర్తు చేశారు. అధికారంలో ఉన్నప్పుడూ అధికార పక్షం, ప్రతిపక్షం రెండూ మీరే చేస్తే ఎలా అంటూ ప్రశ్నించారు.

## మరో తెలుగు తేజాన్ని బలిగొన్న అమెరికా.. దుండగుల కాల్పుల్లో రంగారెడ్డి జిల్లా వాసి మృతి



కేశంపేట, మార్చి 05: ఉన్నత చదువుల కోసం అగ్ర రాజ్యం అమెరికా వెళ్లి మరో తెలుగు విద్యార్థి బలయ్యాడు. దుండగుడు జరిపిన కాల్పుల్లో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు.వివరాల్లోకి వెళ్తే.. రంగారెడ్డి జిల్లా కేశంపేట మండల కేంద్రానికి చెందిన గంప రాఘవులు–రమాదేవి దంపతులకు కొడుకు ప్రవీణ్(27), కుమార్తె ఉన్నారు. కుమారుడు ప్రవీణ్ కొంతకాలం కిందట ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లాడు. అక్కడ విస్కాన్సిన్ మిల్వాంకిలో నివాసం ఉంటున్నాడు. అక్కడే యూనివర్సిటీలో ఎంఎస్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. ఖర్చుల కోసం ఓ స్టార్ హోటల్‌లో పార్ట్‌టైం జాబ్ చేస్తున్నాడు. ఇదిలా ఉంటే ప్రవీణ్ నివాసం ఉండే ఇంటికి సమీపంలోని బీచ్ దగ్గర తాజాగా ఓ దుండగుడు కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో గాయపడ్డ ప్రవీణ్ అక్కడికక్కడే మరణించారు.ప్రవీణ్ మరణవార్తను అతని స్నేహితులు ఇండియాలోని కుటుంబసభ్యులకు తెలియజేశారు. దీంతో అతని తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ప్రవీణ్ మృతితో కేశంపేట మండలంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## రాయలసీమ లిఫ్ట్ సక్రమమేనట పాలమూరు అక్రమమట!

**సీమ లిఫ్ట్ పాత ప్రాజెక్టే.. పర్యావరణ అనుమతి అవసరమే లేదు**

**నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌లో కౌంటర్ దాఖలు చేసిన ఏపీ ప్రభుత్వం**

**రేవంత్ సర్కారు తక్షణమే స్పందించాలి: పిటిషన్‌దారు**

**హైదరాబాద్:** రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై ఏపీ ప్రభుత్వం మొండి వైఖరి వీడటం లేదు. అది అక్రమ ప్రాజెక్టు కాదని, పాత ప్రాజెక్టేనని, దాని నిర్మాణానికి ఎలాంటి పర్యావరణ అనుమతి అవసరం లేదని ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే విజయానంద్ మంగళవారం నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటీ)లో కౌంటర్ దాఖలు చేశారు. తెలంగాణలోని పాలమూరు–రంగారెడ్డి, డిండి ప్రాజెక్టులకు అనుమతులు లేవని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ, పర్యావరణ అనుమతులు లేకుండా రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులను చేపడుతున్నారని తెలంగాణకు చెందిన గవినోళ్ల శ్రీనివాస్ ఎన్జీటీలో పిటిషన్ వేయడంతో ఏపీ సీఎస్ ఈ కౌంటర్ దాఖలు చేశారు. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం కృష్ణా బోర్డు, అపెక్స్ కౌన్సిల్ అనుమతి తర్వాతే కొత్త ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టాల్సి ఉన్నప్పటికీ ఏపీ సర్కారు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నది. శ్రీశైలం జలాశయం నుంచి రోజుకు 3 టీఎంసీల నీటిని ఎత్తిపోసే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణం కోసం 2020 మే 5న జీవో 203 జారీ చేసింది.

సీఎం రేవంత్‌రెడ్డి మౌనం..తెలంగాణపై ఏపీ ఎన్ని ఆరోపణలు చేస్తు న్నా, అక్రమంగా రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును నిర్మిస్తున్నా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నది. ఏపీ సీఎం చంద్రబాబు వైఖరిని ఎండగట్టాల్సిన రేవంత్‌రెడ్డి మౌనం వహించడంతో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణం కొనసాగుతూనే ఉన్నది. కేసీఆర్ హయాంలో ఈ ప్రాజెక్టు ని ర్మాణంపై తెలంగాణ ప్రభుత్వం తీవ్ర అభ్యంతరాలను వ్యక్తం చేసింది. ఆ ప్రాజెక్టు నిర్మాణంతో తెలంగాణ ప్రయోజనాలు దెబ్బతింటాయని పలుమార్లు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లింది. కానీ, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభు త్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యహరిస్తున్నది. పర్యావరణ అనుమతులు లేని రాయలసీమ ఎత్తిపోతల ప్రాజెక్టును నిర్మించొద్దని 2021 డిసెంబర్ 17న ఎన్జీటీ తీర్పు ఇవ్వడంతో ఏపీ ప్రభుత్వ ఆ పనులను తాత్కాలికంగా నిలిపివేసింది. కానీ, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభు త్వం అధికారంలోకి వచ్చాక సీఎం రేవంత్‌రెడ్డి ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకోకపోవడంతో ఏపీ సర్కారు వేగంగా ఆ ప్రాజెక్టును పూర్తి చేస్తోంది. దీంతో ఆ పనులను అడ్డుకోవాలని రేవంత్‌రెడ్డి సర్కారు కంటితుడుపు చర్యగా కేంద్రానికి, కేఆర్ఎంబీకి లేఖలు రాసి చేతులు దులుపుకున్నది.

## బ్యాంకు వేధింపులు..రైతు ఆత్మహత్యాయత్నం

**కాళ్ల మీద పడ్డా కనికరించని బ్యాంకు అధికారులు –తట్టుకోలేక పురుగుమందు తాగిన దివ్యాంగ రైతు వెంకన్న జిల్లా దవాఖానలో చావు బతుకుల మధ్య అన్నదాత**



నల్లగొండ: సహకార బ్యాంకు అధికారుల వేధింపులతో ఓ దివ్యాంగ రైతు ఆత్మహత్యకు యత్నించాడు. '27 ఏండ్ల కిందట మీ నాన్న తీసుకున్న రూ.40 వేల అప్పు ఇప్పుడు వడ్డీతో 1.68 లక్షలు అయ్యింది.. మీరు చెల్లిస్తే సరి.. లేదంటే భూమి వేలం వేస్తాం' అని బెదిరింపులకు దిగడంతో భయాందోళనకు గురై గడ్డిమందు తాగి చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాడు సదరు రైతు. వివరాలు ఇలా.. నల్లగొండ జిల్లా కనగల్ మండలం గడ్డంవారి ఎడవెల్లికి చెందిన రైతు గౌని భిక్షమయ్య 1998లో ఎడవెల్లి ప్రాథమిక సహకార బ్యాంకులో పాస్‌పుస్తకం, టైటిల్ డీడ్ పెట్టి రూ.40 వేలు రుణం తెచ్చుకున్నాడు.ఆ సమయంలో నాలుగెకరాల భూమిని బ్యాంకు వాళ్లు మార్టిగేజ్ చేసుకోగా, కొద్దిరోజులకు భిక్షమయ్య తీసుకున్న డబ్బులు చెల్లించి పాస్‌పుస్తకాలు తీసుకొచ్చాడని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. మార్టిగేజ్ విషయమై అవగాహన లేక వదిలేసినట్టు వారు పేర్కొన్నారు. ఆ తర్వాత పాత పాస్‌పుస్తకాల స్థానంలో గత బీఆర్ఎస్ సర్కారులో ధరణి పాస్ పుస్తకాలు వచ్చాయి. వాటిని యూనియన్ బ్యాంకులో పెట్టి భిక్షమయ్య తన పేరు మీద రెండు లక్షల పంట రుణం తీసుకున్నాడు.కొంతకాలానికి ఆ మొత్తం తిరిగి చెల్లించి నాలుగేండ్ల కింద తన భూమిని కొడుకు వెంకన్న, కోడలు రాణి, మనమడు భానుప్రసాద్ మీద ఫౌతి చేశాడు. అనంతరం వెంకన్న, రాణి అదే బ్యాంకులో వ్యవసాయ అవసరాల కోసం 1.90 లక్షల రుణం తీసుకున్నారు. కాగా రెండ్రోజుల కిందట సదరు భూమి పీఏసీఎస్‌కు చెందిందని అంటూ సహకార బ్యాంకు అధికారులు జెండాలు పాతారు. ఈ నెల 19లోగా మొత్తం రుణం వడ్డీతోసహా చెల్లించాలని బెదిరింపులకు దిగారు. కలత చెందిన వెంకన్న సోమవారం ఇంట్లో గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. ప్రస్తుతం నల్లగొండ ప్రభుత్వ దవాఖానలో చికిత్స పొందుతూ చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాడు.

రైతులను ఒత్తిడికి గురి చెయ్యొద్దు.. సహకార బ్యాంకుల్లో రుణాలు తీసుకు న్న రైతులను తిరిగి కట్టాలని అధికారులు ఒత్తిడి చేయొద్దని రైతు సంఘం రాష్ట్ర ప్ర ధాన కార్యదర్శి పశ్యపద్మ సూచించారు.

## రైతు సోదరుల విఫల యత్నం

**వేసిన బోర్లు అన్నీ ఫెయిల్ –రెండెకరాల కోసం తండ్లాట**

**మీదపడ్డ మరో లక్షన్నర అప్పు**



రామారెడ్డి: వేసవికి ముందే భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి. పొట్టదశకు వచ్చిన యాసంగి పంటలు ఎండిపోతున్నాయి. సాగునీరందక రైతులు నానా అవస్థలు పడుతున్నారు. పంటలను కాపాడుకొనేందుకు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటున్నా ఫలితం లేకుండా పోతున్నది. ఎండుతున్న పంటలను కాపాడుకునేందుకు ఆ రైతు సోదరులు భగీరథ ప్రయత్నం చేసినా ఫలించలేదు. పాతాళానికి చేరిన గంగమ్మను భువిపైకి తెచ్చేందుకు ఒక్కరోజే నాలుగు బోర్లు వేసినా చుక్క నీటి జాడ దొరకలేదు. కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలంలోని పలు గ్రామాల్లో రైతులు ఎకరానికి దాదాపు రూ.25 వేల దాకా పెట్టుబడి పెట్టి నాట్లు వేశారు. బోర్లు ఎత్తిపోవడంతో పొట్ట దశలో ఉన్న పంట ఎండిపోయే దుస్థితికి చేరుకున్నది. ఇదే మండలంలోని పోసానిపేట్‌కు చెందిన అన్నదమ్ములు కామటి గంగయ్య, భూమయ్యకు రెండెకరాల పొలం ఉన్నది.వేసిన వరి పంట నీళ్లులేక ఎండిపోతుండడంతో పంటను కాపాడుకునేందుకు మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఏకంగా నాలుగు బోర్లు తవ్వించారు. సుమారు రూ.లక్షా 50 వేలతో బోర్లు వేయించినా చుక్కానీరు రాలేదు. 200 ఫీట్లకు పైగా బోరు తవ్వినా నీటి జాడ కనిపించలేదు. దీంతో రైతు సోదరులు బోరున విలపించారు. పెట్టుబడితోపాటు పంట ఎండిపోయి అప్పులు పాలు కావాల్సి వచ్చిందంటూ రోదించారు. పదేండ్లలో ఎన్నడూ పంట ఎండిపోలేదని, ఇదే మొదటిసారని ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న కరువు పరిస్థితులకు పోసానిపేట రైతుల ఆవేదన అద్దం పడుతున్నది. కాలువ ఉన్నా చుక్కనీరు రాదు.. నాకో ఎకరం, మా అన్న భూమయ్యకో ఎకరం ఉన్నది. యాసంగిలో రూ.25 వేల చొప్పున పెట్టుబడి పెట్టి వరి నాట్లు వేసినం. వారం నుంచి పొలం ఎండుతున్నది. మా పొలం నుంచి కాలువ ఉన్నా చుక్కా నీరు రావడంలేదు. ఉన్న పాతబోరు ఎత్తిపోయింది. మంగళవారం నాలుగు బోర్లు వేయించనా ఒక్క దాంట్లో కూడా నీళ్లు పడలేదు. చివరికి అప్పుల పాలైనం. తెలంగాణ వచ్చినప్పటి నుంచి ఏటా రెండు పంటలు పండించినం. ఇప్పుడు పంట పొట్ట దశలోనే ఎండిపోతున్నది. మమ్ములను ప్రభుత్వమే ఆదుకోవాలె.

## నెలలు గడుస్తున్నా కొలిక్కిరాని కేసులు..

**పెరుగుతున్న నేరాలు! పాతవి వెనకెనక్కి కొత్తవి పైపైకి!**

హత్యలు, దొంగతనాలు, దోపిడీలు ఏ కేసులోనైనా కొంతమంది నేరగాళ్ల ఆచూకీ నెలలు గడుస్తున్న ఆచూకీ మాత్రం లభించడం లేదు. ఘటన జరిగిన తర్వాత పోలీసులు నిందితులను పట్టుకునేందుకు ఎంత ప్రయత్నించినా వారి కంట పడకుండా తప్పించుకు తిరుగుతున్నారు. అటు పోలీసులు కూడా కొత్త కేసులు వచ్చిన తర్వాత పాత కేసులను పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఘటన జరిగినటువంటి ప్రాంతంలో వేలిముద్రలు వంటి కీలక ఆధారాలను సేకరిస్తున్నప్పటికీ.. నెలలు గడుస్తున్న నిందితుల ఆచూకీ లేకపోవడంతో ఆ కేసులు మరుగున పడుతున్నాయి. ఇందుకు తాజాగా నగరంలో జరిగినటు వంటి కొన్ని కీలక కేసులే ఉదాహరణ..కర్ణాటకలోని బీదర్‌లో ఇద్దరూ కరుడుగట్టిన నేరస్తులు రూ.93 లక్షల డబ్బులను ఏటీఎం నుంచి చోరీ చేశారు. చోరీ సమయంలో తుపాకీతో కాల్పులు జరపగా ఒక వ్యక్తి మృతి చెందాడు. ఇదే ఘటనలో మరో వ్యక్తికి తీవ్రంగా గాయాలయ్యాయి. ఆ తర్వాత హైదరాబాదులోని అఫ్జల్‌గంజ్‌కు వచ్చినటువంటి ఇద్దరు నేరస్తులు మరోసారి కాల్పులకు తెగబడ్డారు. ఈ కేసులో పోలీసులు కంటపడకుండా దుండగులు వేషాలను మార్చుకొని చెన్నైకి పారిపోయారు. కనీసం ఇప్పటివరకు వాళ్ల ఆచూకీ కనిపించినటువంటి పరిస్థితి లేదు. సుమారు 45 రోజులు గడుస్తున్న నేరస్తులు ఎక్కడున్నారో కనిపెట్టలేకపోయారు పోలీసులు. ఇక మరోవైపు గత ఏడాది అక్టోబర్‌లో అంబర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి డీడీ కాలనీలో వృద్ధ దంపతులను గుర్తు తెలియనటువంటి వ్యక్తులు దారుణంగా కొట్టి హత్య చేశారు. ఆ జంట హత్యల వెనుక ఉన్నటువంటి మిస్టరీ ఇప్పటికీ విడలేదు. అంతేకాకుండా ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ బ్రిడ్జి కింద గుర్తు తెలియని మృతదేహం లభ్యం అయింది. ఆ కేసులోనూ కొన్ని వందల సీసీ కెమెరాలను పరిశీలించినా.. ఇప్పటివరకు హత్య చేసిన నిందితులు ఎవరో కనిపెట్టలేకపోయారు పోలీసులు.. టెక్నాలజీ విషయంలో దేశంలోనే ముందున్నటువంటి తెలంగాణ పోలీసులు.. కీలకమైన కేసుల్లో నేరస్తులను పట్టుకోవడంలో విఫలమవుతున్నారు. ఆ తర్వాత కొత్త కేసులు నమోదవుతుంటే పాత కేసులో ఈ రకంగా మరుగున పడుతున్నాయి. ఇదే అదనుగా నేరస్తులు కొత్త వేషంతో దర్జాగా తిరుగుతున్నారు.

## వాటర్ ట్యాంక్ ఎక్కి దూకుతానని బెదిరించబోయాడు..



తనను మద్యం వ్యాపారి వేధిస్తున్నాడని.. ట్యాంక్ పై నుంచి దూకుతానని బెదిరించాడు.. అప్పటికే మద్యం మత్తులో ఉన్నాడు.. దీంతో అందరూ అక్కడికి వచ్చి సముదాయించే ప్రయత్నం చేశారు.. పోలీసులు కూడా చేసుకున్నారు.. నచ్చజెప్పే ప్రయత్నం చేస్తుండగా.. మద్యం మత్తులో ఉన్న అతను.. ఒక్కసారిగా పట్టు తప్పి కింద పడిపోయాడు. అందరూ చూస్తుండగానే ఈ సంఘటన జరిగింది. చావు బతుకుల మధ్య..ఆ వ్యక్తిని పోలీసులు హుటాహుటీన ఆసుపత్రికి తరలించారు.వివరాల ప్రకారం.. పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని అంబేద్కర్ నగర్ కు చెందిన యతిరాజు చంద్రశేఖర్ అనే వ్యక్తిని మద్యం వ్యాపారి కులం పేరుతో తిట్టాడు.. దీంతో తాను చనిపోతానని అక్కడినుంచి వెళ్లాడు.. అనంతరం స్థానిక జవహర్ నగర్‌లో సింగరేణి స్టేడియం ప్రక్కన గల ప్రధాన వాటర్ ట్యాంకు పైకి ఎక్కి దూకుతానని హెచ్చరించాడు. దీంతో స్థానికులు తండోపతండాలుగా అక్కడికి చేరుకున్నారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు.. ఈ క్రమంలోనే.. గోదావరిఖని వన్ టౌన్ పోలీసులు సైతం చేరుకొని నచ్చజెప్పే ప్రయత్నం కూడా చేశారు. ఈ క్రమంలోనే.. చంద్రశేఖర్ వాటర్ ట్యాంకు ఎక్కడానికి గల కారణాలు చెప్పే ప్రయత్నం చేస్తుండగానే మద్యం మత్తులో ఉండడంతో అంతలోనే అదుపు తప్పి అమాంతం కిందపడ్డాడు.. ప్రజలంతా చూస్తుండగానే వాటర్ ట్యాంక్ పై నుంచి కింద పడి చంద్రశేఖర్ కు తీవ్రగాయాలయ్యాయి.. అతని చేయి విరిగి తీవ్ర రక్తస్రావం జరిగింది. ప్రాణాపాయ స్థితిలో ఉన్న చంద్రశేఖర్ ను గోదావరిఖని వన్ టౌన్ పోలీసులు తమ వాహనంలో హుటాహుటిన గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటన చూసిన వారంతా ఒక్కసారిగా ఆందోళన చెందారు.. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బౌద్ధ స్తూపం అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి..





- **మంజూరైన నిధులతో పనులు చేపట్టాలి ..**
- **అదనపు కలెక్టర్ కు వినతి ..**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 5 (అక్షరంన్యూస్)

ఖమ్మంజిల్లా లోని నేలకొండపల్లిలో ఉన్న బౌద్ధ స్తూపం పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని, అలాగే బౌద్ధ బిక్షవులు వచ్చినప్పుడు బస చేయడానికి కావలసిన గదులు, నీటి సదుపాయం ఏర్పాటు చేయాలనీ ఇప్పటివరకు పెండింగ్ లో వున్న లక్షల రూపాయల విద్యుత్ బకాయి బిల్లులను చెల్లించాలని విజ్ఞప్తి చేస్తూ జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి కి బౌద్ధ బిక్కు బుద్ధిస్ట్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బిక్కు సద్ధా రక్కితః,బిక్కు ప్రజ్ఞానంద విజ్ఞప్తి చేశారు.కలెక్టరేట్లో బుధవారం అదనం కలెక్టర్ ను కలిసి వినత పత్రం అందజేశారు. గత కొన్ని సంవత్సరాల నుండి ఆయా శాఖల ప్రభుత్వ అధికారులను,ఖమ్మం జిల్లా కలెక్టర్ ను, రాజకీయ నాయకులను,అనేక సార్లు కలిసి విన్నవించిన గాని పట్టించుకోవడం లేకపోగా.బౌద్ధ స్తూపం అభివృద్ధి కొరకు 2.5 కోట్ల రూపాయలు నిధులు విడుదల చేసినాగాని ఇంతవరకు అభివృద్ధి పనులు ప్రారంభించలేదని తెలిపారు.బౌద్ధ స్తూప అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు .మార్చి 15 నుండి జరిగే భీమ్ దీక్ష పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలోబౌద్ధ ఉపాసకలు నందిగామ రాజ్ కుమార్ దగ్గుపాటి రమాదేవి, ఈధయ్య,స్వేరోస్ శ్రీకాంత్,గద్దల ప్రవీణ్, కొమ్ము రవి,అక్బర్,సాయి,శ్రవణ్, వాసు,సందీప్,యస్సీ,ఎస్టీ, బి.సి. మైనార్టీబహుజనులు బౌద్ధ ఉపాసకలు పాల్గొన్నారు.

## ఘనంగా విద్యుత్ లైన్ మెన్ దివాస్ దినోత్సవం..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 5 (అక్షరంన్యూస్)

తిరుమలాయపాలెం మండల కేంద్రంలో

విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో లైన్మెన్ దివాస్ దినోత్సవం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు విద్యుత్ శాఖ ఏఈ రామాల భాస్కర్ రావు అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది భాస్కర్ రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్లో సమయపాలన పాటించాలని మీరు చేసే పనిలో తగు జాగ్రత్తలు పాటించాలి ప్రమాదాలను అరికట్టండి ప్రజలకు ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ నుంచి మెరుగైన సేవలు అందించాలి కర్నాటి వరుణ్ రెడ్డి ఆదేశాల మేరకు జూనియర్ లైన్మెన్ నుండి గ్రేడ్ వన్ ఫోర్ మెన్ వరకు అందరూ సక్రమంగా ఎవరికి ఎవరు

పోటీలు పడకుండా ఒకరినొకరు అర్థం చేసుకొని సమయభావంతో పనిచేసుకుంటూ విద్యుత్ శాఖకు ఎలాంటి మచ్చ రాకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ప్రజలతో మమేకమై పని చేయాలని ఏ ఒక్క గ్రామాలలో కూడా విద్యుత్ శాఖ పై అపవాదు రాకూడదని ప్రజలకు మన వంతుగా మనం సేవ చేయాలని ఈ సందర్భంగా తెలియజేసినారు ఈ కార్యక్రమంలో ఎస్ ఎల్ ఐ కిలార్ నాగేశ్వరరావు సబ్ సబ్ ఇంజనీర్ ఆదినారాయణ గడ్డి కొప్పుల రాములు లైన్ ఇన్స్పెక్టర్ ఎడ్ల ప్రభాకర్ లైన్మెన్ మరియు అసిస్టెంట్ లైన్మెన్లు లైన్మెన్లు ఏ ఎల్ ఎం లు మరియు కార్మికులు పాల్గొన్నారు.

## సింహాద్రి యాదవ్ జన్మదిన వేడుకలలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్, చిలకల వెంకట నరసయ్య కనకమేడల సత్యనారాయణ



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 5 (అక్షరంన్యూస్)

అఖిల భారత యాదవ మహాసభ జిల్లా యాదవ యువజన అధ్యక్షులు

చిత్తారు సింహాద్రి యాదవ్ 52వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య మరియు యాదవ సంఘం నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసి భారీ కేక్ కట్ చేసి ఆనందోత్సాహాలు జరుపుకున్నారు. పాల్గొన్న ప్రతివారికి చిత్తారి సింహాద్రి కృతజ్ఞతలు తెలియజేసి, కీర్తిశేషులు అన్నగారు చిత్తారు శ్రీహరి ఆశీస్సులతో అందరి అభినందనలతో, ఇంత ఆనందంగా గడుపుతున్నానని హర్షం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కనకమేడల సత్యనారాయణ, బండారు ప్రభాకర్, పుచ్చకాయల కృష్ణ చేతుల నాగేశ్వరరావు, బమ్మిడి శ్రీను, తెల్లబోయిన రమణ మొరిమేకల కోటయ్య, వాకదాని కోటేశ్వరరావు, పొదిల సతీష్, మెడిదల మల్లేష్ కనక బండి విజయలక్ష్మి హనుమకొండ రమేష్, లాయర్ శ్రీను,, తోడేటి లింగరాజు, అడపా పుల్లారావు,బి ఎన్. దేవరాజు, తాళ్లూరు చలపతి ఎస్.కె రంజాన్,పసలపూడి రమేష్,కన్నెబోయిన రవి,బానోత్ సుధాకర్, చిత్తారు విశ్వనాథం, తుప్పా తి రవి, వేముల శ్రీను, గోసు రవి రామాచారి,మంద సంజీవరావు, సిహెచ్. సుందరయ్య , తదితరులు పాల్గొన్నారు

## తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను సందర్శించిన జిల్లా వ్యాధి నిరోధక టీకాల సూపర్వైజర్ వెంకటరమణ



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి /తల్లాడ 5 (అక్షరంన్యూస్)

తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను జిల్లా వ్యాధి నిరోధక టీకాల సూపర్వైజర్ వెంకటరమణ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా వెంకటరమణ తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందికి, వ్యాక్సినేషన్ కోసం వచ్చిన తల్లులకు వ్యాధినిరోధక టీకాల యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. అదేవిధంగా ప్రాథమిక కేంద్రంలో వ్యాక్సిన్ నిల్వ పాయింటును పరిశీలించి, వ్యాధి నిరోధక టీకాలు అన్నియు సక్రమమైన టెంపరేచర్లలో నిల్వ చేస్తున్నారో లేదో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ రత్న మనోహర్, హెల్త్ సూపర్వైజర్ పెద్ద పుల్లయ్య ఫార్మసిస్ట్ శ్రీనివాస్, పాల్గొన్నారు.

## పరీక్ష ప్యాడ్స్ పెన్నులను విద్యార్థులకు అందజేసిన వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/ వైరా 5 (అక్షరంన్యూస్)

వైరా మండలం సిరిపురం కేజీ ఉన్నత పాఠశాల నందు సిరిపురం గ్రామానికి

చెందిన షేక్ లతీఫ్ (గర్భిణీ స్త్రీలకు ఉచిత ఆటో సర్వీస్ నిర్వహిస్తున్న షేక్ లతీఫ్ ఆధ్వర్యంలో ప్రస్తుత విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పెన్నులను విద్యార్థులకు పంపిణీ కార్యక్రమానికివైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఏ. వర ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై చేతుల మీదగా విద్యార్థులకు అందజేశారు. అనంతరం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ కి శాలువా కప్పి ఘన సన్మానించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్, పాఠశాల సిబ్బంది. గ్రామ పెద్దలు విద్యార్థులు పాల్గొన్నారు ...

## పోలీస్ కుటుంబాలకు ఉచిత కంటి వైద్య పరిక్షలు :పోలీస్ కమిషనర్...



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మార్చి 5 (అక్షరంన్యూస్)

వాసన్ ఐ కెర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి పరిక్షల వైద్య శిబిరాన్ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రారంభించారు. పోలీస్ కమిషనర్ సూచనల మేరకు పోలీస్ హెడ్ క్వార్టర్స్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో బుధవారం రెండు వందల మంది పోలీస్ కుటుంబ సభ్యులు పాల్గొని ఉచితంగా కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ... పోలీస్ సంక్షేమ కార్యక్రమంలో భాగంగా పోలీస్ సిబ్బందికి ఆరోగ్యవంతమైన కంటి చూపు కోసం ఈ మెగా కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తమ కంటి చూపును మెరుగుపరచుకోవడం, అలాగే కంటి చూపు సరిగా లేని వారికి రాయితీలో శస్త్ర చికిత్సలు, కళ్ళజోళ్ళను పంపిణీ చెయ్యడం జరుగుతుందని అన్నారు. ఈనెల 12 వ తేది వరకు పోలీస్ కళ్యాణ మండపంలో కంటి వైద్య నిపుణులు అందుబాటులో వుంటారని,వివిధ రకాల కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న వారు ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని పోలీస్ సిబ్బందికి సూచించారు.కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీ నర్సయ్య, సుశీల్ సింగ్,డాక్టర్ శివరామ్, రాజేష్, జితేందర్, అప్సర్,సాయిక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సామినేని నాగమణికి ఘన నివాళులర్పించిన తల్లాడ కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి/ తల్లాడ 5 (అక్షరంన్యూస్)

ముదిగొండ మండలం మేడిపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్ సతీమణి సామినేని నాగమణి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం వారి స్వగృహం కు వెళ్లి నాగమణి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ , మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వైరా మాజీ ఏఎంసి చైర్మన్ దీవెల కృష్ణయ్య , కటికి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రేస్.. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) మార్చి 05:

గడచిన 14 నెలలుగా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రానికి చేసింది ఏమీ లేదు. మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తుందని తెలంగాణ తొలి ఉపముఖ్యమంత్రి, స్టేషనఘనపూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. బుధవారం రఘునాథపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా డాక్టర్ తాటికొండ రాజయ్య పాల్గొని మాట్లాడుతూ రైతులకు సరైన కాలంలో నీళ్లు ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధి మాత్రమే కనిపిస్తుందని అన్నారు. కడియం శ్రీహరి కేవలం మాటలకే పరిమితం అవుతూ రూ. 1000 కోట్లు అని మాయ మాటలు చెపుతూ ఏక్కడ కూడా తట్టెడు మట్టి కూడా ఇప్పటివరకు తీయలేదని అన్నారు. విలువలు మాట్లాడే కడియం శ్రీహరి ఏమాత్రం రాజ్యాంగ విలువలు ఉంటే వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి తిరిగి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసి గెలిచి ఆయన నీతి నిజాయితీ నిరూపించుకోవాలి అన్నారు. ఏప్రిల్ నెలలో టిఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా రజిత జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించాలని ఇప్పటికి కేసీఆర్ పిలుపునిచ్చారని అన్నారు. అదేవిధంగా టిఆర్ఎస్ పార్టీ మెంబర్షిప్ కూడా మళ్లీ ప్రారంభించి మెంబర్షిప్ పూర్తయిన తర్వాత గ్రామస్థాయి నుంచి నియోజకవర్గస్థాయి రాష్ట్రస్థాయి వరకు మళ్లీ కొత్తగా కమిటీలు ఏర్పరచుకోబడతాయని అన్నారు. కాబట్టి పత్తి ఒక్కరూ ప్రతిపక్షంగా, ప్రజల పక్షాన పోరాడుతూ రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలకు కూడా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జడ్పీ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ మారపాక రవి. మాజీ జడ్పీటీసీ బానోతు శారద, మా జీ ఎంపీపీ వై.కుమార్ గౌడ్, జిల్లా నాయకులు గూడ కిరణ్, దేవర యాకయ్య, కొడదేటి శంకర్, పరుశరాములు, మహమ్మద్ రంజాన్, దుబ్బాక హరీష్, నాగరాజు, గైని శ్రీనివాస్ తోపాటుజిల్లా యువజన నాయకులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే పాలనకు డోకా లేదు..

**కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్ గౌడ్**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 5 (అక్షరంన్యూస్)

వైరా నియోజకవర్గంలో శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ పాలన బాగుందని ఆయన పాలనకు డోకా లేదని కొనిజర్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గంలో అనేక సంక్షేమ పథకాలను అభివృద్ధి పనులను అమలు చేస్తూ అభివృద్ధికి మారుపేరుగా ఎమ్మెల్యే మాలోత్ రాందాసన్న మారారని అనుక్షణం ప్రజల కోసం పరితపిస్తూ నియోజక వర్గంలోని ప్రజలకు ఒక పెద్దన్నలాగా పనిచేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజలకు ఏ ఆపద వచ్చినా నేనున్నానని భరోసా కల్పించే మంచి మనసున్న ప్రజా నాయకుడు రాందాసన్న అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తొలి ఏడాది పాలనలోనే 55 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు చేపట్టిందని ఈ ప్రజా ప్రభుత్వంలో లక్షలాదిమంది నిరుద్యోగుల ఆంక్షలు ఈ ప్రభుత్వం నెరవేర్చిందన్నారు.

# పురపాలకంతో పాలన మరింత సౌలభ్యం...

- మంత్రి పొంగులేటి శీనన్న ఆశీస్సులతో
- నూతన మున్సిపాలిటీ అన్ని రకాలుగా అభివృద్ధి.
- ఎన్నికల్లోగా పార్టీని మరింత పటిష్ట పరుచుకోవాలి..
- ముఖ్యనాయకుల సమావేశంలో వక్తలు దయాకర్ రెడ్డి, రామ్మూర్తి నాయక్, హరినాథబాబు, వెంకట్ రెడ్డి



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 5 (అక్షరంన్యూస్)

ఖమ్మం : పంచాయతీలతో పోలిస్తే పురపాలకంతో పాలన మరింత సౌలభ్యంగా మారుతుందని, మంత్రి పొంగులేటి శీనన్న ఆశీస్సులతో ఏదులాపురం నూతన మున్సిపాలిటీని అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందామని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, టీపీసీసీ మెంబర్ ధరావత్ రామ్మూర్తి నాయక్, మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథబాబు, ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు కల్లెం వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో నూతనంగా ఏర్పడ్డ ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 12 గ్రామాల ముఖ్యనాయకుల సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలో తొలుత ఆయా గ్రామాల నాయకులు వారి వారి అభిప్రాయాలను వ్యక్తపరిచారు. అనంతరం ముఖ్యఅతిథులుగా హాజరై దయాకర్ రెడ్డి, కల్లెం వెంకట్ రెడ్డి, బైరు హరినాథబాబు, ధరావత్ రామ్మూర్తి నాయక్ మాట్లాడుతూ.... ఖమ్మం రూరల్ మండలంలో విలీనమై ఉన్నప్పుడే పై 12 గ్రామాలను గడిచిన ఏడాది కాలంలో కాంగ్రెస్ హయంలో శీనన్న నేతృత్వంలో అభివృద్ధి పరుచుకున్నామని తెలిపారు. ప్రస్తుతం అవి మున్సిపాలిటీలోకి రావడం ద్వారా పాలన మరింత సౌలభ్యమై అన్ని రకాలుగా అభివృద్ధి చెందే అవకాశం ఉ ందని పేర్కొన్నారు. త్వరలోనే మున్సిపాలిటీకి ఎన్నికలు వస్తాయని అప్పటిలోగా పార్టీని ఇంకా మరింత పటిష్ట పరుచుకోవాలని ఆయా ప్రాంతాల నాయకులకు సూచించారు. తాజా సమాచారం ప్రకారం 32వార్డులుగా ఏదులాపురం మున్సిపాలిటీ ఏర్పడిందన్నారు. అంటే ఒక్కో ప్రాంతం నాలుగైదు డివిజన్ లుగా విభజించబడిందని తెలిపారు. దీని ద్వారా ఆయా ప్రాంతాల్లో పాలన మరింత మెరుగుపడి ప్రజలకు అన్ని రకాల సదుపాయాలు అందుబాటులో వచ్చే అవకాశం ఉందన్నారు. జిల్లాలో అన్ని నియోజకవర్గాలకు ధీటుగా పాలేరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుంటున్నామని తెలిపారు. పంచాయతీలుగా ఉన్నప్పుడే ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో సీసీ రోడ్లు నిర్మాణం పూర్తయిందని తెలిపారు. మున్సిపల్ పాలన మొదలయ్యాక డ్రైనేజీ వ్యవస్థను కూడా మెరుగుపరచుకుందామని తెలిపారు. బీటీ రోడ్లకు ప్రతిపాదనలు పంపి నిధులు కూడా మంజూరు చేయించుకోవడం జరిగిందన్నారు. ఇంకా అనేక రకాలుగా నాయకుల సమిష్టి కృషితో ఏదులాపురం మున్సిపాలిటీని అభివృద్ధి చేసుకుందామని వారు పేర్కొన్నారు.

## ఏన్కూర్ లో పిఆర్ టియు ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి గెలుపు సంబరాలు...



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి/ వైరా 5 (అక్షరంన్యూస్)

పిఆర్ టి యు టిఎస్ శాసనమండలి సభ్యునికి గా బరిలో నిలిచి ఎన్నికలో ప్రత్యర్థులని మట్టి కరిపించి భారీ విజయాన్ని సొంతంచేసుకొన్న రాష్ట్ర మాజీ అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి విజయోత్సవ వేడుకలు ఏన్కూర్ మండలం లో ఘనంగా నిర్వహించు కోరారు. అని పి ఆర్ టి యు రాష్ట్ర అసోసియేటెడ్ అధ్యక్షులు కే సైదయ్య తెలిపారు. ఏన్కూర్ బాలికల పాఠశాల, జెపి హెచ్ ఎస్ ఏన్కూర్, కెజివిబి పాఠశాల లలో స్వీట్స్ పంపిణీ చేసి స0తోషాన్ని అందరితో పంచిపెట్టారు.. ఈ కార్యక్రమంలో పిఆర్ టి యు మండల అధ్యక్షులు చింతా రాజు, కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు ,జిల్లా కార్యదర్శి అబ్దుల్ మజీద్, ,ప్రేమానందం , రాంబాబు, నరసింహారావు సులోచన కృష్ణవేణి పాల్గొన్నారు.

## జై భీమ్ జై రామ్ జయంతుల నూతన ఉత్సవ కమిటీ -2025 ఎన్నిక



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 05 / అక్షరం న్యూస్ :

జై భీమ్ జై రామ్ జయంతుల ఉత్సవ కమిటీ –2025 సంవత్సరం నూతన కమిటీ ఆధ్వర్యంలో మహానీయుల జయంతిని ఘనంగా నిర్వహించుకుంటామని నూతన అధ్యక్షులు ఎడ్లకాడి సూర్యం అన్నారు. నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షునిగా ప్రేమావతి పేట్ గ్రామానికి చెందిన ఎడ్లకాడి సూర్యం, ప్రధాన కార్యదర్శిగా శివరాంపల్లి గ్రామానికి చెందిన దాసరి రమేష్, కోశాధికారిగా రాజేంద్రనగర్ కు చెందిన మంగలారం శ్రీనివాస్, సలహాదారులను ప్రకటించారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు మాట్లాడుతూ.. ఈ యేడాది తమను కమిటీ లో అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి వంటి ప్రధాన పదవులను ఎన్నుకోవడం సంతోషంగా ఉందన్నారు. గత కమిటీ మాదిరిగానే ఈ నూతన కమిటీ మహానీయుల సేవలను గుర్తు చేసుకొని జయంతి, వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పోయిల జీవన్ దాస్, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు వనం నర్సింహా మాదిగ, పోతురాజు యాదయ్య, క్యాసారం శంకర్ రావు మాదిగ, కోరని దయానంద్, పలుగుచెరువు మహేష్, పచ్చ నర్సింగ్ రావు నూతన కమిటీని ప్రకటించిన వారిలో ఉన్నారు.

## బుద్వేల్లో రోడ్ల దుస్థితిపై మండిపడ్డ బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 05 / అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ బుద్వేల్లో రోడ్డు అధ్వాన్నంగా మారిందని, దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం సర్కిల్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని బుద్వేల్లో స్థానికుల విజ్ఞప్తి మేరకు రాజేంద్ర నగర్ నియోజక వర్గ ఇన్చార్జ్, డివిజన్ కార్పొరేటర్ అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారుల నిర్లక్ష్యంతోనే రోడ్డు అధ్వాన్నంగా తయారైందని, సకాలంలో పనులు శ్రద్ధతో చేస్తే ఇలా ప్రజలకు వాహనదారులకు ఇంత పెద్ద రహదారిపై ఇలా ఉండడం ఏంటని ప్రశ్నించారు. వీలైనంత త్వరగా డ్రైనేజ్ వ్యవస్థ మరుమత్తు పనులు, రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చాలని జలమండలి, మున్సిపల్ అధికారులకు సూచించారు. అనంతరం అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ప్రజా సమస్యల శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా అహర్నిశలు కృషి చేయడం, ప్రజలకు ఇబ్బందులు తలెత్తితే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి రేణుక, సూపర్వైజర్ వినయ్, జలమండలి ఏఈ నరసింహ మూర్తి, వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్, సిబ్బంది, స్థానిక నాయకులు జోగి రవి, శ్రీకాంత్ రెడ్డి, ప్రభుదాస్, మదర్, పురుషోత్తం, రాకేష్, శ్రీకాంత్ రెడ్డి, పాండు యాదవ్, ఏ.శంకర్, మాల తి, ప్రసాద్, సిద్దప్ప, రాజు, రఘురెడ్డి, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## అత్తాపూర్ లో సందడి చేసిన హీరోయిన్ నిధి అగర్వాల్





రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 05 / అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్ సినీ హీరోయిన్ నిధి అగర్వాల్ సందడి చేశారు. అత్తాపూర్ లో ఆర్ఎస్ బ్రదర్స్ 13 వ బ్రాంచ్ ను బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె మాట్లాడుతూ.. ఆర్ఎస్ బ్రదర్స్ ఎల్లప్పుడూ ఫ్యాషన్లో విశ్వసనీయత కలిగి, అత్యుత్తమ ధరలకు వైవిధ్యభరితమైన వస్త్రాలను అందిస్తోందన్నారు. దానికి చాలా సంతోషిస్తున్నానని, మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నానన్నారు. నూతనంగా ప్రారంభించిన అత్తాపూర్ షోరూంలో పురుషులు, మహిళలు, పిల్లల దుస్తులలో 4 లక్షలకు పైగా విస్తృతమైన కలెక్షన్లను అందిస్తోందన్నారు. ధరలు కేవలం రూ.150 నుండి ప్రారంభమవుతాయన్నారు. అంతర్జాతీయ ఫ్యాషన్లను సరసమైన ధరలకు అందించే ఈ షోరూమ్లో కంచి పట్టుచీరలు, ఫ్యాన్సీ చీరలు, డ్రెస్ మెటీరియల్, వెస్ట్రన్ దుస్తులు, బ్రాండెడ్ పురుషుల దుస్తులు, ఎత్నిక్, సాంప్రదాయ దుస్తులు, పిల్లల దుస్తులు లభ్యమవుతాయన్నారు. మెగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సరసన నటిస్తున్న హరిహర వీరమల్లు సినిమా త్వరలోనే ప్రజల ముందుకు రాబోతుందని, ప్రతి ఒక్కరూ సినిమాను వీక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ పి.వెంకటేశ్వర్లు, డైరెక్టర్ ఎస్.రాజమౌళి, టి ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు వజ్రాల రామిరెడ్డి



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి /తల్లాడ 5 (అక్షరంన్యూస్)

తల్లాడ మండల పరిధిలోని పినపాక గ్రామానికి చెందిన తెల్లపుట్ట రమేష్ –రేణుక దంపతుల కుమార్తెలు తెల్లపుట్ట పూజశ్రీ –మోక్ష లక్ష్మి ల పుష్పలంకరణ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వజ్రాల రామిరెడ్డి, గ్రామ నాయకులు వజ్రాల నర్సింహా రెడ్డి , హాజరై అక్షింతలు వేసి చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ తాల్లూరి నర్సింహా,కాంపాటి జమలయ్య, ఎక్కిరాల బాబు రావు, తెల్లపూట్ట నర్సింహా, ఎక్కిరాల ఆదాం, ఎక్కిరాల వెంకటేశ్వర్లు, తెల్లపు ట్ట రాములు, తెల్లపు ట్ట మల్లయ్య, కోలా నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ కమిషనర్ , కమిషనర్ కలిసి కావాలని సస్పెండ్ చేశారని అటెండర్ డి.మాధవి ఆత్మహత్యయత్నం ...





ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 5 (అక్షరంన్యూస్)

ఖమ్మం మున్సిపల్ కార్యాలయం లో పనిచేస్తున్న డి.మాధవి ( పి. హెచ్. వర్కర్ ) అటెండర్ గా నగర పాలక సంస్థ నందు 20 సం?లు గా పలు విభాగలయందు అటెండర్ గా పని చేస్తున్నది ఆమెను శానిటరీ సూపర్ వైజర్ కి రిపోర్టు చేయమని ఆదేశించినరు కానీ ఆమె కొన్ని అనారోగ్య సమస్యల వల్ల మేయర్ , కమిషనర్ దగ్గరికి వెళ్లి నన్ను అటెండర్ గానే ఉంచమని అడిగినది కమిషనర్ , మేయర్ ఓకే చెప్పగా శానిటరీ డిపార్ట్మెంట్లో రిపోర్ట్ చేయనందున సోకస్ నోటీసు ఇచ్చారని , సోకస్ నోటీసు కి రిప్లయ ఇచ్చానా ఇవ్వ లేదు కావాలి అని అసిస్టెంట్ కమిషనర్ , కమిషనర్ కలిసి సస్పెండ్ చేశారని బుధవారం సుమారు పదిన్నర గంటల సమయంలో కార్యాలయంలో మత్తు మాత్రలు

30 వరకు మింగి ఆత్మహత్యకు పాల్పడ్డారు . కార్యాలయంలో సహాయ కమిషనర్ మరియు కమిషనర్ వేధింపులు భరించలేక ఈ ఆత్మహత్యలకు పాల్గొనడం జరిగిందని పేర్కొన్నది . మున్సిపల్ ఆఫీస్ లో ఉన్నవారు 108 కి ఫోన్ చెయ్యగా వెంటనే గవర్నమెంట్ హాస్పిటల్ కు పంపారు . ప్రస్తుతం ఐసీయూ లో చికిత్స పొందుతుంది .

## తల్లాడ ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన..

## ఏనుగు సురేష్ బాబు



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/ తల్లాడ 5 (అక్షరంన్యూస్)

ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన.. సురేష్ బాబు

తల్లాడ ఇంచార్జ్ ఎంపీడీవో గా ఏనుగు సురేష్ బాబు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు విధులు నిర్వహించిన ఎంపీడీవో చంద్రమౌళి పదవీ విరమణ పొందిన విషయం తెలిసిందే ఇటీవల కల్లూరు మండలం నుండి ఎంపీఓగా బదిలీపై తల్లాడకు వచ్చిన సురేష్ బాబుకు ఎంపీడీవోగా అదనపు బాధ్యతలు అప్పగించారు.

## క్షయ నిర్ధారణ పరీక్షల నాణ్యతపై రాష్ట్ర బృందం పరిశీలన




జనగామ జిల్లా/రఘునాధపల్లి/( అక్షరం న్యూస్)మార్చి05: క్షయ నిర్ధారణ పరీక్షల నాణ్యత పర్యవేక్షణలో భాగంగా రాష్ట్ర క్షయ శిక్షణ కేంద్రానికి చెందిన ముగ్గురు సభ్యులు గల బృందం బుధవారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించారు. ఈ సందర్భంగా వారు క్షయ నిర్ధారణ పరీక్ష నాణ్యత, ల్యాబ్ టెక్నిషియన్ల పనితీరు, యంత్రాల సామర్థ్యాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డిఎంహెవో మల్లీఖార్జున్ రావు, బృందం సభ్యులు డాక్టర్ నవీన్ కుమార్, సీనియర్ ల్యాబ్ టెక్నిషియన్ రవి కుమార్ సంతోజ, మైక్రోబయాలజిస్ట్ రాధిక, జిల్లా క్షయ విభాగం ప్రోగ్రాం ఆఫీసర్ భాస్కర్, జనార్ధన్, పిహెచ్సి వైద్యాధికారి కమలహాసన్, సిహెచ్ ఓ రామ్, కిషన్,విశ్వనాథ్, శశిధర్, చంద్రారెడ్డి, సృజన, విష్ణువర్ధన్ రెడ్డి, సంజయ్ తదితరులు .

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ...



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )మార్చి 05: మండలంలోని వెల్ది ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థులే ఉ పాధ్యాయులుగా వ్యవహరించి స్వయం పరిపాలన దినోత్సవాన్ని మనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడిగా బి. అజయ్ కుమార్ వ్యవహరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.వెంకటరమణ, ఉపాధ్యాయులు రమాదేవి. సారయ్య, శారద తదితరులు పాల్గొన్నారు.

# ఎం.ఎస్.పి , ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘంల ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మాదిగల మహాడప్పు పదర్శన..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 5 (అక్షరంన్యూస్)

ఖమ్మం : పద్మశ్రీ అవార్డు గ్రహీత శ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మాదిగల డబ్బు ఆత్మగౌరవ మహాప్రదర్శన పెవిలియన్ గ్రౌండ్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు డబ్బు మహా ప్రదర్శన చేయటం జరిగింది . ఈ ప్రదర్శనలో ఎమ్మార్పీఎస్ ఖమ్మం నగర అధ్యక్షులు బాకీ శ్రీను మాదిగ మాట్లాడుతూ షమీమ్ అక్తర్ నివేదికలో లోపాలను సవరించాలని , మంత్రివర్గంలో ఇద్దరు మాదిగలకు చోటు కల్పించాలని , వర్గీకరణ మూడు గ్రూపులుగా కాకుండా నాలుగు ఏ బి సి డి గ్రూపులుగా వర్గీకరించాలని ప్రభుత్వానికి కోరారు . ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ , ఎం.ఎస్.పి ఖమ్మం జిల్లా అధ్యక్షులు తురుగంటి అంజయ్య మాదిగ , రాష్ట్ర నాయకులు ఖమ్మం జిల్లా ఇన్చార్జి ఏపూరి వెంకటేశ్వర్లు మాదిగ , రాష్ట్ర నాయకులు ఖమ్మం నియోజకవర్గ ఇన్చార్జి బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ , ఎమ్మార్పీఎస్ టౌన్ నాయకులు సుర పెల్లి నాగేశ్వరరావు మాదిగ , టౌన్ నాయకులు తంబర్ల వెంకట కర్ణ మాదిగ , టౌన్ నాయకులు బండి రవి మాదిగ , డివిజన్ అధ్యక్షులు సూరపల్లి వెంకటరత్నం మాదిగ , డివిజన్ అధ్యక్షులు బలంతు యేసు మాదిగ మరియు జిల్లా , మండల , గ్రామాల నుండి అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 5 (అక్షరంన్యూస్)

అమెరికా పర్యటన ముగించుకుని వచ్చిన రాష్ట్ర రెవెన్యూ ,గృహనిర్మాణ మరియు సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి శంషాబాద్ ఎయిర్పోర్టులో స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య ,మువ్వా విజయబాబు ,పిడమర్తి రవి రఘునాద్ యాదవ్ మరియు సామినేని చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్ర బస్సు బోల్తా ఘటన పై మంత్రి పొంగులేటి విచారం..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 5( అక్షరంన్యూస్)

ఖమ్మం : కొణిజర్ల మండలం తనికెళ్ళ సమీపంలో ఇంద్ర బస్సు బోల్తా పడింది. ఈ ఘటన పై తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విచారం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. ఘటనలో తీవ్ర గాయాలు అయ్యి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్యం అందించాలని సంబంధిత వైద్యులను ఆదేశించారు. ప్రమాద ఘటన పై విచారణ చేపట్టాలని పోలీసులను ఆదేశించారు.

## తనికెళ్ల వద్ద ఆర్టీసీ బస్సు బోల్తా ఘటనపై ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి విచారం..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 5 (అక్షరంన్యూస్)

ఖమ్మం: వైరా నియోజకవర్గం కొణిజర్ల మండలం తనికెళ్ల సమీపంలో ఆర్టీసీ బస్సు బుధవారం ఉదయం బోల్తా పడిన ఘటనపై ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారంతా త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. హైదరాబాద్ లో ఉన్న ఎంపీ గారు.. ఈ ప్రమాద విషయం తెలుసుకొని ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రమాద కారణాలపై ఆరా తీశారు. వైద్యాధికారులతో మాట్లాడి.. మెరుగైన చికిత్స అందేలా చూస్తామని పేర్కొన్నారు.

# ఇళ్ల స్థలాల కోసం టీడబ్ల్యూజేఎఫ్ ఒంటరి పోరాటం..

- జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలకోసం కృషి..
- 10న ఖమ్మంలో సభ్యత్వ నమోదు ప్రారంభం..
- పదవులకు రాజీనామా చేశాకే కొత్త వారి చేరిక ..
- సొసైటీ శ్రీమన్ కమిటీ నుంచి వైదొలగాలని నిర్ణయం..
- ఫెడరేషన్ జిల్లా కమిటీ సమావేశంలో తీర్మానం..



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మార్చి 5 (అక్షరంన్యూస్)

జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో జర్నలిస్టుల ఇళ్ళ స్థలాలు కోసం ఒంటరిగా పోరాడాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ( టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా కమిటీ నిర్ణయించింది. మంచికంటి ఫంక్షన్ హాలులో సంఘం జిల్లా అధ్యక్షులు పల్లా కొండలరావు అధ్యక్షతన బుధవారం జరిగిన సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ నెల పదో తేదీ నుండి సభ్యత్వ నమోదు ప్రారంభం అవుతుంది. యూట్యూబర్లు మినహా ఆర్ ఎన్ ఐ గుర్తింపు ఉన్న అన్ని పత్రికలవారికి, అక్రిడిటేషన్ కార్డు లేకున్నా సీనియారిటీ ఉన్న ఇండిపెండెంట్ జర్నలిస్టులకు సంఘం సభ్యత్వం ఇవ్వాలని రాష్ట్ర కమిటీ నిర్ణయం తీసుకుందని రాష్ట్ర బాధ్యులు, జిల్లా ఇంఛార్జి రాజశేఖర్ తెలిపారు. ఇతర యూనియన్ల నుండి చేరేవారు ముందుగా తమ పదవులకు రాజీనామా చేసి రావాలన్నారు. ఎవరికీ ముందుగా పదవులు హామీ ఉండదన్నారు. సభ్యత్వ నమోదు ప్రారంభం రోజు రాష్ట్ర నాయకత్వం హాజరు అవుతుందని, సభ్యత్వ నమోదు కార్యక్రమం అన్ని మండలాల్లో కూడా విజయవంతం చేసేందుకు జిల్లా కమిటీ సభ్యులు అందరూ శక్తి మేరకు పని చేయాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో సొసైటీల ద్వారా ఇళ్ళ స్థలాలు వచ్చే అవకాశం లేని దృష్ట్యా.. ఖమ్మం నగరంలో జర్నలిస్టులకు న్యాయం జరిగేలా ఫెడరేషన్ తరపున ఒంటరిగానే కృషి చేయాలని నిర్ణయించారు. ఇకపై స్థంభాద్రి సొసైటీ తరపున కానీ, ఇతర యూనియన్లతో కలిసి పోకూడదని నిర్ణయించారు. సొసైటీలో సంఘం తరపున ఉన్న పదవులను వదులుకోవాలని తీర్మానం చేశారు. ఉమ్మడి ఉద్యమాలకు రాష్ట్ర కమిటీ పిలుపు ఇచ్చిన సందర్భాలలో మాత్రమే అన్ని యూనియన్ల తో కలిసి పనిచేయాలని నిర్ణయం చేశారు. సమావేశంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పల్లా కొండలరావు, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, నాయకులు తేనె వెంకటేశ్వర్లు, చీనేని బాలకృష్ణ, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, జక్కంపూడి కృష్ణ, మోహన్ రావు, నాగుల్ మీరా, బంకా వెంకటేశ్, వీసారపు అంజయ్య, బోయినపల్లి అంజయ్య, విష్ణు, కందికొండ శ్రీనివాసరావు, నారాయణ, శివారెడ్డి, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.





# డిమాండ్ బట్టి నర్సరీలో మొక్కల పెంపకం చేయాలి...

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. శ్రీజ
- బోనకల్ మండలం గార్లపాడు లో పర్యటించిన అదనపు కలెక్టర్..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 5 (అక్షరంన్యూస్)

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ బుధవారం బోనకల్ మండలం గార్లపాడులో పర్యటించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ విషయమై లబ్దిదారులతో మాట్లాడారు. అనంతరం గ్రామంలో ఉన్న నర్సరీని సందర్శించి డిమాండ్ కు అనుగుణంగా మొక్కలను పెంపకం ఉండాలని, నిరంతరం పర్యవేక్షణ చేస్తూ మొక్కలు ఎండిపోకుండా సరైన పాళ్లలో నీటిని అందించాలని అధికారులను ఆదేశించారు.

# మార్చి నెలాఖరు లోపు పీఏం శ్రీ , అమ్మ ఆదర్శ పాఠశాల కమీటి ప్రతిపాదించిన పనులు పూర్తి చేయాలి

**అదనపు కలెక్టర్ డా. శ్రీజ**

**పీఎం శ్రీ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులపై సమీక్ష నిర్వహించిన అదనపు కలెక్టర్..**



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మార్చి 5 (అక్షరంన్యూస్)

మార్చి నెలాఖరు లోపు పిఎం శ్రీ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ప్రతిపాదించిన పాఠశాల అభివృద్ధి పనులను పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు.బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పీఎం శ్రీ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూలి పీఎం శ్రీ పథకం క్రింద ఖమ్మం జిల్లాలో ఎంపిక కాబడిన పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేసేందుకు కోటి నాలుగు లక్షల 65 వేల 783 రూపాయలను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. ఈ పాఠశాలల్లో ప్రతిపాదించిన మేరకు మార్చి నెలాఖరు లోపు అభివృద్ధి పనులను పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లాకు వచ్చిన నిధులను సమర్థవంతంగా వినియోగించాలని అదనపు కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. పీఎం శ్రీ క్రింద వచ్చిన నిధులు వినియోగిస్తూ పిల్లలకు సదుపాయాలు కల్పించాలని అన్నారు. ప్రతి పాఠశాలలో వినియోగించిన నిధులకు సంబంధించి నివేదికలు అందజేయాలని పేర్కొన్నారు. మనకు అందిన నిధులను సమర్థవంతంగా వినియోగిస్తేనే ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి అదనపు నిధులు వచ్చే అవకాశం ఉంటుందని అదనపు కలెక్టర్ తెలిపారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల క్రింద ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రతిపాదించిన పనులు పూర్తిచేయాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల క్రింద చేసిన ప్రతి పనికి ఎంబి రికార్డులను తయారుచేసి బిల్లుల చెల్లింపు చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఈ సమావేశంలో డిఇఓ సోమశేఖర శర్మ, ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ, అకాడమిక్ మానిటరింగ్ అధికారి కె. రవి కుమార్, జి.సి.డి.ఓ. తులసి, ఎం.ఈ.ఓలు, ఈ.ఈలు, పి.ఎం. శ్రీ పాఠశాలల హెచ్.ఎం.లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## క్రచ్ సెంటర్ ను పిల్లలకు ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలి... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

- వేసవి దృష్ట్యా క్రచ్ సెంటర్ లో ఏసి ఏర్పాటు..
- పిల్లలు ఆహ్లాదంగా గడిపేందుకు అవసరమైన ఏర్పాట్లు..
- కలెక్టరేట్ లోని క్రచ్ సెంటర్ ను తనిఖీ చేసినజిల్లా కలెక్టర్..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 5 (అక్షరంన్యూస్)

క్రచ్ సెంటర్ ను పిల్లలకు ఆకర్షణీయంగా ఆకట్టుకునే విధంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, కలెక్టరేట్ లోని క్రచ్ సెంటర్ ను అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి తనిఖీ చేసారు.


క్రచ్ సిబ్బంది రాణిని రోజువారి ఎంత మంది పిల్లలు ఉంటున్నది, అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి రాబోయే వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని క్రచ్ సెంటర్లో ఏసి ఏర్పాటు చేయాలని, డోర్ మూసినప్పుడు చీకటి రాకుండా సెమీ ట్రాన్స్పరెంట్ డోర్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. మంచి 5 స్టార్ రేటింగ్ ఉన్న ఏసీ కొనుగోలు చేయాలని అన్నారు. క్రచ్ సెంటర్ కు పిల్లలు బయటకు వెళ్ళకుండా చిన్న గేట్ ఏర్పాటు చేయాలని అన్నారు.పిల్లలు క్రచ్ సెంటర్ లో ఆహ్లాదకరంగా గడిపేందుకు వీలుగా అవసరమైన ఆట వస్తువుల ఏర్పాటుకు వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మహిళా ఉద్యోగుల కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్రచ్ కేంద్రంలో చిన్న పిల్లల సంరక్షణకు అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. మహిళా ఉద్యోగులు విధుల నిర్వహణకు ఇబ్బంది కలగకుండా వారి చిన్న పిల్లలను కార్యాలయానికి రాగానే సంరక్షణ కేంద్రం క్రచ్ లో సంరక్షకులకు అప్పగించి నిశ్చింతగా తమ విధులను సమర్థవంతంగా ముగించుకొని, ఇంటికి వెళ్లేప్పుడు తిరిగి తీసుకొని వెళ్లవచ్చని అన్నారు.ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి కె. సత్యనారాయణ, క్రచ్ ఇంచార్జి రాణీ, అధికారులు, తదితరులు ఉన్నారు.



# అకీరానందన్ మొదటి సినిమాకు ఆ హీరోయిన్ అయితే బాగుంటుంది

**డిమాండ్ చేస్తున్న ఫ్యాన్స్**





పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ రాజకీయాలలోకి వచ్చాక సినిమాలపై ఫోకస్ తక్కువగా పెడుతున్నాడు. దీంతో పవన్ తనయుడు అకీరాని హీరోగా చూడాలని అభిమానులు అనుకుంటున్నారు. అకీరా నందన్ తొలిసినిమా ఎప్పుడు ప్రారంభం అవుతుందని కొన్నాళ్లుగా జోరుగా డిస్కషన్ జరుగుతుంది. అయితే పవన్ తన వారసుడు అకీరా నందన్ ను అతి త్వరలో లాంచ్ చేసే పనిలో నిమగ్నమయ్యారని ఫిల్మ్ నగర్‌లో టాక్ వినిపిస్తోంది. అకీరా నందన్‌ను ప్రముఖ నిర్మాత అశ్వినీ దత్ లాంచ్ చేయనున్నట్టు సమాచారం. సూపర్ స్టార్ మహేశ్ బాబు, మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తేజ్‌లను కూడా ఇండస్ట్రీకి పరిచయం చేసింది అశ్వినీ దత్ కాగా, ఇప్పుడు అకీరా నందన్ బాధ్యతలను కూడా ఆయనే తీసుకున్నారని తెలుస్తోంది. అయితే అకీరా నందన్ హీరో అయితే ఆయన సరసన నటించే కథానాయిక ఎవరు అయితే బాగుంటుందనే చర్చ కూడా మొదలైంది.. అఖీరానందన్ ఎప్పుడు ఇండస్ట్రీలోకి హీరోగా ఎంట్రీ ఇచ్చిన సరే హీరోయిన్ మాత్రం మహేష్ బాబు కూతురు సీతార అయి ఉండాలని ఫ్యాన్స్ డిమాండ్ చేస్తున్నారు. ఇండస్ట్రీలో మొదటి నుంచి పవన్ కళ్యాణ్, మహేష్ బాబు మధ్య మంచి స్నేహ బంధం ఉంది. ఈ క్రమంలో అకీరా సరసన సితారని హీరోయిన్‌గా పరిచయం చేయడానికి మహేష్ ఎలాంటి అభ్యంతరం తెలపకపోవచ్చు. మరోవైపు సితార కూడా సినీ ఇండస్ట్రీలో తన సత్తా చూపించాలని ఎంతగానో అనుకుంటుంది. మరి అకీరా-సితార జంటగా ఎవరైన సినిమా తీస్తే మాత్రం అది బ్లాక్ బస్టర్ కావడం ఖాయం. ఇది జరుగుతుందా లేదా అనేది చూడాల్సి ఉంది. కాగా,అకీరా నందన్ మొదటి సినిమాకు తమిళ దర్శకుడు విష్ణువర్ధన్ దర్శకత్వం వహించనున్నాడని గత కొద్ది రోజులుగా సినీ వర్గాల్లో చర్చ నడుస్తుంది. పవన్ కళ్యాణ్‌తో 'పంజా' సినిమాను తెరకెక్కించిన విష్ణువర్ధన్, ఇప్పుడు అకీరా నందన్‌ను లాంచ్ చేయడంకి సంబంధించి కూడా పూర్తి క్లారిటీ రావలసి ఉంది.


# పార్లమెంట్‌కు రామ్‌చరణ్ ఎందుకో తెలుసా..?



ఆర్ఆర్ఆర్' వంటి బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత 'గేమ్ ఛేంజర్' అంటూ వచ్చాడు మెగా పవర్ స్టార్ రామ్ చరణ్. శంకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సూపర్ హిట్ అవుతుందనుకుంటే బాక్సా ఫీస్ వద్ద నిరాశపరి చింది. దీంతో ఎలాగైన హిట్ కొట్టాలానే కసితో ప్రస్తుతం ఒక సినిమా చేస్తున్నాడు. ఆయన కథానాయకుడిగా రాబోతున్న తాజా ప్రాజెక్ట్ 16. పాన్ఇండియా చిత్రంగా రూపొందుతున్న ఈ సినిమాకి బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తుండగా.. ఏ.ఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నాడు. ఉత్తరాంధ్రా స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్న ఈ ప్రాజెక్ట్ ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపు కుంటుంది. అయితే ఈ సినిమా కోసం రామ్ చరణ్ పార్లమెంట్‌కి వెళ్లబోతున్నాడు. ఈ సినిమాలోని కథలో భాగంగా.. ఢిల్లీలోని పార్లమెంట్ భవనంలో కొన్ని కీలకమైన సన్నివేశాలను చిత్రీకరించనున్నారు మేకర్స్. ఇందులో భాగంగానే రామ్‌చరణ్ పార్లమెంట్‌లో జరిగే షూటింగ్‌లో పాల్గొననున్నాడు. ఈ షూటింగ్ కోసం చిత్రబృందం ఇప్పటికే అవసరమైన అనుమతుల కోసం దరఖాస్తు చేసుకొగా.. అధికారుల నుంచి అనుమతుల కోసం ఎదురుచూస్తుంది. ఇక అనుమతి వచ్చిన అనంతరం పార్లమెంట్‌లో షూటింగ్ ప్రారంభం కానుందని సమాచారం. అదే సమయంలో.. ఢిల్లీలోని జమా మసీద్ వద్ద కూడా కొన్ని సన్నివేశాలను చిత్రీకరించాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు, కానీ రంజాన్ మాసం కారణంగా ఆ షెడ్యూల్ మార్చి చివరి వరకు వాయిదా పడే అవకాశం ఉంది. మరోవైపు ఈ విషయంపై ఉత్తరాంధ్ర ప్రాంతంలోని గ్రామీణ నేపథ్యంలో సాగే కథకి పార్లమెంట్‌కి లింక్ ఏంటి అని నెటిజన్లతో పాటు మెగా అభిమానులు సోషల్ మీడియా వేదికగా చర్చించుకుంటున్నారు. ఈ సినిమాలో జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుండగా, కన్నడ చక్రవర్తి శివరాజ్‌కుమార్, దివ్యేందు శర్మ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# చిత్రోదయం

## పైరసీ కోసం ఉద్యమం చేపట్టాలి : దిల్‌రాజ్



తెలుగు సినిమాలు విడుదల రోజే పైరసీ అవుతున్న సందర్భంగా వాటిని అరికట్టేందుకు ఒక ఉద్యమం రావాలని ప్రముఖ తెలుగు సినిమా నిర్మాత దిల్ రాజు అన్నారు. దిల్ రాజ్ నిర్మాణంలో వచ్చిన బ్లాక్ బస్టర్ చిత్రం 'సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు'. విక్టరీ వెంకటేశ్, సూపర్ స్టార్ మహేశ్ బాబు, ప్రకాశ్ రాజ్ జయసుధ తదితరులు ప్రధాన పాత్రల్లో వచ్చిన ఈ చిత్రం 2013న ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్ అందుకుంది. అయితే ఈ సినిమా వచ్చి 12 ఏండ్లు అవుతున్న సందర్భంగా రీ రిలీజ్ చేస్తున్నారు మేకర్స్. మార్చి 07న ఈ సినిమాను రీ రిలీజ్ చేస్తుండగా.. ఈ సందర్భంగా దిల్ రాజు ప్రెస్‌మీట్ నిర్వహించారు. సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు వచ్చి 12 ఏండ్లు అవుతున్న ఈ సినిమాను ఇంకా ఆదరిస్తున్నారు. రీరిలీజ్ ఓపెనింగ్స్ చూస్తుంటే ఆనందంగా ఉంది. హైదరాబాద్‌లో పది థియేటర్లు హౌస్‌ఫుల్స్ అయిపోయాయి. ఆంధ్రాలో కూడా మంచి ఓపెనింగ్స్ వస్తాయి. ఈ వసూళ్లు చూస్తుంటే మాలో కొత్త ఎనర్జీ వస్తుంది. సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు చిత్రంలో యాడ్ చేయడానికి ఎక్స్ ట్రా ఫుటేజ్ చాలా ఉంది. కానీ అలాంటి ప్రయోగాలు ఏమీ చేయట్లేదు. ఇంతకు ముందు ఉన్న సినిమాను అలాగే విడుదల చేస్తున్నాం. మంచి చిత్రాలు ఎన్నిసార్లు రిలీజ్ చేసినా చూసేందుకు ప్రేక్షకులు సిద్ధంగా ఉన్నారంటూ దిల్ రాజ్ తెలిపాడు. ఈ క్రమంలోనే తెలుగు సినిమాను భూతంలా పీడిస్తున్న పైరసీకి సంబంధించి స్పందించారు దిల్ రాజు. పైరసీని అరికట్టేందుకు ఒక ఉద్యమం రావాలని దిల్ రాజు అన్నారు. పైరసీని అరికట్టేందుకు మనం అందరం కలిసి ఒక ఉద్యమం లాంటిది తీసుకురావాలి. చాలామంది నిర్మాతలు తమ సినిమా విడుదల సమయంలో మాత్రమే ఈ సమస్య గురించి మాట్లాడతారు, కానీ ఆ తర్వాత అందరూ దాన్ని మర్చిపోతారు. అందుకే ఈ సమస్య ఎక్కడ వేసిన గొంగళిలా అక్కడే ఉంటోంది అంటూ చెప్పుకోచ్చాడు దిల్ రాజు. పైరసీ వల్ల సినిమా పరిశ్రమకు కోట్ల రూపాయల నష్టం వాటిల్లుతోందని, కొత్త సినిమాలు విడుదలైన కొద్ది గంటల్లోనే అక్రమ వెబ్‌సైట్‌లలో అందుబాటులోకి వస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఉద్యమం విజయవంతం కావాలంటే, నిర్మాతలతో పాటు దర్శకులు, నటులు, డిస్ట్రిబ్యూటర్లు మరియు ప్రేక్షకులు కూడా సహకరించాలని దిల్ రాజు అభిప్రాయపడ్డారు.

## ప్రెస్‌మీట్ పెట్టి తప్పు చేశాం : బన్నీవాసు



టాలీవుడ్ నిర్మాతలు అల్లు అరవింద్, బన్నీ వాసు చేసిన ఒక పని వలన తండేల్ సినిమా కలెక్షన్స్‌కి దెబ్బపడింది. అవును ఈ విషయాన్ని బన్నీ వాసు తాజాగా వెల్లడించారు. అసలు విషయానికి వస్తే.. నటుడు నాగ చైతన్య, సాయి పల్లవి జంటగా తెరకెక్కిన చిత్రం తండేల్ . ఈ సినిమాకు చందు మొండేటి దర్శకత్వం వహించగా.. గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై అల్లు అరవింద్ నిర్మించాడు. ఫిబ్రవరి 07న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం సూపర్ హిట్ అందుకోవడమే కాకుండా రూ.100 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమా పైరసీ విషయంలో పెట్టిన ప్రెస్ మీట్ వలన మూవీ కలెక్షన్లపై బాగా ఎఫెక్ట్ పడిందని చెప్పుకోచ్చాడు బన్నీ వాసు. ఈ సినిమా వచ్చి రెండు రోజులు కూడా కాకముందే ఆన్‌లైన్‌లో దర్శనమిచ్చిన సంగతి తెలిసిందే. పలు పైరసీ వెబ్ సైట్‌లలో ఈ సినిమా హెచ్‌డీ వెర్షన్‌లో అందుబాటులోకి వచ్చింది. దీంతో చిత్రబృందం వెంటనే ప్రెస్ మీట్ పెట్టి 'తండేల్' సినిమాను పైరసీ చేస్తున్న వెబ్‌సైట్స్, వాట్సాప్, టెలిగ్రామ్ గ్రూప్ అడ్మిన్‌లకు ఇదే మా హెచ్చరిక. అందరిపై కేసులు పెడుతున్నాం. మీరు జైలుకి వెళ్లే అవకాశం ఉందంటూ హెచ్చరించింది. అయితే ఇలా ప్రెస్ మీట్ పెట్టడం వలనే ఎక్కువ నష్టపోయాం అంటూ చెప్పుకోచ్చాడు బన్నీ వాసు. బన్నీ వాసు మాట్లాడుతూ.. "'తండేల్' వెర్షన్‌లో అందుబాటులోకి వచ్చిందని తెలియడంతో సైబర్ నేరగాళ్లకు వార్నింగ్ ఇవ్వాలని ప్రెస్ మీట్ పెట్టాం. కానీ ఆ ప్రెస్ మీట్ పెట్టడం వలన మాకే నష్టం జరిగింది. ఈ ప్రెస్ మీట్ పెట్టకముందు వరకు తండేల్ ప్రింట్ లీక్ అయ్యిందని ఎవరికి తెలియదు. మేము ప్రెస్ మీట్ పెట్టిన తర్వాతే ఇంకా ఎక్కువగా ప్రచారం జరిగి తండేల్‌ని పైరసీ వెర్షన్‌ను ఎక్కువమంది చూశారు. ప్రెస్ మీట్ పెట్టినందుకు ఇప్పటికి బాధపడుతున్నాము అంటూ" బన్నీ వాసు చెప్పుకోచ్చాడు.

# క్రీడోదయం

## సచిన్ యువరాజ్ సరసన నిలిచిన కోహ్లీ

**మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ లలో రికార్డు**



ఆడిన ప్రతి మ్యాచ్ లో ఏదో ఒక రికార్డు నెలకొలపుతున్న కింగ్ కోహ్లీ ఆసీస్ తో చాంపియన్స్ ట్రోఫీ సెమీఫైనల్స్ లో గెలుపు ద్వారా సచిన్ యువరాజ్ ల సరసన చేరాడు. ఇంతవరకు ఐసీసీ టోర్నమెంట్లలో నాకౌట్ గేమ్స్ లో ఇండియా కేవలం నాలుగు సార్లు మాత్రమే గెలిచింది. వీటిలో సచిన్ ఒకసారి, యువరాజ్ సింగ్ 3 సార్లు మేన్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచారు. ఇప్పుడీ ఐదో గెలుపుతో కోహ్లీ కూడా మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గెలుచుకొని వారి పక్కన చేరాడు 1998లో టెస్ట్ మ్యాచ్ అన్ని జట్ల మధ్య తొలిసారి నాకౌట్ సిరీస్ జరిపింది ఐసీసీ. దానిలో భాగంగా ఆస్ట్రేలియా తో జరిగిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ లో ఇండియా 50 ఓవర్ల లో 307 పరుగులు చేస్తే ఆస్ట్రేలియా 263 పరుగులకే ఆల్ అవుట్ అయ్యింది. మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ 141 (128 బంతుల్లో ) పరుగులు సాధించడమే కాకుండా 4 వికెట్లు తీయడం ద్వారా మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు సాధించాడు. 2000 లో జరిగిన చాంపియన్స్ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ లో ఇండియా 265 పరుగులు చేస్తే ఆస్ట్రేలియా 245 పరుగులు చేసి ఆల్ అవుట్ అయ్యింది. ఈ మ్యాచ్ లో 84 పరుగులు (80 బంతుల్లో ) చేసిన యువరాజ్ సింగ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచాడు 2007 లో జరిగిన తొలి %ట%20 వరల్డ్ కప్ సెమీ ఫైనక్ లో ఇండియా 20 ఓవర్ల లో 188 పరుగులు చేస్తే ఆస్ట్రేలియా 173 పరుగులు మాత్రమే చేసి ఓటమి పాలయ్యింది. ఈ మ్యాచ్ లో 30 బంతుల్లోనే 70 పరుగులు చేసిన యువరాజ్ సింగ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు గెలుచుకున్నాడు.సచిన్ టెండూల్కర్ వరల్డ్ కప్ కలను తీర్చిన 2001%ఔజ% ట్రోఫీ లో క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ లో ఇండియా ఆస్ట్రేలియా తలపడ్డాయి. ఆస్ట్రేలియా చేసిన 260 (50 ఓవర్ల లో ) పరుగులను ఇండియా 47.4 ఓవర్ల లోనే ఛేదించింది. ఈ మ్యాచ్ లో రెండు వికెట్లు తీయడం తో పాటు 57 పరుగులు చేసి నాటౌట్ గా నిలిచిన యువరాజ్ సింగ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచాడు తాజా గా జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ సెమీఫైనల్ లో ఆస్ట్రేలియా ఇచ్చిన 264 పరుగుల టార్గెట్ ను ఇండియా 48.1 ఓవర్ల లోనే ఛేదించింది. ఈ మ్యాచ్ లో విరాట్ కోహ్లీ 84 (98 బంతుల్లో ) రన్స్ చేసి ఇండియా విజయం లో కీలక పాత్ర పోషించాడు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు గెలుచుకుని సచిన్, యువరాజ్ సింగ్ ల సరసన నిలిచాడు.

## వన్డేలకు గుడ్ బై చెప్పిన స్టీవ్ స్మిత్

**టీ20, టెస్టుల్లో కొనసాగనున్న స్మిత్**

ఆస్ట్రేలియా సీనియర్ బ్యాటర్ స్టీవ్ స్మిత్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. వన్డేలకు గుడ్? బై చెబుతున్నట్లు బుధవారం ప్రకటన చేశాడు. వన్డే క్రికెట్?కు రిటైర్మెంట్ ప్రకటించడానికి ఇదే సరైన సమయం అని స్మిత్ పేర్కొన్నాడు. ప్రస్తుత ఛాంపియన్స్ ట్రోఫీలో ఆస్ట్రేలియాకు స్మిత్ కెప్టెన్?గా వ్యవహరించాడు. ఈ టోర్నీలో జట్టును సెమీస్?కు చేర్చాడు. సెమీ ఫైనల్?లో భారత్??పై ఓటమి తర్వాత స్మిత్ ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. కాగా, వన్డేలకు గుడ్ బై చెప్పిన స్మిత్, టీ20, టెస్టుల్లో కొనసాగనున్నాడు. 'జాతీయ జట్టు తరఫున ఆడటం ఎప్పుడూ గర్వకారణమే. వన్డేల్లో ప్రతి క్షణాన్ని ఆస్వాదించా. ఎన్నో అద్భుతమైన జ్ఞాపకాలు ఉన్నాయి. రెండు వరల్డ్ కప్‌ల్లో సభ్యుడిగా ఉన్నా. ఇప్పుడు ఈ నిర్ణయంతో వన్డే ప్రపంచ కప్ 2027 కోసం జట్టును సన్నద్ధం చేసేందుకు ఆసీస్ మేనేజ్‌మెంట్‌కు అవకాశం వచ్చినట్లవుతుంది. ఇప్పటికీ టెస్టు క్రికెటే నాకు తొలి ప్రాధాన్యం. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరుకున్నాం. వెస్టిండీస్, ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్‌లు ఉన్నాయి. టెస్టుల్లో మరికొంత కాలం ఆడగలనని భావిస్తున్నా' అని స్మిత్ వెల్లడించాడు.కాగా, 2010లో వన్డేల్లో అరంగేట్రం చేసిన స్మిత్ 15ఏళ్లు ఆసీస్?కు ప్రాతినిధ్యం వహించాడు. అనేక విజయాల్లో కీలక పాత్ర పోషించాడు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609